ప్రకటనల కోసం
సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం 20.09.2024 | సంపుటి : 11 సంచిక : 71 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370




తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా

## కుముదిని

బాధ్యతల స్వీకరణ



హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా నియమితులైన ఐఏఎస్ అధికారి రాణి కుముదిని బాధ్యతలు స్వీకరించారు. 1988 ఐఏఎస్ బ్యాచ్‌కి చెందిన రాణి కుముదిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో వివిధ హోదాల్లో పనిచేసి గత

మిగతా 7లో..

'జమిలి' నిర్వహణకు

## కమిటీ

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి



హైదరాబాద్(జనంసాక్షి): జమిలి ఎన్నికల నిర్వహణ అమలు కోసం కేంద్రం ఓ కమిటీని ఏర్పాటు చేయనుందని కేంద్ర బొగ్గు,

మిగతా 2లో..



నైపుణ్యం కలిగిన యువతను

స్కిల్ యూనివర్శిటీ బోర్డు సమావేశంలో మాట్లాడుతున్న సీఎం రేవంత్.చిత్రంలో మంత్రి శ్రీధర్‌బాబు, పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా

# ప్రపంచానికి అందిస్తాం

స్కిల్‌వర్సిటీ నిర్వహణకు రూ. 100 కోట్లు కేటాయిస్తాం

- కార్పస్‌ఫండ్ ఏర్పాటుకు ముందుకు రావాలి
- ఇతరులూ సహకారం అందించొచ్చు
- యూనివర్శిటీ బోర్డుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష
- మంచి విజన్ ఉన్న నాయకుడు రేవంత్ రెడ్డి అందుకే ఆయన కోరగానే బోర్డు చైర్మన్ పదవికి అంగీకరించా : పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా

హైదరాబాద్ (జనంసాక్షి): తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ నిర్వహణకు ప్రభుత్వం తరపున రూ.100కోట్లు కేటాయిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. యూనివర్శిటీ పూర్తిస్థాయి నిర్వహణకు కార్పస్‌ఫండ్ ఏర్పాటుకు ముందుకు రావాలని సీఎం కోరారు. సచివాలయంలో తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ బోర్డుతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు, యూనివర్శిటీ బోర్డు చైర్మన్ ఆనంద్ మహీంద్ర, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితోపాటు వివిధ రంగాల పారిశ్రామికవేత్తలు ఉన్నతాధికారులు హాజరయ్యారు. యూనివర్శిటీ నిర్వహణకు ఎవరికి తోచింది వారు వివిధ రూపాలలో సహకారం అందించాలని సీఎం కోరారు. ఈ ఏడాది నుంచే స్కిల్ యూనివర్శిటీలో ప్రారంభించే పలు కోర్సులతోపాటు కీలక అంశాలను అధికారులు పారిశ్రామిక వేత్తలకు వివరించారు. తెలంగాణ నుంచి నైపుణ్యం కలిగిన యువతను ప్రపంచానికి అందించాలన్న సీఎం ఆలోచన గొప్పదని ఆనంద్ మహీంద్రా కొనియాడారు.అందుకే యూనివర్సిటీ బోర్డు చైర్మన్‌గా ఉండాలని ఆయన కోరగానే అంగీకరించానన్నారు.

# ప్రజారోగ్యం.. ప్రధాన లక్ష్యం

భారాస హయాంలో అన్ని రంగాల్లో అవినీతి రాజ్యమేలింది

- చేసిన అక్రమాలను కప్పిపుచ్చుకునే ధోరణిలో బీఆర్ఎస్
- మిషన్ భగీరథలో రూ.20 వేల కోట్ల అవినీతి
- 53 శాతం ఇళ్లకు మంచినీళ్లు రావడం లేదు
- బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో అవినీతి..అప్పులు: మంత్రి పొంగులేటి
- వరంగల్‌లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు



వరంగల్(జనంసాక్షి):తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక ప్రతిపక్ష పార్టీలు తమపై విమర్శలు చేస్తున్నారని విపక్ష పార్టీపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. పని చేస్తున్న కాంగ్రెస్‌పై గత పాలకులు బట్టకాల్చి మీద వేస్తున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వరంగల్ జిల్లా నర్సంపేటలో మంత్రులు దామోదర్ రెడ్డి, కొండా సురేఖలతో కలసి వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురువారం నాడు మీడియాతో మాట్లాడిన ఆయన.. గత ప్రభుత్వం చేసిన అవినీతిని కప్పిపుచ్చు కోవడానికే తమపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఇచ్చిన హామీలే కాదు.. ఇవ్వని హామీలను కూడా రేవంత్ సర్కార్ నెరవేరుస్తోందన్నారు. విద్య, వైద్యంపై తమ ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో ఉందన్నారు. మిషన్ భగీరథపై సర్వే చేస్తే 53 శాతం ఇళ్లకు మంచి నీళ్లు రావడం లేదని తేలిందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. రూ. 73 వేల కోట్లు వ్యవసాయ రంగానికి కేటాయించామన్నారు. రూ. 18 వేల కోట్లు రైతు రుణమాఫీ చేశామన్నారు. అర్హులైన రైతులందరికీ రుణ మాఫీ పక్కాగా జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. ఇరిగేషన్‌లో రూ. లక్ష కోట్లు, మిషన్ భగీరథ పేరుతో రూ. 15 నుంచి 20 వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని మంత్రి పొంగులేటి ఆరోపించారు. బీఆర్ఎస్ పది సంవత్సరాల పాలనలో ఏమీ చేయలేదని విమర్శించారు. ఈ నెలాఖరులో గానీ.. వచ్చే నెల మొదటి వారంలో కానీ అర్హులైన వారికి రేషన్ కార్డులు జారీ చేస్తామన్నారు. దార్శనికత ఉండాలి కానీ.. అవకాశవాదం ఉండకూడదన్నారు. ఓరుగల్లు అభివృద్ధిని గత పాలకులు పట్టించు కోలేదని మంత్రి విమర్శించారు. రాష్ట్రంలో రూ. 650 కోట్లు విద్య కోసం ఖర్చుచేసి తమ ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకుందన్నారు. 119 నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్

మిగతా 2లో..

ప్రాంతీయ భాషల్లోకి సుప్రీం తీర్పులు
37 వేల తీర్పులను హిందీలోకి అనువదించాం
సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ వెల్లడి 2లో

రేషన్ కార్డుల జారీ ప్రక్రియపై కసరత్తు

ఢిల్లీ సీఎంగా అతిషి..


## 21న ప్రమాణం

వెల్లడించిన ఆప్ వర్గాలు



న్యూఢిల్లీ(జనంసాక్షి): ఢిల్లీ సీఎంగా అతిషీ శనివారం ప్రమాణం చేయనున్నారు. ఈ మేరకు ఆప్ వివరాలు వెల్లడించింది. సిఎం పదవికి అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా తర్వాత, అతిషి ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి కాబోతున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ శాసనసభా పక్ష సమావేశంలో అతిషీని ముఖ్యమంత్రిని చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో ఆప్‌కి చెందిన రాజ్యసభ ఎంపీ అతిషి సెప్టెంబర్ 21న శనివారం ఢిల్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఈ విషయాన్ని

మిగతా 2లో..



## వరద బాధితులకు సింగరేణి భారీ సాయం

అధికారులు, ఉద్యోగుల ఒకరోజు వేతనం రూ.10.25 కోట్లు అందజేత

ప్రత్యేక ప్రతినిధి (జనంసాక్షి): ఇటీవలి భారీ వర్షాలు, వరదలతో అతలాకుతులమైన తెలంగాణ ప్రజలను ఆదుకోవడానికి సింగరేణి కాలరీస్ అధికారులు, ఉద్యోగుల తమ ఒకరోజు బేసిక్ జీతం 10.25 కోట్ల రూపాయిలు విరాళంగా ప్రకటించారు.ఇందుకు సంబందించిన చెక్కును గురువారం రాష్ట్ర సచివాలయంలో ఉపముఖ్యమంత్రి,రేవంత్ రెడ్డి,ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు సమక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డికి ఎనర్జీ సెక్రటరీ రోనాల్డ్ రోస్, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ గుర్తింపు, ప్రాతినిధ్య

మిగతా 7లో..

## 370ని పునరుద్ధరించలేరు

ప్రధాన మంత్రి మోదీ జోస్యం

శ్రీనగర్(జనంసాక్షి):జమ్మూకశ్మీర్‌పై కుట్రలు చేసే ప్రతీ శక్తినీ ఓడించి తీరతాం. ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత ఇక్కడ అభివృద్ధి వేగంగా జరుగుతోంది. ఇప్పుడు కశ్మీర్ యువత రాళ్లను వదిలి పుస్తకాలు, పెన్నులు పట్టుకుంటున్నారు అని ప్రధాని మోదీ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం జమ్మూకశ్మీర్‌లో పర్యటించారు. శ్రీనగర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని.. కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలపై మరోసారి

మిగతా 2లో..






## రాహుల్ వదిలిన బాణాన్ని నేను..

పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పనిచేస్తా: పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్(జనంసాక్షి): వెనుకబడిన వర్గాల విషయంలో ఎక్కడా వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. తన కార్యవర్గంలో 60శాతం మంది ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అవకాశం కల్పిస్తానన్నారు. పీసీసీ మాజీ అధ్యక్షుడు హనుమంతరావు ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహేశ్‌కుమార్ గౌడ్‌ను ఘనంగా సత్కరించారు. పలువురు మంత్రులు, ప్రభుత్వ విప్‌లు, ఎమ్మెల్యేలు, కమిషన్ ఛైర్మన్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ... బీసీల కులగణన గురించి భాజపా, భారాస చేస్తున్న విమర్శలను తిప్పికొట్టారు. ఆ రెండు పార్టీలకు బీసీల గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. తాను రాహుల్ గాంధీ వదలిన బాణాన్నని చెప్పిన ఆయన.. అధిష్ఠానం కోరుకున్నట్లుగా నడచుకుంటానని స్పష్టం చేశారు. సెక్రటేరియేట్ ఎదుట ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామని

మిగతా 7లో..

## రష్యాపై ఉక్రెయిన్ దాడుల్లో భారత తూటాల కలకలం



ఉక్రెయిన్‌కు విక్రయించలేదంటున్న మన దేశ ఆయుధాల తయారీ సంస్థలు

న్యూఢిల్లీ(జనంసాక్షి):చర్చల ద్వారా విభేదాలు పరిష్కరించుకోవాలంటూ రష్యా-ఉక్రెయిన్ యుద్ధం విషయంలో స్వతంత్ర వైఖరిని ప్రదర్శిస్తోన్న భారత్ గురించి ఓ ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. ఒకపక్క రష్యా అభ్యంతరం చెప్తున్నప్పటికీ.. మన దేశానికి చెందిన ఆర్టిలరీ షెల్స్ (శతఘ్ని తూటాలు) ఉక్రెయిన్ వినియోగిస్తోందని తాజాగా అంతర్జాతీయ మీడియా కథనం వెల్లడించింది. భారత్‌కు చెందిన ఆయుధాల తయారీ సంస్థలు అమ్మిన షెల్స్‌ను ఐరోపా కస్టమర్లు ఉక్రెయిన్‌కు దారిమళ్లించారని దాని సారాంశం. ఆ వాణిజ్య కార్యకలాపాలను అడ్డుకునేందుకు దిల్లీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని సంబంధిత వర్గాలను ఉటంకించింది. ఏడాదికాలంగా ఈ వాణిజ్యం జరుగుతోందని ఆ వర్గాలు పేర్కొన్నాయి.ఈ ఏడాది జులైలో రష్యా, భారత్ విదేశాంగ మంత్రుల మధ్య జరిగిన భేటీలో ఈ అంశం చర్చకు వచ్చినట్లు సమాచారం. ఈ వినియోగానికి సంబంధించి అడిగిన ప్రశ్నలకు రెండు దేశాలకు చెందిన విదేశీ, రక్షణ మంత్రిత్వశాఖల నుంచి ఎలాంటి బదులు రాలేదు. అయితే ఈ జనవరిలో మన విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ మీడియాతో మాట్లాడుతూ.. ఉక్రెయిన్‌కు భారత్ ఎలాంటి ఆయుధాలు విక్రయించడం లేదని, సరఫరా చేయడం లేదని స్పష్టంచేశారు.ఆ వర్గాల ప్రకారం.. ఉక్రెయిన్ ఉపయోగించే మందుగుండు సామగ్రిలో దిల్లీ వాటా చాలా తక్కువ అని, యుద్ధం ప్రారంభమైన దగ్గరినుంచి ఆ దేశం దిగుమతి చేసుకున్న ఆయుధాల్లో ఆ షెల్స్ వాటా ఒకశాతం కంటే తక్కువ అని తెలుస్తోంది. అయితే వాటిని ఐరోపా కస్టమర్లు విరాళంగా ఇచ్చారా..? వాణిజ్యంలో భాగంగా చేతులు మారాయా..? అని తెలియాల్సి ఉంది. ఈ పరిణామాలను మన ప్రభుత్వం పరిశీలించిందని, అయితే ఆ సరఫరాను అడ్డుకునేందుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని భారత అధికారి ఒకరు వెల్లడించారని ఆ కథనం పేర్కొంది.

## మాజీ అగ్నివీరులకు శాశ్వత ఉద్యోగాలు


10 పారిశ్రామిక నగరాల నిర్మాణం

50 వేల మంది స్థానికులకు ఉద్యోగాలు

హరియాణాలో భాజపా మేనిఫెస్టో విడుదల

చండీగఢ్(జనంసాక్షి):హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా భాజపా శ్రమిస్తోంది. ఓటర్లను ఆకట్టుకునేలా పలు హామీలతో మేనిఫెస్టో ను విడుదల చేసింది.ఉపాధి, సంక్షేమం, మౌలిక సదుపాయాలపై కాషాయం పార్టీ ప్రధానంగా దృష్టిసారిస్తూ దీన్ని రూపొందించింది. రైతులు, మహిళల సంక్షేమమే లక్ష్యంగా పలు హామీ లు ఇచ్చింది. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి, భాజపా జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా 'సంకల్ప్ పత్ర' పేరిట మేనిఫెస్టోను విడుదల చేశారు.ఈ ఎన్నికల్లో భాజపా గెలిస్తే.. మాజీ అగ్నివీరులకు శాశ్వత ఉద్యోగాలు కల్పిస్తామని

మిగతా 2లో..




వ్యర్థాల తొలగింపుపై

## హైడ్రా చర్యలు


తరలించేందుకు టెండర్లు

హైదరాబాద్(జనంసాక్షి): హైదరాబాద్ నగరంలో చెరువులు, నీటి వనరులను సంరక్షించడమే ధ్యేయంగా ఏర్పాటైన హైడ్రా మరో ముందడుగు వేసింది. వ్యర్థాల తొలగింపుపై ఫోకస్ పెట్టింది. జూలై 19న ఏర్పాటైన హైడ్రా.. ఇప్పటి వరకు 23 ప్రాంతాలపై ప్రధానంగా దృష్టి సారించింది. ఇక్కడి చెరువులు, కుంటల్లో అక్రమంగా నిర్మించిన 262 కట్టడాలను నేలమట్టం చేసింది. కూల్చిన వ్యర్థాలను తరలించేందుకు కాంట్రాక్టు సంస్థల నుంచి టెండర్లను ఆహ్వానిస్తోంది. ఆఫ్ లైన్ లో ఇవాల్టి నుంచి టెండర్ల పక్రియ మొదలైంది. బిడ్ల దాఖలుకు ఈ నెల 27వ తేదీ వరకు అవకాశం

మిగతా 2లో..

## ట్రంప్‌పై మళ్లీ హత్యాయత్నం

ఆ దేవుడే తనను రక్షిస్తున్నాడన్న అమెరికా మాజీ అధ్యక్షుడు



న్యూయార్క్(జనంసాక్షి): అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై వరుసగా కాల్పుల ఘటనలు కలకలం సృష్టిస్తున్నాయి. జులైలో పెన్సిల్వేనియాలో ప్రచార సభలో కాల్పులు జరగగా..తాజాగా ఫ్లోరిడాలోని వెస్ట్ పామ్ బీచ్‌లో హత్యాయత్నం జరిగింది. వీటిపై దర్యాప్తు కొనసాగుతుంది. ఈ ఘటనలపై ట్రంప్ తాజాగా స్పందించారు. తనపై జరుగుతున్న హత్యాయత్నాల నుంచి ఆ దేవుడే తనని రక్షిస్తున్నాడని పేర్కొన్నారు. అదేవిధంగా తాను గెలిస్తే దేశంలోకి మతాన్ని తిరిగి తీసుకొస్తానన్నారు. న్యూయార్క్‌లోని లాంగ్ ఐలాండ్‌లో జరిగిన ప్రచార సభలో ఆయన ఈమేరకు వ్యాఖ్యానించారు.'నాపై జరుగుతున్న హత్యాప్ర యత్నాల నుంచి ఆ దేవుడే నన్ను రక్షించాడు. నేను అధ్యక్షుడిగా ఎన్నికయ్యాక దేశంలోకి మన మతాన్ని తిరిగి తీసుకొస్తాను. నాపై జరిగిన ఎన్‌కౌంటర్లు నా సంకల్పాన్ని విచ్ఛిన్నం చేయలేవు. అమెరికాను తిరిగి మొదటిస్థానంలో ఉంచేందుకే నా సమయాన్ని ఉపయోగించేలా వారు నా సంకల్పాన్ని మరింత బలపరిచారు. ఎన్నికల అనంతరం వైట్‌హౌస్‌ని స్వాధీనం చేసుకొని దేశాన్ని చక్కదిద్దుకుందాం' అని ట్రంప్ పేర్కొన్నారు.

మిగతా 2లో..



# ప్రజారోగ్యం.. ప్రధాన లక్ష్యం

స్కూల్స్‌ని కట్టించబోతున్నామని మంత్రి చెప్పారు. 25 ఎకరాలలో ఒక్కొక్క ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ని నిర్మిస్తున్నా మని అన్నారు. రూ. 110 కోట్లతో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి చెప్పారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూసి జీర్ణించుకోలేకపోతున్నారని.. అందుకే ప్రతి దాన్ని రాద్ధాంతం చేస్తున్నారని మంత్రి విమర్శిం చారు. వారి ప్రభుత్వ హయాంలో వారు చేసి చేసిన తప్పులు.. ఇప్పుడూ జరుగుతున్నాయనే భ్రమలో బ్రతుకుతున్నారంటూ మంత్రి ఎద్దేవా చేశారు.

### ప్రాంతీయ భాషల్లోకి

# సుప్రీం తీర్పులు

**37 వేల తీర్పులను హిందీలోకి అనువదించాం**

**సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్**

**దిల్లీ(జనంసాక్షి):**
స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి సుప్రీం కోర్టు వెలువరించిన వాటిలో దాదాపు 37 వేల తీర్పులను ఇప్పటి వరకు హిందీలోకి అనువదించినట్లు సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ తాజాగా వెల్లడించారు.వివిధ భారతీయ భాషల్లోకి తీర్పులను అనువదించే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు.సుప్రీం ఇప్పటివరకు ఇచ్చిన తీర్పుల్లో ఎక్కువగా హిందీలోకి అనువదించగా.. ఆ తర్వాతి స్థానంలో తమిళం ఉన్నట్లు వెల్లడించారు. ఓ కేసు విచారణ సందర్భంగా జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం వెల్లడించింది. రాజ్యాంగం గుర్తించిన ప్రాంతీయ భాషల్లోకి తీర్పులను అనువదిస్తున్నట్లు ధర్మాసనం పేర్కొంది.రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో పొందుపర్చిన 22 భాషల్లోకి అనువదిస్తున్నట్టు తెలిపారు. అతి త్వరలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలుస్తోంది. మరోవైపు.. విచారణ సమయంలో ఈ-ఎస్‌సీఆర్ ఉపయోగించి పాత తీర్పులను ప్రస్తావించాలని న్యాయవాదులకు జస్టిస్ డీవై చంద్రచూడ్ సూచించారు. ఈ-ఎస్‌సీఆర్ ద్వారా సుప్రీంకోర్టు తీర్పులను ఉచితంగా పొందేందుకు సామాన్య ప్రజలు, న్యాయ విద్యార్థులకూ వీలు కల్పించింది. ఈ ప్రాజెక్టును 2023లో ప్రారంభించింది.విచారణ సమయంలో న్యాయవాదులు ఈ-ఎస్‌సీఆర్‌ను ఉపయోగించి తమ వాదనల్లో గతంలో ఇచ్చిన తీర్పులు ఉదహరించుకోవచ్చు. ఈ తీర్పులు సుప్రీంకోర్టు వెబ్‌సైట్, మొబైల్ యాప్, నేషనల్ జ్యుడీషియల్ డేటా గ్రిడ్ (ఎన్‌జేడీజీ)కి సంబంధించిన పోర్టల్‌లోనూ అందుబాటులో ఉంటాయి. అయితే.. సుప్రీం తీర్పుల అనువాదం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కోర్టుల్లో అందుబాటులోకి వస్తుందని ధర్మాసనం పేర్కొంది.

### 15 ఏళ్లు దాటిన వాహనాలు

# తుక్కుకిందికే..

- **ముసాయిదా సిద్ధం చేస్తున్న ప్రభుత్వం**
- **కేంద్ర మార్గదర్శకాల మేరకు నిర్ణయం**



**హైదరాబాద్(జనంసాక్షి):**
తెలంగాణలో 15ఏళ్లు దాటిన వాహనాలను తక్కు కింద మార్చేందుకు రంగం సిద్ధమవుతోంది. విపరీతమైన వాయు, శబ్ద కాలుష్యాన్ని నియంత్రించేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 2025, జనవరి ఒకటవ తేదీ నుంచి ప్రమాదకరమైన మరియు కాలుష్యకారక వాహనాలను స్క్రాప్‌కు పంపాలని నిర్ణయించింది. 15 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వాహనాలు....అవసరమైన ఫిట్‌నెస్ పరీక్షల్లో ఫెయిల్ అయితే... ఆ వాహనాలకు ఇకపై రిజిస్ట్రేషన్ చేయరు. రోడ్లపై తిరిగేందుకు ఆ వాహనాలకు అనుమతి ఉండదు. వెహికల్ ఫిట్‌నెస్ పరీక్షలో పాసయితే... గ్రీన్ ట్యాక్స్ చెల్లించి... మూడు నుంచి ఐదేళ్లు అదనంగా నడుపుకోవచ్చు. ఫిట్‌నెస్ టెస్ట్‌లో ఫెయిల్ అయిన వాహనాలు మాత్రం స్క్రాప్‌కే. అలా కాదని... ఆ వాహనాలను రోడ్డెక్కిస్తే... అధికారులు తగిన చర్యలు తీసుకుంటారు. తెలంగాణలో ప్రస్తుతం 15ఏళ్లు పైబడిన వాహనాలు 30లక్షలకుపైగా ఉన్నాయి. అందులో గ్రేటర్ హైదరాబాద్‌లోనే 20లక్షలకుపైగా వాహనాలు ఉన్నాయి. వాటిలో 15 లక్షలు బైక్‌లు కాగా.. మూడున్నర లక్షల కార్లు, లక్ష గూడ్స్ క్యారేజీలు, 20వేల ఆటో రిక్షాలు ఉన్నాయి. రవాణా శాఖ ఇప్పటికే స్క్రాపేజ్ విధానానికి సంబంధించిన ముసాయిదాను సిద్ధం చేసి... ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి పంపింది. ప్రస్తుతం ఢిల్లీలో మాత్రమే 15ఏళ్లు దాటిన వాహనాలను రోడ్లపైకి అనుమతించడం లేదు. అయితే.. కర్నాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్‌తోపాటు అనేక రాష్ట్రాలు తెలంగాణ తరహాలోనే త్వరలోనే ఈ విధానాన్ని అమలు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసుకుంటున్నాయి. దాదాపు వెయ్యి ఆర్టీసీ బస్సులు స్క్రాప్‌కు వెళ్లాల్సిన కేటగిరిలో ఉన్నాయి. అంతేకాదు... దాదాపు 2వేల స్కూల్ బస్సులు కూడా 15ఏళ్లు పైబడినవే. అందుకే.. తెలంగాణ ప్రభుత్వం పాత వాహనాల స్క్రాపింగ్‌ను ప్రోత్సహించేందుకు పన్ను రాయితీని పరిశీలిస్తోంది. పాత వాహనాలు తక్కుకు ఇచ్చేసి.. కొత్త వాహనాలను కొనుగోలు చేసే క్రమంలో... మోటారు వాహనాల పన్నుపై 10 శాతం నుంచి 15 శాతం వరకు రాయితీని అందించాలని కూడా తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. స్క్రాపేజ్ విధానానికి సంబంధించిన ముసాయిదాను ఇప్పటికే సమర్పించామని... రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే ఆమోదించే అవకాశం ఉందని రవాణా శాఖ అంటోంది. ప్రభుత్వం ఆమోదం తెలిపిన తర్వాత... ఈ విధానం అమల్లోకి వస్తుందని. వాహన స్క్రాపింగ్ ప్రారంభమవుతుందని ట్రాన్స్‌పోర్ట్ అధికారులు చెప్తున్నారు. వాహనాల స్క్రాపింగ్ కోసం ఇప్పటికే మూడు కంపెనీలు ముందుకొచ్చాయన్నారు. కాలుష్య కారకమైన వాహనాలను, రోడ్డుపై నడిపేందుకు అర్హత లేని వాహనాలను తొలగించడమే తమ లక్ష్యమని అంటున్నారు ట్రాన్స్‌పోర్ట్ అధికారులు. ప్రభుత్వ శాఖలోని 15ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సున వాహనాలకు సంబంధించి ఖీం శ్వేతపత్రం విడుదల చేయాలని తెలంగాణ ఆటో, మోటర్ వెల్ఫేర్ యూనియన్ డిమాండ్ చేస్తోంది. జీహెచ్‌ఎంసీలో ఆటో టిప్పర్లు, అంబులెన్సులు, ÷రిరజన్లు, ఆర్టీసీ బస్సులు, ఇతర ప్రభుత్వ వాహనాలు పొగను వెదజల్లుతూ రోడ్లపై తిరుగుతున్నాయి. 15ఏళ్ల దాటిన ప్రైవేట్ వాహనాలను రద్దు చేసినట్టే... ప్రభుత్వ వాహనాలను కూడా స్క్రాప్‌కు పంపాలని కోరుతున్నారు. 15ఏళ్లు దాటిన వాహనాలతో రోడ్డుప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని కేంద్ర మంత్రిత్వ శాఖ చెప్తోంది. 2022లో... 15 ఏళ్లు దాటిన వాహనాల వల్ల... రాష్ట్రంలో 1306 ప్రమాదాలు జరిగాయని తెలిపింది. ఆ ప్రమాదాల్లో 418 మంది మరణించగా... 1100 మందికిపైగా గాయపడ్డారని నివేదిక ఇచ్చింది. ÷ూత ఆటోమొబైల్స్.. ముఖ్యంగా 15ఏళ్లు పైబడిన వాహనాల్లో తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తు తుంటాయని రోడ్ సేఫ్టీ అధికారులు చెప్తున్నారు. బ్రేక్ ఫెయిలవడం వంటివి ఎక్కువగా జరుగుతాయంటు న్నారు. అంతేకాదు క్లచ్‌లు కూడా గట్టిగా మారతాయి, గేర్లు మార్చడం కష్టంగా మారుతుంది. అలాంటప్పుడు... వాహనం ఆగిపోతుంది. లేదా వాహనంపై డ్రైవర్ నియంత్రణ కోల్పోయే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. కనుక... వీలైనంత వరకు కాలం చెల్లిన వాహనాలు నడకపకపోవడమే ఉత్తమం అని రోడ్ సేఫ్టీ నిపుణులు అంటున్నారు.

### మాజీ అగ్నివీరులకు

# శాశ్వత ఉద్యోగాలు..

మేనిఫెస్టోలో పేర్కొంది. కనీస మద్దతు ధరలతో 24 రకాల పంటను కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చింది. అంతేకాకుండా.. లాడో లక్ష్మీ యోజన పథకం కింద ప్రతి నెలా మహిళలకు రూ.2,100 ఆర్థిక ప్రోత్సాహకం ఇవ్వనుంది. 10 పారిశ్రామిక నగరాల నిర్మాణం చేపట్టడంతో పాటు నగరానికి 50 వేల మంది స్థానికులకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చింది.అంతేకాకుండా.. రెండు లక్షల మంది స్థానికులకు ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు.. నేషనల్ అప్రెంటిస్‌షిప్ ప్రమోషన్ స్కీమ్ కింద 5 లక్షల మందికి అదనంగా ఉపాధి అవకాశాలు కూడా కల్పించనుంది. ప్రధానంగా ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలకు భాజపా పెద్దపీట వేసింది. 'చిరయు ఆయుష్మాన్ యోజన' పథకం కింద ప్రతీ కుటుంబానికి రూ.10 లక్షల వరకు ఉచిత చికిత్స అందించనుంది.దీనిలో 70 ఏళ్లు పైబడినవారికి రూ.5 లక్షల అదనపు కవరేజీ ఉంటుంది. హర్ ఘర్ గృహిణి యోజన కింద రూ.500లకే ఎల్‌పీజీ సిలిండర్లను అందించాలని పార్టీ లక్ష్యంగా పెట్టుకుంది. అంతేకాకుండా.. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా కళాశాల విద్యార్థులకు 'అవల్ బాలికా యోజన' పథకం కింద స్కూటర్లను అందిస్తామని హామీ ఇచ్చింది. ఇలా మొత్తం 20 హామీలతో మేనిఫెస్టోను భాజపా విడుదల చేసింది. ఈ కార్యక్రమంలో సీఎం నయాబ్ సింగ్ సైనీ, రాష్ట్ర భాజపా చీఫ్ మోహన్ లాల్ బడోలీ కూడా పాల్గొన్నారు. కాగా.. అక్టోబరు 5న హరియాణాలో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా.. 8న ఓట్ల ప్రక్రియ ప్రారంభం అవుతుంది.

# జమిలి నిర్వహణకు కమిటీ

గనుల శాఖమంత్రి కిషన్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.దేశవ్యాప్తంగా ఐదేళ్ల పాటు ఏదో ఒకచోట పోలింగ్ జరుగుతున్నందున ఎన్నికల కోడ్ అమల్లో ఉండటం, తద్వారా విధానపరమైన నిర్ణయాలు తీసుకోలేక ప్రభుత్వ నిర్ణయాలకు ఆటంకంగా మారాయన్నారు. కొన్నిసార్లు సాధారణ నిర్ణయాలు కూడా తీసుకోలేని పరిస్థితి ఏర్పడినట్లు చెప్పారు. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా నిలపాలన్న లక్ష్యంతో పనిచేస్తున్న కేంద్ర ప్రభుత్వం.. అసెంబ్లీలు, పార్లమెంటుకు జరుగుతున్న ఎన్నికలకు ఫుల్‌స్టాప్ పెట్టి.. జమిలి ఎన్నికలు జరపాలని నిర్ణయించడం స్వాగతించదగిన పరిణామం అన్నారు.ఎన్నికల ర్యాలీలు, బహిరంగ సభల కారణంగా.. ట్రాఫిక్ జామ్, ధ్వనికాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వేర్వేరుగా ఎన్నికల నిర్వహణ కారణంగా ఖజానాపై ఆర్థికంగా భారం పడుతోందని చెప్పారు. పార్లమెంటు, రాష్ట్రాల అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు నిర్వహించడంతో జరుగుతున్న ఖర్చు రూ.4,500 కోట్ల పైమాటేనన్నారు. జమిలి ఎన్నికల నిర్వహణపై కేంద్రమంత్రివర్గం తీసుకున్న నిర్ణయంపై.. దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుందన్నారు. ప్రస్తుతం వ్యతిరేకిస్తున్న పార్టీలు త్వరలోనే దీనికి సహకరిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ట్రంప్‌పై మళ్లీ హత్యాయత్నం

దేశంలోని నేరాలు, ద్రవ్యోల్బణం, వలసలు వంటి అంశాలపై ఎక్కువగా దృష్టిసారిస్తానని ఆయన హామీ ఇచ్చారు.న్యూయార్క్ సిటీలో జరిగిన ట్రంప్ ప్రచార సభలో ఆయన మద్దతుదారులు వేలాదిగా తరలివచ్చారు. 'మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్' అని రాసి ఉన్న టోపీలను మద్దతుదారులు ధరించారు.

### వ్యర్థాల తొలగింపుపై హైడ్రా చర్యలు

ఇచ్చింది. తక్కువకు కోట్ చేసిన వారికి తరలింపు బాధ్యతను అప్పగించే అవకాశం ఉంది. చెరువులు,కుంటల ఎఫ్టీఎల్, బఫర్ జోన్ల పరిధిలో చాలా మంది ఆక్రమించి భారీ భవంతులను నిర్మించుకున్నారు. వాటిని కొత్తగా ఏర్పాటైన హైడ్రా తొలగించింది. భారీ సంఖ్యలో బుల్డోజర్లు, జేసీబీలతో కూల్చివేసింది. జేసీబీలు, బుల్డోజర్ల ఖర్చును ప్రభుత్వం ఇప్పటి వరకు భరించింది. అయితే వ్యర్థాల తొలగింపు పక్రియకు కూడా ప్రభుత్వం డబ్బులు ఇవ్వాల్సి ఉంటుంది. తప్పు చేసిన వారితోనే డబ్బులు కట్టించాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఆ ఖర్చులను ప్రస్తుతానికి ప్రభుత్వం భరించి తర్వాత ఆక్రమణలకు పాల్పడ్డ వారి నుంచి వసూలు చేస్తుందా..? అన్నది హాట్ టాపిక్ గా మారింది.

# హిర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రవక్త జీవిత చరిత్ర పుస్తకాల పంపిణీ

**స్టాళ్లు సందర్శించిన**

**సూడా చైర్మన్ కోమటిరెడ్డి, నగర ఏసీపి నరేందర్**

**కరీంనగర్(జనంసాక్షి):**మహనీయ మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని మిలాదున్నబి సందర్భంగా ఆదివారం నగరంలోని మంచిర్యాల చౌరస్తా వద్దగల మహమ్మదీ మస్జిద్ ఎదుట హిర ఫౌండేషన్ కరీంనగర్ మేనేజింగ్ ట్రస్టీ ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మోహియుద్దీన్ ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్రకు సంబంధించిన పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా ముఫ్తి ఘియాస్ మాట్లాడుతూ. మహమ్మద్ ప్రవక్త లేకుంటే ఇస్లాం లేదని, ఇస్లామీయ జీవన విధి, విధానాలను చూపించిన గొప్ప మహనీయుడు మహమ్మద్ ప్రవక్త అని చెప్పారు. క్రీస్తు శకం 1450 సంవత్సరాల క్రితం ఈ ప్రపంచంలో మనిషిని, సాటి మనిషిగా ప్రేమించలేని విధంగా, బీదల హక్కును గుంజుకుని తినేల, ఆడ పిల్ల పుడితే సజీవంగా సమాధి చేసేటువంటి అజ్ఞాన అంధకారంలో ఉన్న ఈప్రపంచాన్ని వెలుగు రేఖలపై నడిపించిన గొప్ప సంఘ సంస్కర్త మహమ్మద్ ప్రవక్త అని, ఆయన జీవితం యావత్తు మానవాళికి ఆదర్శమని కొనియాడారు. మహమ్మద్ ప్రవక్త కేవలం ముస్లింలకు మాత్రమే ప్రవక్త కాదని, యావత్తు భూ ప్రపంచంలో ఉన్న ప్రతి ఒక్క జీవికి ఆయన ప్రవక్త అని తెలిపారు. ఆయన జీవిత చరిత్రను సమాజంలో ఉండబడే అన్ని ధర్మలా, మతాల, కులాల, వర్గాల వారికి తెలియ పర్చాలనే ముఖ్య ఉద్దేశ్యంతో హిర ఫౌండేషన్ కరీంనగర్ నిర్వహణలో ప్రతి యేటా గత 15సంవత్సరాల నుండి




మంచిర్యాల చౌరస్తా వద్ద మస్జిద్ ఎదుట మన ప్రవక్త, ఇస్లామ్ ను అర్థం చేసుకోండి అనే పుస్తకాలను బాటసారులకు, ద్విచక్ర వాహన చోదకులకు, ప్రయాణికులకు, ఉచితంగా పంపిణీ చేస్తున్నా మన్నారు. సూడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నగర ఏసిపి గోపతి నరేందర్, సిఐ శ్రీధర్, తో పాటు కాంగ్రెస్ నాయకులు సమద్ నవాబ్, గుండాటి శ్రీనివాసరెడ్డి షహిన్షా ఆమిర్ పలువురు పోలీసు అధికారులు హిర ఫౌండేషన్ స్టాల్ ను సందర్శించి పుస్తకాలు పంపిణీ చేస్తున్న ముఫ్తి ఘియాస్ మోహియుద్దీన్ ను అభినందించారు. అన్ని ధర్మాలకు ఇస్లాంను అర్థం చేసుకునేందుకు, ముహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర ను అందించి, పుస్తకాల ద్వారా ప్రచారం నిర్వహిస్తున్న ముఫ్తి ఘియాస్ మొహియోద్దీన్ అభినందించారు. హిర ఫౌండేషన్ కార్యకర్తలు షేఖ్ అహ్మద్ హిఫ్జి. ఫరిద్ హిఫ్జి, నుసరతుళ్ళ, ముఖరం, కలీమ్ షరీఫ్, తౌహీద్, మహమ్మద్ రఫీ తదితరులు ఉన్నారు.

### ఢిల్లీ సీఎంగా అతిషి..

# 21న ప్రమాణం

వెల్లడించింది. ఆమెతో పాటు ఇతర మంత్రులు కూడా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. 43 ఏళ్ల అతిషి సుష్మా స్వరాజ్, షీలా దీక్షిత్ తర్వాత ఢిల్లీకి మూడో మహిళా ముఖ్యమంత్రి కానున్నారు. ఆమె ఆప్‌లో ప్రముఖ నాయకురాలు, మనీష్ సిసోడియా విద్యా మంత్రిగా ఉన్నప్పుడు సలహాదారుగా ఉన్నారు. దేశ రాజధానిలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యారంగాన్ని మెరుగుపరచడంలో ఆమె కీలక పాత్ర పోషించారని ఆప్ నేతలు తెలిపారు. అతిషి పార్టీ ఆవిర్భవించిన సమయంలోనే చేరారు. ఆ తర్వాత 2013 అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీ మ్యానిఫెస్టో ముసాయిదా కమిటీలో కీలక సభ్యురాలిగా ఉన్నారు. ఆ పార్టీకి అధికార ప్రతినిధిగా కూడా వ్యవహరించారు. ఢిల్లీ ప్రభుత్వంలో చాలా శాఖలకు ఆమె బాధ్యత వహించారు. అంతకు ముందు మాట్లాడిన అతిషి పదవీ విరమణ చేసిన సీఎం అరవింద్ కేజ్రీవాల్ తనపై నమ్మకం ఉంచినందుకు సంతోషంగా ఉందన్నారు. కానీ ఆయన తన పదవికి రాజీనామా చేసినందుకు బాధగా ఉన్నట్లు చెప్పారు. ఈ క్రమంలో మరికొద్ది నెలల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల తర్వాత కేజ్రీవాల్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు కృషి చేస్తానని అతిషి అన్నారు. మొదట తాను ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్, తన గురువు అరవింద్ కేజ్రీవాల్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వెల్లడించారు. కేజ్రీవాల్ ఇంత పెద్ద బాధ్యతను నీకే సాధ్యమని తనకు అప్పగించడం పట్ల అతిషి ఆనందం వ్యక్తం చేశారు.ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో మనీష్ సిసోడియా అరెస్ట్ తర్వాత 2023 మార్చిలో అతిషి ఢిల్లీ క్యాబినెట్‌లో నియమితులయ్యారు. ఈ కేసులో సిసోడియా ఇటీవల బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ క్రమంలోనే జాతీయ రాజధానిలో తిరిగి అధికారంలోకి రావాలనే లక్ష్యంతో పార్టీ అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్నందున ఆప్ నేత అయిన అతిషికి ఈ సవాలు చాలా కీలకమని చెప్పవచ్చు. కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవం రాజ్ నివాస్‌లో జరిగే అవకాశం ఉంది. ఇది చాలా విచారకరమైన క్షణమని అతిషి స్వయంగా చెప్పారు.

# రేషన్ కార్డుల జారీ ప్రక్రియపై కసరత్తు

**హైదరాబాద్(జనంసాక్షి):**
రేషన్ కార్డులు జారీకి పటిష్ట కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. నూతన రేషన్ కార్డుల కోసం అక్టోబరు రెండో తేదీ నుంచి దరఖాస్తులను స్వీకరించాలని సీఎం సూచించారు. రేషన్ కార్డుల జారీకి సంబంధించిన విధివిధానాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర సచివాలయంలో గురువారం సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా రేషన్ కార్డుల జారీకి సంబంధించి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనరసింహ అధికారులకు పలు సూచనలు చేశారు. అర్హులందరికీ డిజిటల్ రేషన్ కార్డులు ఇచ్చేదానిపై కసరత్తు చేశారు. ఈ అంశంపై త్వరలోనే మరోసారి సమీక్ష నిర్వహించాలని నిర్ణయించారు. సమావేశంలో రాష్ట్ర



ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యద ర్శులు చంద్రశేఖర్ రెడ్డి, సంగీత సత్యనారాయణ, మాణిక్ రాజ్, రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ కార్యదర్శి ఎం.రఘునందన్‌రావు, పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

### అమెరికా కోర్టులో పన్నూ దావా..

**- భారత్‌కు సమన్లు**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**
వేర్పాటువాది గుర్‌పత్వంత్ సింగ్ పన్నూ వేసిన దావా నేపథ్యంలో అమెరికా కోర్టు భారత ప్రభుత్వానికి సమన్లు ఇచ్చింది. ఆ సమన్లలో భారత ప్రభుత్వంతో పాటు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోభాల్, మాజీ రా చీఫ్ సమంత్ గోయల్, రా ఏజెంట్ విక్రమ్ యాదవ్, భారతీయ వ్యాపారవేత్త నిఖిల్ గుప్త పేర్లు ఉన్నాయి. తనను హత్య చేసేందుకు కుట్ర పన్నారంటూ ఆ దావాలో పన్నూ ఆరోపించారు. 21 రోజుల్లో ఈ సమన్లపై సమాధానం ఇవ్వాల్సి ఉంది.అమెరికా గడ్డపై పన్నూ హత్యకు కుట్ర జరిగిందని, దాన్ని తాము భగ్నం చేశామని అగ్రరాజ్యం వెల్లడించిన విషయం తెలిసిందే. భారత ప్రభుత్వ ఉద్యోగితో కలిసి పన్నూను హత్య చేసేందుకు భారతీయుడు నిఖిల్ సుపారీ ఇచ్చారని అమెరికా ప్రాసిక్యూటర్లు అభియోగాలు మోపారు. అమెరికా సూచనల మేరకే తాము గుప్తాను అరెస్టు చేసినట్లు చెక్ అధికారులు వెల్లడించారు. ఈ కేసులో భాగంగా తర్వాత అతడిని అమెరికాకు అప్పగించారు. ఇలాంటి కుట్రల్లో తమ పాత్ర ఏమీ లేదని ఇప్పటికే భారత ప్రభుత్వం స్పష్టంచేసింది. ఈ ఆరోపణలపై దర్యాప్తు కూడా ప్రారంభించింది. సిఖ్ ఫర్ జస్టిస్ అనే వేర్పాటువాద సంస్థను భారత్ 2019లోనే నిషేధించింది. 2007లో ఈ సంస్థను స్థాపించగా.. వ్యవస్థాపకుల్లో గురుపత్వంత్ సింగ్ పన్ను కూడా ఒకడు. చట్టవ్యతిరేక కార్యకలాపాల చట్టం (ఉపా) కింద భారత ప్రభుత్వం అతడిని 2020లో ఉగ్రవాదిగా ప్రకటించింది. ఎయిరిండియా విమానాల్లో ప్రయాణించొద్దని, దాడులు చేస్తామంటూ పలుమార్లు అతడు పలుమార్లు బెదిరింపులకు పాల్పడిన సంగతి తెలిసిందే.

# 370ని పునరుద్ధరించేలేరు

ధ్వజమెత్తారు. ఈ కేంద్రపాలిత ప్రాంతం అభివృద్ధికి తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. విద్యకు దూరమైన మన యువత చేతిలో కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ పార్టీలు రాళ్లు పెట్టాయి. వారి స్వప్రయోజనాల కోసం మన పిల్లల భవిష్యత్తును నాశనం చేస్తున్నారు. మూడు కుటుంబాలు జమ్ము కశ్మీర్‌ను దోచుకున్నాయని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం శ్రీనగర్‌లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో మోదీ పాల్గొని మాట్లాడారు. జమ్ము కశ్మీర్‌ను దోచుకోవటం తమ జన్మ హక్కు అన్నట్లు ఆ మూడు కుటుంబాలు ప్రవర్తిచాయి. మూడు పార్టీలు జమ్ము కశ్మీర్ యువత భవిష్యత్తు నాశనం చేశాయి. ఆ మూడు పార్టీలు కశ్మీర్ యువత చేతికి రాళ్లు ఇచ్చి విధ్వంసాలు సృష్టించేవి.. బీజేపీ మాత్రం పుస్తకాలు, పెన్స్ ఇస్తోందన్నారు. స్కూల్స్‌ను కూడా ఉగ్రవాదులు టార్గెట్ చేశారంటే.. వారు ఎంత ద్వేషంతో ఉన్నారో అర్థం అవుతుంది. ఇప్పుడు జమ్ము కశ్మీర్ యువత చేతిలో రాళ్లు కాదు.. బుక్స్, పెన్నులు కనిపిస్తున్నాయి. ఎయిమ్స్, ఐఐటీ ఏర్పాటు వార్తలు ఇప్పుడు జమ్ములో వినిపిస్తున్నాయి. కశ్మీర్‌లో ఉపాధి అవశాలు లభించేలా ఏర్పాట్లు చేస్తున్నాం అని మోడీ వివరించారు. కశ్మీర్ యువత చేతుల్లో ఇక రాళ్లు ఉండవు ప్రధానమంత్రి నరేంద్రమోదీ గురువారం జమ్మూకశ్మీర్‌లో పర్యటించారు. శ్రీనగర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని.. కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మూడు పార్టీలు తమ సొంత ప్రయోజనాల కోసం ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు. వారి స్వార్థం కారణంగా కశ్మీరీ ప్రజలకు పెను నష్టం వాటిల్లిందన్నారు. "1980ల్లో ఏం జరిగిందో మర్చిపోయారా? ఆ మూడు పార్టీలు (కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ) జమ్మూకశ్మీర్‌ను వారి సొంత సామ్రాజ్యంగా భావించాయి. ఆ మూడు కుటుంబాల (గాంధీ, ముఫ్తీ, ఒమర్ అబ్దుల్లా కుటుంబం) వారు కాకుండా ఇంకెవర్నీ రాజకీయాల్లోకి రానిచ్చేవారు కాదు. విద్యకు దూరమైన మన యువత చేతిలో వారు రాళ్లు పెట్టారు. వారి స్వప్రయోజనాల కోసం మన పిల్లల భవిష్యత్తు నాశనం చేస్తున్నారు. జమ్మూకశ్మీర్‌పై కుట్రలు చేసే ప్రతి శక్తినీ ఓడించి తీరుతాం" అని మోదీ అన్నారు.ఈ సందర్భంగా ఇటీవల జరిగిన తొలి విడత ఎన్నికల్లో భారీగా ఓటింగ్ శాతం నమోదవ్వడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. "ఇప్పుడు జమ్మూకశ్మీర్ యువత నిస్సహాయులు కాదు. ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత ఇక్కడ అభివృద్ధి వేగంగా జరుగుతోంది. .ఈ సందర్భంగా ఇటీవల జరిగిన తొలి విడత ఎన్నికల్లో భారీగా ఓటింగ్ శాతం నమోదవ్వడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. "ఇప్పుడు జమ్మూకశ్మీర్ యువత నిస్సహాయులు కాదు. ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత ఇక్కడ అభివృద్ధి వేగంగా జరుగుతోంది.ఇప్పుడు కశ్మీర్ యువత రాళ్లను వదిలి పుస్తకాలు, పెన్నులు పట్టుకుంటున్నారు. వారికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. అంతేకాదు. ఇక్కడి ప్రజలు ఎలాంటి భయం, బెరుకు లేకుండా తమ ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. రెండో విడతలోనూ మరింత ఎక్కువ మంది ఈ ప్రజాస్వామ్య పండుగలో పాల్గొని సరికొత్త రికార్డులు సృష్టించాలి" అని మోదీ పిలుపునిచ్చారు.

# 'శ్వేత విప్లవం 2.0'

**- ఆవిష్కరించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**
భారత పాడి పరిశ్రమ అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పాల ఉత్పాదకతను మరింత పెంచేందుకు 'శ్వేత విప్లవం 2.0'ను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆవిష్కరించారు. మహిళా సాధికారత, ఉపాధి అవకాశాలే లక్ష్యంగా దీనికి శ్రీకారం చుట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రధాని మోదీ మూడోసారి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో చేపట్టిన మూడు ముఖ్య కార్యక్రమాల్లో ఇదీ ఒకటి. మహిళా రైతులకు సాధికారత కల్పించడం, స్థానిక పాల ఉత్పత్తిని పెంపొందించడం, డెయిరీ మౌలిక సదుపాయాల బలోపేతం, డెయిరీ ఎగుమతులకు ఊతం అందించడమే దీని ప్రధాన లక్ష్యాలు. 'దేశంలో ఎక్కువ మంది మహిళలు పాడి పరిశ్రమలోనే ఉన్నారు. ఒక్క గుజరాత్‌లోనే రూ. 60 వేల కోట్ల వ్యాపారం జరుగుతోంది. ఈ శ్వేత విప్లవం 2.0 మహిళా సాధికారత పెంచడంతో పాటు పోషకాహార లోపాన్ని నివారించడంలో సహాయపడుతుంది' అని అమిత్ షా పేర్కొన్నారు. గత 70 ఏళ్లుగా దేశంలో సంస్కరణలు ఉన్నప్పటికీ.. సహకార రంగంలో మాత్రం సకాలంలో సంస్కరణలు చేపట్టలేదని.. దీని ద్వారా ఉపాధి కల్పన జరుగుతుందని షా ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా.. పాల వ్యాపారుల కోసం దేశవ్యాప్తంగా రూపే కిసాన్ క్రెడిట్ కార్డులను తీసుకొచ్చారు. దీంతో పాటు డెయిరీ కో-ఆపరేటివ్ సొసైటీల్లో మైక్రో- ఏటీఎంల ఏర్పాటును అమిత్ షా ప్రారంభించారు. 67,930 ప్రైమరీ అగ్రికల్చర్ క్రెడిట్ సొసైటీల కంప్యూటరీకరణ కోసం ప్రామాణిక ఆపరేటింగ్ విధానాలను విడుదల చేశారు. శ్వేత విప్లవం 2.0 కింద.. రాబోయే ఐదేళ్లలో డెయిరీ కో-ఆపరేటివ్ సొసైటీల ద్వారా పాల సేకరణను 50 శాతం పెంచాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది.

## 2050 స్టాఫ్‌నర్సు పోస్టులకు నోటిఫికేషన్

**- నోటిఫికేషన్ విడుదల**

**- ఈనెల 28 నుంచి దరఖాస్తులు**

**హైదరాబాద్(జనంసాక్షి):**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖలో 2,050 నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి వైద్య, ఆరోగ్య సేవల రిక్రూట్‌మెంట్ బోర్డు బుధవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. అర్హులు ఈ నెల 28 నుంచి అక్టోబరు 14 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపింది. ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమశాఖ, వైద్యవిద్య డైరెక్టరేట్ పరిధిలో 1576 స్టాఫ్‌నర్సు పోస్టులు, తెలంగాణ వైద్య విధానపరిషత్ పరిధిలో 332, ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రిలో 80, ఆయుష్‌లో 61, ఐపీఎంలో ఒక స్టాఫ్‌నర్సుతో కలిపి మొత్తం 2050 పోస్టులను భర్తీ చేయనున్నారు.నవంబరు 17న నర్సింగ్ ఆఫీసర్ల ఎంపికకు కంప్యూటర్ ఆధారిత పరీక్ష నిర్వహించనున్నారు. హైదరాబాద్ సహా 13 కేంద్రాల్లో ఈ పరీక్ష జరుగుతుంది.

# పైసా పెట్టు.. ఆర్డర్ పట్టు

- గాడితప్పిన డెప్యూటేషన్ వ్యవస్థ
- ఏడు తరగతులకు ఒక్కరే ఉపాధ్యాయురాలు
- పోస్టు శాంక్షన్ లేకపోయినా అక్కడికి డెప్యూటేషన్
- మూసివేతకు దగ్గరలో కొన్ని పాఠశాలలు
- గతితప్పిన ఉర్దూ పాఠశాలలు
- ఇది మునిపల్లి మండలం విద్యావ్యవస్థ




**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 19 (జనం సాక్షి) :** సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలో విద్యావ్యవస్థ రోజురోజుకు అస్తవ్యస్తంగా మారుతుంది. అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో మండలంలోని పాఠశాలలు ఒక్కొక్కటిగా మూతబడుతూ వస్తున్నాయి. అధికారులు ఇష్టారీతిన డెప్యూటేషన్‌లు వేయడంతోపాటు విద్యార్థుల సంఖ్య పెరిగినప్పుడు ఆ సంఖ్యకు అనుగునంగా ఉపాధ్యాయులను మంజూరు చేయకపోవడంతో చాలా గ్రామాల్లోని పిల్లలు ప్రైవేటు పాఠశాలలకు వెళ్లిడంతో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి సంవత్సరం విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గుతూ వచ్చి చివరకు మూతబడుతున్నాయి.

మూతబడిన మన్‌సాన్‌పల్లి, ఖమ్మంపల్లి ఉర్దూ మీడియం పాఠశాలలు మండలంలోని మన్‌సాన్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో గత విద్యా సంవత్సరం ప్రారంభంలో 30 మంది వరకు విద్యార్థులు, ఒక టీచర్ ఉండే వారు. ఆ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయురాలు సెలవు పై విదేశాలకి వెళ్లింది. ఆమెకు సెలవు మంజూరు చేసిన అధికారులు అక్కడ మరో ఉపాధ్యాయుడిని సర్దుబాటు చేయకపోవడంతో ఆ పాఠశాలకు ఇతర ఉపాధ్యాయులు ఎవరు రాకపోవడం పాఠశాల ముసివేశారు. చేసేదేమీ లేక ఆ గ్రామంలోని పిల్లలు వేరే ఊరి పాఠశాలకు వెళ్లడంతో ప్రస్తుతం మన్ సాన్ పల్లి ప్రాథమిక పాఠశాల పూర్తిగా మూతబడింది. అలాగే గత సంవత్సరం ఖమ్మంపల్లి ఉర్దూ మీడియం పాఠశాల ఉపాధ్యాయురాలు సెలవులో ఉన్నపుడు మరో ఉపాధ్యాయుడిని ఆ పాఠశాలకి నియమించక పోవడంతో ఆ పాఠశాల పిల్లలు మరో పాఠశాలకి వెళ్లడంతో ఖమ్మంపల్లి ఉర్దూ పాఠశాల కూడా మూతబడింది. ఇవేకాకుండా మండలంలో మరి కొన్ని పాఠశాలలు మూసివేసే పరిస్థితి నెలకొంది.

### ఏడు తరగతులకు ఒక్కరే ఉపాధ్యాయురాలు

మండలంలోని గార్లపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో మొత్తం ఏడుగురు ఉపాధ్యాయులు ఉండాలి. బదిలీలకు ముందు ఆరుగురు ఉపాధ్యాయులు ఇక్కడ పనిచేసే వారు. బదిలీల వలన వీరు ఇతర పాఠశాలలకి బదిలీ పై వెళ్లారు. బదిలీ అయిన వారి స్థానంలో ఈ పాఠశాలకి వేరే ఉపాధ్యాయులు పూర్తి స్థాయిలో రాకుండానే ఇక్కడ పనిచేసే వారిని రిలీవ్ చేయడం తో ప్రస్తుతం ముగ్గురు ఉపాధ్యాయులు మాత్రమే పాఠశాలకి వచ్చారు. ఇక్కడకు కొత్తగా వచ్చిన ఆ ముగ్గురి లో నుండి కూడా ఒక ఉపాధ్యాయుడిని వేరే మండలానికి డెప్యూటేషన్ పై పంపడం వలన ప్రస్తుతం గార్లపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఏడు తరగతులకు ఒక్కరే ఉపాధ్యాయుడు బోధించాల్సి వస్తుంది.. అదేవిధంగా చీలపల్లి ప్రాథమికొన్నత పాఠశాలలో కూడా ముగ్గురు ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లి ఒక్కరే రావడంతో ప్రస్తుతం ఇక్కడ కూడా ఏడు తరగతులకి ఒక్కరే బోధిస్తున్నట్లు సమాచారం.

### డెప్యూటేషన్‌ల్లో అధికారుల ఇష్టారాజ్యం

మునిపల్లి మండల ఉపాధ్యాయులను మండల విద్యాధికారి,జిల్లా విద్యాధికారి కలసి నిబంధనలకి విరుద్ధంగా డెప్యూటషన్ ల పేరుతో జిల్లాలోని ఇతర మండలాలకి పంపించారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.విద్య అధికారుల నిర్లక్ష్యంతో మునిపల్లి మండల విద్యావ్యవస్థ కుంటుపడుతుందని మండిపడుతున్నారు. గత విద్యా సంవత్సరంలో మండలం నుండి పది మందికి పైగా ఉపాధ్యాయులను ఇతర మండలాలకి డెప్యూటషన్‌పై పంపించినట్లు సమాచారం. ఈ విద్యా సంవత్సరం కూడా కొందరు ఉపాధ్యాయులను డెప్యూటషన్ల పేరుతో మునిపల్లి మండలం నుండి వేరే మండలాలకు పంపించినట్లు తెలుస్తున్నది.

### గతి తప్పిన ఉర్దూ పాఠశాలలు

మండలంలోని తెలుగు మీడియం పాఠశాలల పరిస్థితి ఇలా ఉంటే ఇక ఉర్దూ మీడియం పాఠశాలల పరిస్థితి మరీ దారుణంగా తయారయ్యింది మండలంలో దాదాపు ఎనిమిది ఉర్దూ పాఠశాలలు ఉన్నాయి. అందులో నుండి ఖమ్మంపల్లి పాఠశాల ఈ సంవత్సరం మూతబడింది. ఈ పాఠశాలల నుండి ఏ ఒక్కరు సెలవు పెట్టినా ఆరోజు ఆ పాఠశాలని మూసివేయడం తప్ప మరో దారి లేకుండా పోతుంది. కనీసం వాలంటీర్లను ఇస్తే కొంత మెరుగయ్యే అవకాశం ఉంటుందని ఉర్దూ మీడియం విద్యార్థుల తల్లి తండ్రులు కోరుతున్నారు.

### పోస్టు శాంక్షన్ లేకపోయినా అక్కడికి వెళ్లాల్సిందే..

అత్యవసరంగా సర్దుబాటు చేయాల్సిన ఉపాధ్యాయులని ఒక సంఘ నాయకుడిపై ఉన్న ప్రేమతో మండల విద్యాధికారి ప్రతి సంవత్సరం ఎవరో ఒకరిని పోస్టు శాంక్షన్ లేకపోయినప్పటికీ ఇతర పాఠశాలల నుండి అల్లపూర్ పాఠశాలకు డెప్యూటేషన్ వేస్తున్నట్లు తెలుస్తున్నది. మండలంలో ఆరు సింగిల్ టీచర్ పాఠశాలలు ఉన్నప్పటికీ, ఉపాధ్యాయులు లేక కొన్ని పాఠశాలలు మూతబడుతున్నప్పటికీ కేవలం అల్లపూర్‌కు మాత్రమే ప్రతి సంవత్సరం ఒక ఉపాధ్యాయుడిని డెప్యూటేషన్ పై పంపడం పట్ల మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల విద్యాధికారి పైన అనేక విమర్శలు వస్తున్నప్పటికీ జిల్లా విద్యాధికారికి పట్టించుకోకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. మునిపల్లి మండలంలో ఐదు ప్రాథమికోన్నత పాఠశాలలు ఉండగా వాటిలో నుండి పోల్కంపల్లి,చీలపల్లి,పిల్లోడి ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఏడు తరగతులకు బదులుగా కేవలం 5 తరగతులు మాత్రమే నడుస్తున్నట్లు సమాచారం. గార్లపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఇప్పుడు ఒక్కరే ఉపాధ్యాడు ఉన్నట్లు సమాచారం.

### మూసివేతకు దగ్గరలో మరికొన్ని పాఠశాలలు

చీలపల్లి, బోడపల్లి, మల్లారెడ్డిపేట్, బొడిశెట్ పల్లి,గార్లపల్లి, కళ్ళపల్లి–బేలూర్ తక్కడపల్లి ప్రాథమిక పాఠశాలలు, ఇతర ఉర్దూ పాఠశాలలు మూసివేతకు దగ్గరగా ఉన్నట్లు తెలుస్తున్నది. మండల విద్యావేత్తలు,రాజకీయ నాయకులు, యువజన సంఘాలు,ఇతర అధికారులు ఆ పాఠశాలలని మూసివేయకుండా జాగ్రత్త పడాలని, మండల విద్యావ్యవస్థని పట్టించుకోకుండా అలాగే కొనసాగితే మండలంలోని అనేక గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలు మూతబడి కనుమరుగైపోయి.. పేద విద్యార్థులు పాఠశాల విద్యకు దూరమయి డ్రాప్ ఔట్ లుగా మిగిలిపోయే ప్రమాదం ఉందని, కనీసం ఇప్పటినుండి అయిన ప్రభుత్వ విద్యావ్యవస్థను పట్టించుకోని అవసరమైనచోట వాలంటీర్లను నియమించాలని అక్రమ డిప్యుటేషన్లను అరికట్టి విద్యావ్యవస్థను గాడిన పెట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

### పైసలిస్తేనే డిప్యూటేషన్‌లా...?

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఒక మహోన్నత పదవిలో ఉంటూ దానికి కళంకం వచ్చేలా వ్యవహరిస్తూ డబ్బులు ఇస్తేనే డిప్యూటేషన్‌లు వేస్తున్నట్లు కొంతమంది ఆరోపిస్తున్నారు. జిల్లాలోని పలు మండలాల్లో టీచర్ల డిప్యూటేషన్‌లలో బేరసారాలు భారీగా జరుగుతున్నాట్లు తెలుస్తుంది. ఇది ఇలా ఉంటే సెలవులు కావాలన్నా, సెలవులు పూర్తయి సమయానికి పాఠశాలకు హాజరు కాలేకపోయినా డబ్బులు తీసుకొని సర్దుకుపోతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### మంత్రి దృష్టికి తీసుకెళ్తాం



మునిపల్లి మండలంలో విద్యాశాఖలో జరుగుతున్న అవకతవకలపై మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్తాం. మండలంలోని డిప్యూటేషన్ వ్యవహారం, పాఠశాలల మూసివేత, ఉపాధ్యాయ బదిలీల రిలీవ్, ఉపాధ్యాయుల కొరత, ఉర్దూ మీడియం పాఠశాలల సమస్య తదితర అంశాలు మంత్రి దృష్టికి తీసుకెళ్తాం.

– మాజీ ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి, మునిపల్లి

## గవర్నర్ జిష్ణుదేవ్‌ను కలిసిన అధికారులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** గవర్నర్ జిష్ణుదేవ్‌ను అధికారులు ఎంజి గోపాల్, రాణికుముదిని వేర్వేరుగా కలుసుకున్నారు. గురువారం వీరు గవర్నర్‌ను కలిసి తమ నియామకలపై చర్చించారు. రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఎంజి గోపాల్ ఇటీవలే విజిలెన్స్ కమిషనర్‌గా నియమితులయ్యారు. అలాగే మరో విశ్రాంత అధికారి రాణికుముదిని రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా నియమితులు అయ్యారు. ఈ క్రమంలో గవర్నర్‌ను మర్యాదపూర్వకంగగా కలుసుకోవడం విశేషం.

## నార్సింగ్ స్టేషన్‌కు జానీమాస్టర్ భార్య



**హైదరాబాద్, సెప్టెంబర్19 (జనంసాక్షి) :** కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అరెస్ట్‌పై స్పందించేందుకు ఆయన భార్య సుమలత నిరాకరించారు. గురువారం మధ్యాహ్నం నార్సింగి పోలీస్‌స్టేషన్‌కు ఆమె వచ్చారు. ఈ క్రమంలో జానీ మాస్టర్‌పై కేసు, అరెస్ట్ తదితర విషయాలపై ప్రశ్నించేందుకు మీడియా ప్రతినిధులు యత్నించగా సుమలత స్పందించలేదు. ఓ ఫేక్ కాల్ వచ్చిందని.. ఆ విషయంపైనే పీఎస్‌కు వచ్చినట్లు తెలిపారు. తనపై పలుమార్లు అత్యాచారం చేశాడంటూ ఓ మహిళా అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ (21) ఇచ్చిన ఫిర్యాదు మేరకు జానీ మాస్టర్‌పై నార్సింగి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైన విషయం తెలిసిందే. బాధితురాలు రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి నార్సింగికి బదిలీ చేశారు. అతడిపై పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేశారు.

# ఓరుగల్లును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

- ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజా నరసింహ,
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..



**నర్సంపేట, సెప్టెంబర్ 18(జనంసాక్షి) :** తెలంగాణలోనే అన్ని రంగాలలో పురోభివృద్ధి చేస్తూ ఓరుగల్లును విద్య వైద్య రంగాల్లో పటిష్టపరిచి సమగ్ర అభివృద్ధి చేయాలనే తలంపుతో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు వెల్లడించారు. గురువారం వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని పాఖాల్ రోడ్ సెంటర్లో నూతనంగా నిర్మించిన వైద్య కళాశాలను ఆసుపత్రి భవనాలను మంత్రులు ప్రారంభించి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రులు రాజనర్సింహ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు ప్రజా స్వామ్యం నీ నమ్మారని ప్రజా పాలనతోనే కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని విశ్వాసంగా నమ్మిన ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీకి పట్టం కట్టినట్లు వెల్లడించారు.ప్రజా స్వామ్య పద్ధతి లోనే చూపెట్టి కాంగ్రెస్ పార్టీ నీ గెలిపించారు. ఈ ప్రభుత్వం ఏ ఏ హామీ లు ఇచ్చింది అదే మాట నిలబెట్టు కొనే ప్రయత్నం లో ఉన్నాం. కుటుంబంలో ఎవ్వరైనా విద్య , వైద్యం బాగుండాల నీ ఉండాలని కోరుకుంటూనారని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తూ 8 మెడికల్ కలశాలలు తెలంగాణ లో తీసుకొచ్చిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.

ఈ మెడికల్ కలశాల కి సుమారు 181 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు.దీంతో పాటు నర్సింగ్ కలశాల పారామెడికల్ కలశాల కూడా వస్తుందని పేర్కొన్నారు. హైద్రాబాద్ తరువాత అంత చరిత్ర కలిగిన ప్రాంతం ఓరుగల్లు ప్రాంతం మని అలాంటి ఓరుగల్లు ప్రాంతాన్ని సుమారు 9 ఏళ్లుగా నాశనం చేసారని అందుకే గత ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పారని వారు తెలిపారు.ప్రజలకి ఎలాంటి సుపర్ స్పెషాలటీ ట్రీట్మెంట్ అయిన ఎలాంటి ది అయిన ఓరుగల్లు లోనే ఉండాలి.వైద్య శాఖ లో ఎక్కడిక్కడ భర్తీ లు కావాలి..ఇంత వరకు ప్రభుత్వం లో జరగని ట్రాన్స్ ఫర్ లు పారదర్శకంగా చేసిన ప్రభుత్వం రేవంత్ ప్రభుత్వం. అని తెలిపారు1200 ల్యాబ్ టెక్నీషియన్ పోస్ట్ లు భర్తీ చేయబోతున్నాం...మని మంత్రి ప్రకటించారు.వైద్య శాఖ లో ఏ ఖాళీలు ఉన్నాయో అన్ని భర్తీ చేయాలని మా ఆలోచన మా ప్రయత్నం...రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం వచ్చాక అన్ని విధాల అభివృద్ధి చేస్తూ మాట నిలబెట్టుకుంటూన్నం.వరంగల్ జిల్లా వరంగల్ హబ్ గా ఉండాలని, ప్రజలకి ఏ కొరత ఉండకూడదని.అనేదే మా ప్రభుత్వం లక్ష్యం అన్నారు.ఆనాడు ఉస్మానియా ఆసుపత్రి నీ పట్టించుకున్న నాథుడే లేడు...కానీ రేవంత్ రెడ్డి పట్టించుకోని బాగు పరిస్తూన్నాడు ఉస్మానియా కి గాంధీ కి హాస్టల్ బిల్డింగ్స్ నీ మంజూరు చేసినం రాబోయే కాలం లో వైద్య సిబ్బంది కొరత ఉంది అని రానే రావద్దు అనేది ప్రభుత్వ లక్షం. వరంగల్ ల్ కి క్యాన్సర్ ట్రీట్మెంట్ సెంటర్ లు తీసుకేస్తాం వరంగల్ త్వరలో ఐవిఎఫ్ సెంటర్, ట్రామ సెంటర్ లు మరియు క్యాన్సర్ ట్రీట్మెంట్ సెంటర్ లను ఏర్పాటు చేస్తామని తెలిపారు.గత ప్రభుత్వం గాలికి ఇచ్చి బాధ్యత నిర్వహించలేదు,కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోని పనులు పూర్తి చేస్తుంది స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కోరిక మేరకునర్సంపేట మెడికల్ కళాశాల కాదు పాకాల మెడికల్ కళాశాల ను రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా ప్రారంభించుకొని ప్రజలందరికీ వైద్య సదుపాయాలు అందేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కడియం కావ్య బలరాం నాయక్ ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్రెడ్డి దొంతి రెడ్డి కలెక్టర్ సత్య శారదా దేవి, జిల్లా అధికారులు వైద్యాధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


# భద్రాచలం ప్రధాన అర్చకుడి సస్పెన్షన్

- వరకట్న, లైంగిక వేధింపులపై కోడలు ఫిర్యాదు

**భద్రాచలం, సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :** భద్రాచలం ఆలయ ప్రధానార్చకుడిపై సస్పెన్షన్ వేటు పడింది. వరకట్నంతో పాటు లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారన్న ఆయన కోడలి ఫిర్యాదుతో ప్రధానార్చకుడు పొడిచేటి సీతారామానుజాచార్యులు, అతని దత్తత కుమారుడు సీతారాంను ఆలయ ఈవో సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సీతారామానుజాచార్యులకి కొడుకులు లేకపోవడంతో సీతారాంను కొన్ని సంవత్సరాల క్రితం దత్తత తీసుకున్నారు. తాడేపల్లిగూడెంకు చెందిన యువతితో 2019లో వివాహం జరిపించారు. వివాహం అయిన కొన్నాళ్ల నుంచి ఆమెకు వరకట్న వేధింపులు మొదలు అయ్యాయి. దీంతో మామ సీతారామానుజాచార్యులు తరుచూ వేధిస్తున్నారంటూ తాడేపల్లిగూడెం పోలీస్‌స్టేషన్‌లో కోడలు ఫిర్యాదు చేసింది. తన శరీరాన్ని అసభ్యంగా తాకేవాడని.. ఇబ్బందులు పెట్టేవాడని తీవ్ర ఆరోపణలు చేసింది. భర్త, అత్తామామలు, ఆడపడుచులు అదనపుకట్నం కోసం.. వేధించేవారని ఫిర్యాదులో పేర్కొంది.. రూ.10లక్షలు తీసుకురావాలని, లేకుంటే.. భర్తకు వేరే పెళ్లి చేస్తామని కొట్టి, బెదిరించేవారని బాధితురాలు పేర్కొంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు తాడేపల్లిగూడెంలో సీతారామానుజాచార్యులు సహా 8మందిపై కేసు నమోదైంది. పలు సెక్షల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. సీతారామానుజాచార్యులు, అతని దత్తత కుమారుడు సీతారాం పరారీలో ఉన్నారని ఇద్దరి కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు. భద్రాచలం ప్రధానార్చకుడు సీతారామానుజాచార్యులుకి మొదటి నుంచి వివాదాస్పదుడనే పేరుంది. తొమ్మిదేళ్ల క్రితం ఆలయంలో అభరణాలు మాయమై ప్రత్యక్షమైన ఘటనలో శాఖాపరమైన చర్యలు ఎదుర్కొన్నారు. ఇటీవల ఓ ప్రైవేటు సంస్థ నిర్వహించిన ఖగోళ యాత్రలో పాల్గొని దేవాదాయశాఖ, దేవస్థానం మార్గదర్శకాలను ఉల్లంఘించారని తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నారు.

# నస్పూర్ లో 5 అంతస్తుల భవనం కూల్చివేత

- అక్రమ కట్టడాలు నిర్మిస్తే చట్టరీత్యా చర్యలు
- నస్పూర్ మున్సిపల్ కమిషనర్ చిట్యాల సతీష్



**నస్పూర్, సెప్టెంబర్ 19 (జనం సాక్షి):** నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలో గురువారం ప్రభుత్వ భూములలో అక్రమంగా నిర్మించిన కట్టడాలపై మున్సిపల్ అధికారులు కొరడా జులిపించారు.నస్పూర్ శివారులోని సర్వేనెంబర్ 42లో బిఆర్ఎస్ నాయకుడు డీకొండ అన్నయ్యకు చెందిన 5 అంతస్తుల భవనాన్ని నేలమట్టం చేశారు.ముందస్తు చర్యల్లో భాగంగా సదరు భవంతి యజమానిని అరెస్టు చేశారు.భవంతిని కూల్చి వేస్తున్న క్రమంలో కుటుంబ సభ్యులు అడ్డుకునే ప్రయత్నం చేయడంతో పోలీసులు వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. సర్వేనెంబర్ 40 లో అనుమతులు తీసుకొని, 42లోని ప్రభుత్వ భూమిలో అక్రమంగా భవంతిని నిర్మించాడని, 2022వ సంవత్సరం నుంచి సదరు భవంతి యజమానికి నోటీసులు ఇస్తున్నామని,15 రోజుల క్రితం కూడా నోటీసులు అందజేసినప్పటికీ సదరు యజమాని స్పందించలేదని, అనుమతులు ఒకచోట భవంతి మరో చోట నిర్మించినందుకే కూల్చి వేసినట్లు నస్పూర్ మున్సిపల్ కమిషనర్ చిట్యాల సతీష్ స్పష్టం చేశారు.పట్టణం లోని ప్రభుత్వ భూములను ఆక్రమించినా,ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు చేపట్టినా ఎంతటి వారిపైన ఐనా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు ఉక్కు పాదం మోపుతుండటంతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఆదిలాబాద్ న్యాయవాది సుధీర్ కుమార్ సంగెంకు అరుదైన అవకాశం



**ఆదిలాబాద్ ఇచ్చోడ సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :** ఇచ్చోడ మండలంలోని అడేగామ గ్రామానికి చెందిన సంగెం సుధీర్ కుమార్ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో న్యాయవాది గా విధులు నిర్వహిస్తూ మరియు సంగెం చారిటేబుల్ ట్రస్ట్ అధినేత ఆధ్వర్యంలో ఇదివరకు 190 వారాలు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు సంగెం సుధీర్ కుమార్ తనవంతుగా సమాజ సేవకు మారు పేరు, అవార్డులకు అడ్రెస్ ఆయన, జిల్లాలో చేస్తున్న సేవలకు రాష్ట్ర స్థాయిలో అరుదైన అవకాశం దొరికింది, ప్రతీ సంవత్సరం ప్రముఖ ఇంజనీర్లకు ఇచ్చే అత్యుత్తమ అవార్డు 'మోక్షగుండం విశ్వేశరయ్య మెమోరియల్ అవార్డు. 2024' ప్రధానోత్సవంలో ప్రత్యేక ఆహ్వానం అదింది. ఈ నెల 21న హైదరాబాద్ నగరంలోని రవీంద్రభారతి వేదికగా, తెలంగాణ ప్రభుత్వ భాషా సంస్కృతిక శాఖ, మేఘా సిటీ నావకళా వేదిక సంయుక్తంగా నిర్వహిస్తున్న వేడుకకు ముఖ్య అతిథులుగా శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకులాభారం కృష్ణ మోహన్, ప్రముఖ సంఖ్యా శాస్త్ర నిపుణులు దైవజ్ఞ శర్మ సరసన ఇంజనీర్లకు అవార్డు ప్రధానోత్సవం చెయ్యడం తన అదృష్టమని, ఇది జిల్లా ప్రజలకు దక్కిన అదృష్టం అని సుధీర్ కుమార్ సంగెం పేర్కొన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు మల్లికార్జున రావ్, రాఘవ, సినీ ప్రముఖులు తదితరులు పాల్గొననున్నారు.

# చేతివృత్తిదారులకు కేంద్రం ప్రోత్సాహం

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** చేతివృత్తిదారులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశపెట్టినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయపు కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో పిఎం విశ్వకర్మ పథకం అమలుపై పరిశ్రమలు, పంచాయతి తదితర శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చేతి వృత్తులను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ పథకానికి జిల్లాలో 3172 మంది దరఖాస్తు చేసుకోగా, 1179 మందిని శిక్షణ నిమిత్తం సిఫారసు చేయడం జరిగిందని అన్నారు. 340 మంది శిక్షణ పూర్తి చేసుకోగా, 143 మంది రుణాలు పొందారని, మిగిలినవి పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. 18 రకాల చేతి వృత్తులు ప్రధానంగా కమ్మరి, వడ్రంగి, స్వర్ణకార, శిల్పి, కుండలు, దుస్తులు, చీపుర్ల తయారు, బార్బర్, చెప్పులు కుట్టేవారు, బొమ్మల తయారీ, చేపల వల, దండలు చేసేవారు, తాపీ పని లాంటి వృత్తులు చేసే వారిని ప్రోత్సహిస్తారని తెలిపారు. లబ్ధిదారులను ఎంపిక చేసి, వృత్తి నైపుణ్య శిక్షణనిస్తారని, అధునాతన వృత్తి పరికరాల కొనుగోలు కోసం 15 వేల ఆర్థిక సాయంతో పాటు అదనంగా లక్ష వరకు రుణం మంజూరు చేస్తారని అన్నారు. పీఎం విశ్వకర్మ ప్రారంభమై సంవత్సరం పూర్తి అయిందని, గ్రామ స్థాయిలో పీఎం విశ్వకర్మ పథకం పై పంచాయతీ కార్యదర్శుల ద్వారా అవగాహన కల్పించాలని అన్నారు. మహిళా సంఘాలు నిర్వహించే సమాఖ్యల సమావేశంలో అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేసి సాధ్యమైనంత మేరకు దరఖాస్తుల విచారణ త్వరగా పూర్తయ్యేలా చూడాలన్నారు. జిల్లాలో పీఎం విశ్వకర్మ పథకంలో భాగంగా శిక్షణా కేంద్రం ఏర్పాటుకు ప్రతి పాదనలు పంపాలని పరిశ్రమల శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా పరిశ్రమల అధికారి సిద్ధార్థ రెడ్డి, డిపిఓ నారాయణ రావు, ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ కమిషనర్ నవీన్ కుమార్, పలు శాఖల జిల్లా అధికారులు, పీఎం విశ్వకర్మ డొమైన్ ఎక్స్ పర్ట్ లు నిషిధర్ రెడ్డి, యుగందర్ పాల్గొన్నారు.

## రుణమాఫీ కోరుతూ రైతుల ఉత్తరాలు

**ఆదిలాబాద్,సెప్టెంబర్18(జనంసాక్షి) :** కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేసేలా చూడాలంటూ రాష్ట్ర గవర్నర్ జిస్టుదేవ్ వర్మకు రైతులు రెండో రోజూ ఉత్తరాలు రాశారు. గురువారం మంచిర్యాల జిల్లా నెన్నెల మండల కేంద్రంతో పాటు మైలారం, ఆవుడం, పోస్టాఫీసుల్లో దాదాపు 100 మంది రైతులు గవర్నర్‌కు ఉత్తరాలు పోస్టు చేశారు. కొందరు రైతులు రిజిస్టర్ పోస్టు చేయగా, మరికొందరు సాధారణ లెటర్ ద్వారా విజ్ఞప్తి చేశారు.అన్ని అర్హతలున్నా న్యాయం చేయడం లేదని, ఓట్లప్పుడు ఒక రకంగా.. గెలిచినాక ఒకతీరుగా ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. లేనిపోని షరతులు పెట్టి రైతులను ఆగం చేస్తున్నారని, ఇప్పటికైనా అందరికీ రుణమాఫీ చేసి ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు.

## శంషాబాద్‌లో ఇద్దరు ప్రయాణికుల ఆకస్మిక మృతి

**హైదరాబాద్, సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :** శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో విషాదకర ఘటన చోటు చేసుకున్నది. ఇద్దరు ప్రయాణికులు అస్వస్థతకు గురై ప్రాణాలు కోల్పోయారు. నితిన్ షా, షేక్ సకీనా అనే ప్రయాణికులు విమానాశ్రయంలోకి ప్రవేశించగానే అక్కడికక్కడే కూలిపోయారు. అక్కడనే ఉన్న భద్రతా సిబ్బంది వేగంగా స్పందించి వారిని అపోలో ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నితిన్ షా స్వస్థలం గోవా కాగా.. సకీనా సౌదీ అరేబియాలోని జెడ్డా. వీరిద్దరి మరణానికి కారణాలు తెలియరాలేదు.

# ఛాయారాజ్-తెలుగు సాహితీ ప్రస్థానం



సెప్టెంబర్ 20 ఛాయారాజ్ వర్ధంతి

**లేని నన్ను గురించి/ ఆలోచన నీకెందుకు.**
**నీ జ్ఞాపకంలో నా ఆశయాన్ని కొనసాగించేటందుకు.**
**కానరాని నాకోసం/ కలగనటం నీకెందుకు.**
**నీ రూపంలో నా ఆకాంక్షను నెరవేర్చేందుకు.**
**నేనెందుకు లేను/ ఈ ఆవేదన నీకెందుకు.**
**నీ కందని నా హృదయాన్ని పదిమందికి పంచేందుకు.**
**లేని నువ్వు నాకోసం/ విలపించుట నీకెందుకు.**
**మన ఉనికి లేని సారాంశం అందరికీ తెలిపేందుకు.**
**ఇద్దరము లేని నాడు /మనసు వెతికే**
**వారెందుకు.మిగిలిన శిల్పాన్ని చెక్కి ముందు/తరానికి.**

అందించేందుకు ఈ కవిత్వము గుండె లోతుల్లోని ఆవేదనను వ్యక్తపరుస్తుంది. ఇంత చిక్కనైనా చక్కనైన కవిత్వం రాసిన ప్రముఖ కవి రచయిత జనసాహితి అధ్యక్షులుగా పనిచేసిన ప్రముఖులు ఛాయారాజ్.

ఛాయారాజ్ తెలుగు సాహిత్యంలో ప్రత్యేకమైన స్థానాన్ని ఆక్రమించిన కవి, రచయిత. ఈయన రచనలు తమ సరళత, మనోహరమైన భాష, సమాజ పరిస్థితులపైనా ప్రతిబింబించే విధానం వల్ల ప్రజలను బాగా ఆకట్టుకున్నాయి. ఛాయారాజ్ జీవిత విశేషాలు: శ్రీకాకుళం జిల్లా గార మండలం కొంక్యాన పేట గ్రామంలో 1948వ సంవత్సరంలో జన్మించిన ఛాయారాజ్ తన ఉన్నత విద్య అభ్యసన అనంతరం ప్రభుత్వ ఉపాధ్యాయులుగా తన జీవితాన్ని కొనసాగిస్తూ, రచయితగా కొనసాగుతూ, తెలుగుసాహిత్యంలో, విశ్లేషణాత్మకమైన కవిత్వాన్ని చైతన్యవంతమైన కావ్యాలను లను రచించారు. ఛాయారాజ్ సాహిత్య కృషి: ఛాయారాజ్ ప్రధానంగా కవిత్వ రచనలపై దృష్టి సారించారు. ఈయన రచనలు ప్రకృతి, మానవ సంబంధాలు, సామాజిక అన్యాయాలు వంటి విషయాలను కేంద్రంగా తీసుకుని ఉంటాయి. ఈయన కవిత్వం సామాన్యులు సులభంగా అర్థం చేసుకోగలిగే రీతిలో ఉంటుంది. మనోహరమైన వర్ణనలు ప్రకృతిని, మానవులను అత్యంత మనోహరంగా వర్ణించేవారు. ఈయన కవితల్లో సమాజంలోని వివిధ అంశాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

1959 నుంచి 1970 మధ్యకాలంలో సాగిన శ్రీకాకుళం గిరిజన రైతాంగ సాయుధ పోరాటాన్ని వివరిస్తూ1989లో శ్రీకాకుళం ఉద్యమాన్ని కావ్య రూపంగా మలిచాడు. స్త్రీ పురుష సంబంధాలను విప్లవీకరించిన గుమ్మకొండ కావ్యాన్ని 1995లో ఆవిష్కరించారు. నిరీక్షణ, బుధుడు, తోలేరుక, మన్ను నన్ను మౌనంగా ఉండనీయదు, మాతృభాష, దర్శిని, రసస్పర్శ, దుఖేరు, వంటి కావ్యాలు స్మృతి కవితలు తో పాటు చారిత్రక కళింగ యుద్ధం కథలుగా అనుపమాన నవలను 2010లో ముద్రించారు. 2009-2010 సంవత్సరాలలో ప్రజా సాహితీ పత్రికలో సెల్ఫోన్ కథలను సీరియల్ గా రాశారు. జీవితం గురించి స్థిరమైన స్పష్టమైన అభిప్రాయాలు లేనివారు ఎన్నాళ్లైనా తనది చెప్పుకోదగ్గ వ్యక్తిత్వము పొందలేరని ఛాయారాజ్ అభిప్రాయం. శక్తివంతమైన కవితా శిల్పాలు ఎన్నున్నా కవికి వ్యక్తిత్వం ఇచ్చేది అతని విశ్వాసాలు అభిప్రాయాలే, కవికి సమాజం గురించి వ్యక్తిత్వం గురించి స్పష్టమైన స్థిరమైన అభిప్రాయాలు ఉండాలి అంటాడు. ఛాయారాజ్ సాహిత్యానికి, కవిత్వానికి, సామాజిక విశ్లేషణకి గుర్తింపుగా కవిత్వంలో ఉత్తమమైన బహుమానం "ఫ్రీవర్స్ ఫ్రంట్ "అవార్డును 2005లో అందుకున్నారు. ఛాయారాజ్ 1980 లో జన సాహితీ సంస్థలో సభ్యుడిగా చేరి ఆ తర్వాత 2007 నుండి 2013 వరకు ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగిన ఛాయారాజ్ తన మరణానికి రెండు రోజుల ముందు 2013 సెప్టెంబర్ లో "కారువాకి" అనే నవలలను ఆవిష్కరించారు. శ్రీకాకుళం పట్టణంలో గుజరాతిపేటలో నివాసముంటున్న ఛాయారాజ్ 2013 సెప్టెంబరు 20వ తేదీన తన తుది శ్వాస విడిచారు. నాలుగు దశాబ్దాల పాటు ఛాయారాజ్ తన కవితలలో, కథలలో, స్మృతి కావ్యాలలో, నవలలలో, సామాజిక అన్యాయాలను ప్రస్తావిస్తూ సమాజాన్ని మార్చాలనే కోరికను వ్యక్తం చేశారు.



**పూసపాటి వేదాద్రి**
**కవి సాహితీ విశ్లేషకులు**
**9912197694**

# యుద్ధం వ్యూహం మారుతున్నాదా?





**ఎండి.మునీర్**
**సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు**
**9951865223**

యుద్ధం వ్యూహం మారుతున్నదిలా స్పష్టంగా కనిపిస్తుంది. లెబనాన్లో ఒకేసారి వందలాది పేజర్లు పేలడం, తెల్లవారే వాకి టాకీలు, రేడియోలు పేలడం ఇందులో మొత్తం 29 మంది మరణించడం, వందలాది మంది గాయపడడం ఏమి సంకేతంను ఇస్తున్నది. 1990 దశకంలో, సెల్ ఫోన్లు రానంత వరకు కొద్ది కాలం భారతదేశంలోను పేజర్‌ను ఉపయోగించడం జరిగింది. సమాచారం వేగవంతంగా ఒక మెసేజ్ లా అందించడం కోసం పేజర్ ను వాడేవారు. అలాంటి పేజర్ లో ఒకేసారి అందరికీ సహజంగా వచ్చే బీప్ బీప్ బీప్ తో మెసేజ్ చూడడానికి ఓపెన్ చేస్తారు. ఒకేసారి వందలాది పేజర్లు పేలుతాయి. ఒక బాలిక సహాయ తొమ్మిది మంది ఊపిరి వదులుతారు. 200 నుంచి 400 మంది తీవ్రంగా అవయవాయలు పగిలి పోయి, ముఖాలు చిట్లి పోయి గాయాల పాలవుతారు. 4000 మంది సుమారు గాయాల పాలు అవుతారు. రెండోరోజు దాడిలో 14 మంది ఊపిరి కోల్పోయి, 400 మంది గాయపడతారు. ఈ సంఘటన లెబనాన్ లో జరిగింది.

**హిజ్బుల్లా పైనే గురి**

ఈ ప్రేలుడులో ఇరాన్ దూత ఒకరు గాయపడ్డారు. అతని ఒకవైపు కన్ను చిట్లిపోయింది. లెబనాన్‌లో హిజ్బుల్లా అనే టెర్రరిస్ట్ సంస్థగా పుట్టు అక్కడ ఒక బలమైన రాజకీయ పార్టీ గా బలపడింది. ఈ పార్టీ రెండుసార్లు ఎన్నికల్లో విజయం కూడ సాధించింది. హిజ్బుల్లాకు చెందిన సభ్యులు కమ్యూనికేషన్ కోసం పేజర్ వాడుతు న్నారు. ఇది ఒక కమ్యూనికేషన్ డివైస్‌గా ఉన్నది. లెబనాన్‌లోని 55 లక్షల మందిలో 47 శాతం ఈసాయిలు( క్రిస్టియన్స్) 63 శాతం ముస్లింలు ఉంటారు. హిజ్బుల్లా ఇక్కడ పాలస్తీనీ యులకు మద్దతు ఇస్తున్నది. 1980 లో పాలస్తీనీయులు కొందరు లెబనాన్‌కు వచ్చారు, అంటారు. షియా సముదాయం కు చెందిన హిజ్బుల్లాకు ఇరాన్ నుంచి మద్దత్తు ఉన్నది. హిజ్బుల్లా లెబనాన్‌లో పలు సామాజిక కార్యక్రమంలను నిర్వహిస్తున్న దాఖలాలు ఉన్నాయి. విషయానికి వద్దాం! ఈ పేజర్ దాడి ఇజ్రాయిల్‌దే అని ఆరోపణలు వినవస్తున్నాయి. సామాన్య మనుషులను చంపే ఇజ్రాయిల్ ఇప్పుడు పేజర్ ద్వారా ఇలా చంపే పద్ధతిని కనుగొనడం చాలా ప్రమాదకరం అని అమెరికా కు చెందిన నిపుణుడు ఎడ్వర్ స్నోడెన్ పేర్కొంటున్నారు. మొబైల్ బ్యాటరీ లు పేలడం చూసాము, పదిఏండ్ల కిందనే సెల్ ఫోన్ ట్రాకింగ్ ను కనుగొన్నారు. పెగసిస్ ను తయారు చేసి ఇజ్రాయిల్ మీ ఫోన్‌లోకి ప్రవేశించి మీ కెమెరాను ఆన్‌చేసి రికార్డు చేసే పద్ధతికి శ్రీకారం చుట్టింది. మన దేశంలో కూడ పెగస్ పైన విపక్షాలు ఆందోళనలు చేసాయి, అయినా బీజేపీ ప్రభుత్వం పట్టించుకోలేదు! లెబనాన్ లో పేజర్ దాడి పై 'ఇజ్రయిల్ పోస్ట్ ' పత్రిక హర్షం వ్యక్తం చేయడం జరిగింది. దీని పై సంపాదకీయం రాయడం ఆందోళన కలిగించే విషయం కాక ఇంకేమి అవుతుంది. సర్కారి టెర్రరిజం కు ఇలాంటి వ్యాసాలు బలం చేకూర్చు తాయి, అనక తప్పదు! అసోసియేటెడ్ ప్రెస్, సిఎన్ఎన్ లు దాడిని ఖండించడమే కాదు, ఇజ్రాయిల్ మీద ఈ భాద్యతను మోపాయి. ఇలాంటి దాడి



టెర్రరిస్ట్ ఎటాక్, కౌంటర్ టెర్రరిస్ట్ అటాక్‌కు తేడా లేనిదిగా పేర్కొనక తప్పదు.

**శత్రువు జేబునుంచి దాడి**

పేజర్ పేలుడుతో దాడిని చూస్తే శత్రువు జేబులోనే ఆ దాడి ప్లాన్, సమయం దాగి ఉందని తేలిపోతున్నది. యుద్ధం ఇప్పటికే డ్రోన్స్, రాకెట్‌ల ద్వారా జరుగుతున్నది. భవిష్యత్తులో టార్గెట్ అటాక్స్ ఎలాంటి రూపంలో ఉండబోతాయో అనే ఆందోళన ఉన్నది.

**సెల్‌ఫోన్లు సురక్షితమేనా..**

సెల్‌ఫోన్లు సురక్షితమేనా? 1986లో మోటారోలా ఫోన్లో 50 గ్రాముల పేలుడు పదార్థంను పెట్టి ఒక హమాస్‌కు చెందిన చంపిన దాఖలాలు ఉన్నాయి. ఇప్పుడు ఎలాక్ట్రానిక్ డివైసిస్ మీద అనుమానాలు వచ్చే పరిస్థితి ఉన్నది! అమెరికా నుంచి బ్రిటన్ దాకా ఇజ్రాయిల్ కు ఆయుధాలు, ఇతర సామాగ్రి సరఫరా చేయడం, హమాస్‌ను మట్టు పెట్టే పేరుతో ఇజ్రాయిల్ వల్ల గజాలో పాస్టినియుల పరిస్థితి అక్టోబర్ 7,2023 తర్వాత నుంచి ఎలా ఉందో ప్రపంచం చూస్తున్నది. ఇప్పటిదాకా 41వేల మంది పాలస్తినియుల ఊపిరి తీయడమే కాదు,95 వేల మందిని గాయల పాలుచేశారు. లక్షలాది మంది ఇండ్లను పేల్చేశారు, ఆసుపత్రులు, స్కూల్స్, కళాశాలలను నేల మట్టం చేశారు. చివరికి శరణార్థుల, క్యాంపుల మీద కూడ దాడులు చేశారు.


**గజాను ఖతం చేసే పని**

మొత్తంగా గజాను నేలమట్టం చేసేపనిలో భాగంగానే, గజా ప్రజల మద్దత్తు దారుల మీద, ఆ దేశాల మీద కూడ ఇజ్రాయిల్ దాడులకు శ్రీకారం చుట్టడం జరిగింది. ఇజ్రాయిల్ మీద అక్టోబర్ 8 న హమాస్ దాడి చేసి 1139 మందిని చంపి, 240 మందిని తమ బందీలను చేయడం తో ప్రారంభిం చిన ఇజ్రాయిల్ ఏకపక్ష యుద్ధం ను అక్కడి ప్రధాని నేతన్యాహు ఆపడం లేదు. ఇప్పటికి గజాలో 41 వేలమంది ఊపిరి తీశారు. 95వేల మందిని గాయపర్చారు. లక్షలాది మంది ఇండ్లు నేల మట్టం అయ్యాయి. నిలువనీడ లేనివారు సహాయ క్యాంపు లలో ఉండే పరిస్థితి లేదు! తిండి, నీరు కరువు ఏర్పడింది. ఆసుపత్రులు కూల్చేశారు. వైద్యం చేయలేని, వైద్యం దొరకని పరిస్థితి ఏర్పడడింది. ప్రపంచం అంతా, ఐక్య రాజ్యసమితి చెప్పినా, తీర్మానించినా ఇజ్రాయిల్ ప్రధాని నేతన్యాహు యుద్ధం, తన మారణనికి హెూమాన్ని ఆపలేదు.


**మనుషులను చంపడమే లక్ష్యమా...**

మనుషులను చంపడమే ఆయన లక్ష్యం గా ఆయన దాడులు, ఇప్పుడు మొన్నటి లెబనాన్ లో పేజర్ పేలుడు దాడి ఇజ్రాయిల్‌దే అయితే ఇది ప్రపంచం మొత్తానికి మంచిది కాదు, చాలా ఖతర్నాక్ దాడి భవిష్యత్తులో ఎలక్రనిక్ డివైసిలు అంటేనే భయపడే పరిస్థితి వస్తుంది! ఎకానమీ పై భారీ ప్రభావం ఉంటుంది. రష్యా తన దాడిని ఉక్రైన్ మీద ఆపి, అటు అమెరికా, బ్రిటన్ తదితర దేశాలు ఇజ్రాయిల్‌కు సపోర్ట్ చేసుడు ఆపి, ఇలాంటి పేజర్ పేలుడు దాడి విషయంను సీరియస్‌గా తీసుకోవాలి. ప్రపంచంకు, మానవాళికి విషయం మీద ఒక గ్యారంటీ, క్లారిటీ ఇవ్వాలి.

# సాంఘిక విప్లవకారుడు పెరియార్‌కు జోహార్లు



నాస్తికోద్యమ పితామహుడు, మానవ వాది, సంఘ సంస్కర్త, ద్రావిడ ఉద్యమ వ్యవస్థాపకుడు, స్వయం గౌరవ ఉద్యమ నాయకుడు, హేతువాది, మత ఆధిపత్య వ్యతిరేకి పెరియార్ రామస్వామికి జోహార్లు పెరియార్ బ్రాహ్మణ ఆధిపత్యానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశాడు. ఆయన కుల నిర్మూలన కోసం, స్త్రీ విమోచన- సాధికారత కోసం, పురుష- స్త్రీ సమానత్వం కోసం, అందరికీ సమాన హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం పోరాడాడు. ఆయన కులాంతర వివాహాలను, వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించాడు. అంటరానితనాన్ని నిరసించాడు. కుల రహిత సమాజాన్ని కాంక్షించాడు. కాలం చెల్లిన దుష్ట సమాజం స్థానే హేతువు, సమానత్వం, మానవ గౌరవం పునాదులుగా కొత్త సమాజాన్ని నిర్మించటానికి పూనుకు న్నాడు. పెరియార్ తాత్వికత ఆలోచనలు రాజకీయ సాంస్కృతిక కార్యక్రమాలు బ్రాహ్మణవాదం పై కేంద్రీకరించి వున్నాయి. బ్రాహ్మణులు తమ మత సూత్రాలు, ఆచారాల ద్వారా అన్ని ఇతర కులాలపై అధిపత్యానికి వ్యతిరేకంగా పెరియార్ హేతువాదాన్ని ప్రతిపాదిం చాడు. హిందూ మతాన్ని మూఢనమ్మకమని సూచిం చాడు. పెరియార్ మహాత్మా గాంధీ బ్రాహ్మణీయ ఆలోచనలను పూర్తిగా తిరస్కరించినాడు. పెరియార్ 1924లో కేరళలోని దేవాలయాల్లో దళితులకు ప్రవేశం కల్పించాలని డిమాండ్ చేసిన ఉద్యమానికి నాయకత్వం వహించిన తర్వాత అట్టడుగు కులాల నాయకుడిగా విస్తృతంగా గుర్తింపు పొందారు. అట్టడుగు కులాల్లో ఆత్మ గౌరవాన్ని పెంపొందించే లక్ష్యంతో ఆత్మగౌరవ ఉద్యమాన్ని కొనసాగించిన ఉద్యమకారుడుతమిళనాడులో హిందీని విధించడాన్ని వ్యతిరేకిస్తూ ఆయన చేసిన ప్రచారం దక్షిణ భారతదేశంలోని అన్ని హిందీ వ్యతిరేక ఉద్యమాలకు మూలం. అతను హిందీని తమిళుల బ్రాహ్మణ ఆధిపత్యానికి సాధనంగా భావించాడు. బ్రాహ్మణ వాదంలో వున్న కుల మత లింగ వివక్ష లపై తీవ్రమైన మిలిటెంట్ సాంఘిక రాజకీయ ఉద్యమాలకు నాయకత్వం వహించాడు. వీటిని ఆత్మగౌరవ పోరాట ప్రాతిపదికగా కొనసాగించడంలో పెరియార్ తమిళనాడులో గొప్ప పాత్ర నిర్వర్తించాడు. భూస్వామ్య పెట్టుబడిదారీ దోపిడీని వ్యతిరేకించడంలో కమ్యునిస్ట్ లతో కలిసి పని చేసినాడు పెరియార్ రచనలలో కొన్ని కోటేషన్లు "దేవుడు లేడు, దేవుడు లేడు, దేవుడు లేడు. దేవుణ్ణి కనిపెట్టినవాడు మూరు?డు. దేవుణ్ణి ప్రచారం చేసేవాడు నీచుడు. దేవుడిని పూజించేవాడు అనాగరికుడు." "పురుషుడు స్త్రీని తన స్వంత ఆస్తిగా పరిగణిస్తాడు మరియు తనలాగే భావాలను కలిగి ఉండగలడు. భూస్వాములు సేవకులతో ప్రవర్తించే విధానం, ఉన్నత కులస్థులు నిమ్న కులస్థుల పట్ల ప్రవర్తించే విధానం కంటే పురుషుడు స్త్రీలతో ప్రవర్తించే విధానం చాలా దారుణంగా ఉంది. ఇవి పరస్పరం ప్రభావితం చేసే పరిస్థితులలో మాత్రమే వారిని చాలా కించపరుస్తాయి. కానీ పురుషులు వారి పుట్టుక నుండి మరణించే వరకు క్రూరంగా మరియు బానిస నాయకులుగా ప్రవర్తిస్తారు." "దేశీయులు గ్రహాలకు సందేశాలు పంపుతున్నారు. చనిపోయిన మా నాన్నగారికి బియ్యం, తృణధాన్యాలు బ్రాహ్మణుల ద్వారా పంపిస్తున్నాం. ఇది తెలివైన పనా? దేవుడు లేడు. దేవుణ్ణి సృష్టించినవాడు మూరు?డుబీ అతని పేరును వ్యాప్తి చేసేవాడు దుష్టుడు మరియు అతనిని పూజించే వాడు అనాగరికుడు. బ్రాహ్మణులు మాత్రమే అత్యధికులని ఇతరులందరూ తక్కువ అని చెప్పడం పూర్తిగా అర్థంలేనిది. అలా అనడం దుర్మార్గం. ఇది మాపై ఆడిన పెద్ద బూటకం. మన స్త్రీలు ఎక్కువగా కాలక్షేపాలకు, (మత ప్రసంగాలకు) హాజరవుతారు కాబట్టి వారు బ్రాహ్మణుల తప్పుడు మరియు కల్పిత ప్రచారాల వల్ల మూఢ నమ్మకాలు, గుడ్డి నమ్మకాలు అనైతికతలకు బలైపోయారు. ఇప్పటికీ బ్రాహ్మణులను విశ్వసించే వారు మారుతున్న కాలాన్ని తీవ్రంగా పరిగణించి, మేల్కొన్న జీవితాన్ని గడపడం ప్రారంభించాలి.



**జంపన్న**
**మార్క్సిస్ట్ లెనినిస్ట్ రచయిత**

# అందరికీ సమాన విద్యావకాశాలు





ఆధునిక శాస్త్రీయ సాంకేతిక మాయలో,కాలఇంద్రజాలంలో గ్లోబలైజేషన్ రాకతో నేటి ఆధునిక విద్య ఆన్ లైన్,ఆఫ్ లైన్ తో చాలా వేగంగా అడుగులు వేస్తుంది. ఈ నాగరిక సమాజంలో కూడా ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలు,మానవ సంబంధాలపై జరుగుతున్న ఆయుధపు దాడుల వంటి అమానవీయ సంఘటనలతో పాటు,మానవతను మరిచి స్వార్థంతో పరుగులెడుతున్న నేటి నవతరంలో శాస్త్రీయత,ఆధ్యాత్మిక, పర్యావరణ, నైతిక విలువలతో కూడిన ప్రాథమిక విద్య చాలా అవసరం. పేద, ధనిక తేడా లేకుండా కేవలం అందరికీ సమాన విద్యావకాశాలు గల అంతర్జాతీయ స్థాయి విద్య ద్వారానే నేటి ఆధునిక సవాళ్ళను,సమస్యలను మనం ఎదుర్కోగలం. అది అంకిత భావంతో పనిచేసే ఉపాధ్యాయుల ద్వారానే సాధ్యమవుతుంది.

నేటి మాడ్రన్ డిజిటల్ ఎడ్యుకేషన్లో సరైన సదుపాయాలు లేక పాత బోధన పద్ధతులు,ఉపాధ్యాయ ఖాళీల వంటి పలు సమస్యలతో ప్రభుత్వ విద్యాసంస్థలు సతమవుతున్నాయి. ఇక కొన్ని ప్రయివేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను పూర్తిగా వ్యాపారంగా మార్చాయి. ఇక ప్రయివేటు బడ్జెట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న బోధన మరియు బోధనేతర సిబ్బంది చాలీచాలని జీతంతో, ర్యాంకులు,మార్కుల పేరిట వెట్టిచాకిరి చేస్తూ శారీరకంగా మానసికంగా క్రుంగిపోతున్నారు. సమాజంలో కూడా నేడు ఉపాధ్యాయ,అధ్యాపకుల గౌరవ స్థాయి అనేది ప్రతిభ, నైపుణ్యం,సేవ పరంగా కాకుండా కేవలం సంపాదన కొలమానం అయ్యింది. ఇది చాలా తీవ్రంగా పరిగణిస్తూ, మేధావులు , విద్యావేత్తలు ఆలోచించి చర్చించాల్సిన విషయం. ప్రయివేట్ రంగంలో విద్యా బోధన చేయడానికి నేటి యువతరంలో అర్హులైన ఉన్నత విద్యావంతులు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. దీనికి కారణాలు అనేకమని చెప్పవచ్చు. ఇది భవిష్యత్తు విద్యారంగానికి ప్రమాదమైన హెచ్చరికగా మనం గుర్తించాలి.

చదువు చెప్పడాన్ని చాలా గొప్పగా భావిస్తూ, తమ సంపాదన కంటే తమ విద్యార్థుల ఎదుగుదలే ముఖ్యం అనుకునే ఉపాధ్యాయ,అధ్యాపకులు నేటి సమాజంలో కూడా ప్రభుత్వం, ప్రయివేట్ అని తేడాలేకుండా ఎంతోమంది మనకు ఆదర్శంగా తారసపడుతున్నారు. తమ సొంత పిల్లల కంటే తమ విద్యార్థుల భవిష్యత్తునే ఎక్కువగా ఆలోచిస్తున్నారు. విభిన్నరంగాల్లోని అలాంటివారిని కాపాడుకోవడం,గౌరవించడం మన బాధ్యత. శ్రీనివాస రామానుజన్, సివిరామన్, వివేకానంద, అబ్దుల్ కలాం,కల్పనా చావ్లా వంటివారు తరగతి గదుల్లోనే నిర్మించబడ్డారు. సావిత్రీ బాయ్ పూలే, జ్యోతిబాపూలే,గాంధీజి, రవీంద్రనాథ్ ఠాగూర్, అంబేద్కర్,రాజా రామ్మోహన్ రాయ్ ,కందుకూరి వీరేశలింగం వంటి ప్రముఖులు విద్య ద్వారానే ఈ సమాజంపై తమ ఆశయాలు నెరవేరుతాయని బలంగా నమ్మారు. 2047 కల్లా అభివృద్ధి భారత నిర్మాణమే మన లక్ష్యం అంటున్న మన ప్రధానమంత్రి మాటలు నిజం కావాలంటే సరైన విద్యా ప్రణాళికే మన మార్గం కావాలి. అమెరికా మాజీ అధ్యక్షుడు తన పిల్లలకు పాఠాలు చెప్పే ఉపాధ్యాయునికి రాసిన ఉత్తరం సమాజం పట్ల ఉపాధ్యాయుని బాధ్యతను తెలియజేబుతుంది. నేటితరంలోని ఉపాధ్యాయులు విద్యార్థులకు మార్గదర్శకులుగా, స్ఫూర్తి ప్రదాతలుగా వుంటూనే మంచి స్నేహితులుగా వాళ్ళ మధ్య చిరునవ్వుల వెన్నెలను కురిపించాలి. నూతన సాంకేతికత పోకడలతో వాళ్ళకు చాలా జాగ్రత్తగా జీవితపాఠాలను బోధించాలి.

"The mediocre teacher tells.The good teacher explains.The superior teacher demonstrates.The great teacher inspires."



**ఫిజిక్స్ అరుణ్ కుమార్**
**నాగర్‌కర్నూల్, 9394749536**

# రాజకీయ ప్రజాస్వామ్యం అంటే ఏమిటీ?

**(నిన్నటి తరువాయి భాగం)**

**మధ్య యుగం :** మధ్య యుగాలలో, అనేక వ్యవస్థలు ఉన్నాయి, అయితే ఈ సమయంలో కొంతమంది మాత్రమే చేరగలరు. ఇంగ్లండ్ పార్లమెంట్ మాగ్నా కార్టాతో ప్రారంభమైంది , ఇది రాజు అధికారం పరిమితం అని, ప్రజల కొన్ని హక్కులను పరిరక్షిస్తుంది. 1265లో ఇంగ్లండ్‌లోని డి మోంట్‌ఫోర్ట్ పార్లమెంటు మొదటి ఎన్నికైన పార్లమెంటు. అయితే, వాస్తవానికి కొంత మంది మాత్రమే చేరగలరు. పార్లమెంటును కేవలం కొద్ది శాతం మంది మాత్రమే ఎన్నుకున్నారు (1780లో, 3% కంటే తక్కువ మంది మాత్రమే చేరారు). పాలకుడికి పార్లమెంటులను పిలిచే అధికారం కూడా ఉంది. చాలాకాలం తరువాత, పార్లమెంటు అధికారం పెరగడం ప్రారంభమైంది. 1688లో గ్లోరియస్ రివల్యూషన్ తర్వాత, ఆంగ్ల హక్కుల బిల్లు 1689 పార్లమెంటును మరింత శక్తివంతం చేసింది. తరువాత, రాజు లేదా రాణి నిజమైన శక్తికి బదులుగా చిహ్నంగా మారారు.

-2.ప్రజాస్వామ్యం అంటే ఏమిటి!

"ప్రజల ద్వారా, ప్రజల కోసం, ప్రజల కోసం" అబ్రహం లింకన్. ప్రజాస్వామ్యం అనే పదం గ్రీకు పదాలు "డెమోస్" నుండి వచ్చింది, దీని అర్థం ప్రజలు "క్రాటోస్" అంటే శక్తిబీ కాబట్టి ప్రజాస్వామ్యాన్ని "ప్రజల శక్తి"గా భావించవచ్చు: ప్రజల అభీష్టంపై ఆధారపడిన పాలనా విధానం. ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్య ప్రభుత్వం అనేక విభిన్న నమూనాలు ఉన్నాయి, అది ఖచ్చితంగా లేని దాని పరంగా ప్రజాస్వామ్యం యొక్క ఆలోచనను అర్థం చేసుకోవడం కొన్నిసార్లు సులభం. ప్రజాస్వామ్యం అంటే నిరంకుశత్వం లేదా నియంతృత్వం కాదు, ఇక్కడ ఒక వ్యక్తి పరిపాలించేవాడు. అది ఒలిగార్కీ కాదు, ఇక్కడ సమాజంలోని ఒక చిన్న విభాగం పాలిస్తుంది. మైనారిటీల ప్రయోజనాలను పూర్తిగా విస్మరించినట్లైతే ప్రజాస్వామ్యాన్ని సరిగ్గా అర్థం చేసుకుంటే "మెజారిటీ పాలన"గా కూడా ఉండకూడదు. ప్రజాస్వామ్యం, కనీసం సిద్ధాంతపరంగా, ప్రజలందరి తరపున వారి "ఇష్టం" ప్రకారం ప్రభుత్వం. ప్రజాస్వామ్యం అనేది ప్రజలచే ప్రభుత్వమైతే, ప్రపంచంలో నిజమైన ప్రజాస్వామ్యాలు ఏమైనా ఉన్నాయా?



ప్రజాస్వామ్యం ఎందుకు:ప్రజాస్వామ్యం యొక్క ఆలోచన దాని నైతిక బలాన్ని , ప్రజాదరణను పొందింది - రెండు కీలక సూత్రాల నుండి:

1. వ్యక్తిగత స్వయంప్రతిపత్తి : ఇతరులు విధించిన నిబంధనలకు ఎవరూ లోబడి ఉండకూడదనే ఆలోచన. ప్రజలు తమ స్వంత జీవితాలను (కారణంతో) నియంత్రించగలగాలి.
2. సమానత్వం : సమాజంలోని వ్యక్తులను ప్రభావితం చేసే నిర్ణయాలను ప్రభావితం చేయడానికి అందరికీ ఒకే అవకాశం ఉండాలనే ఆలోచన. ఈ సూత్రాలు అకారణంగా ఆకర్షణీయంగా ఉన్నాయి ప్రజాస్వామ్యం ఎందుకు అంత ప్రజాదరణ పొందిందో వివరించడానికి అవి సహాయపడతాయి. సాధారణ నియమాలపై నిర్ణయం తీసుకోవడానికి ఎవరికైనా ఉన్నంత అవకాశం మనకు ఉండటం న్యాయమని మేము భావిస్తున్నాము!

విరుద్ధమైన అభిప్రాయాలను ఎలా పరిష్కరించాలో నిర్ణయించడానికి మాకు ఒక యంత్రాంగం అవసరం కాబట్టి, సూత్రాలను ఎలా ఆచరణలో పెట్టవచ్చో పరిశీలించినప్పుడు సమస్యలు తలెత్తుతాయి. ఇది ఒక సాధారణ యంత్రాంగాన్ని అందిస్తుంది కాబట్టి, ప్రజాస్వామ్యం "మెజారిటీ పాలన"గా ఉంటుందిబీ కానీ మెజారిటీ పాలన అంటే కొంతమంది వ్యక్తుల ప్రయోజనాలకు ఎప్పుడూ ప్రాతినిధ్యం ఉండదు. అందరి ఆసక్తులను సూచించడానికి మరింత నిజమైన మార్గం ఏకాభిప్రాయం ద్వారా నిర్ణయం తీసుకోవడం, ఇక్కడ ఆసక్తి ఉన్న సాధారణ అంశాలను కనుగొనడం లక్ష్యం.

**ప్రజాస్వామ్య అభివృద్ధి ప్రాచీన చరిత్ర**

ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో ఆదిమ ప్రజాస్వామ్యానికి దాదాపు పూర్వపు ఉదాహరణలు ఉన్నప్పటికీ, పురాతన గ్రీకులు మొట్టమొదటి ప్రజాస్వామ్యాన్ని సృష్టించిన ఘనత పొందారు. గ్రీకు నమూనా 5వ శతాబ్దం BCలో ఏథెన్స్ నగరంలో స్థాపించబడింది. నిరంకుశత్వాలు , ఒలిగార్చీల సముద్రం మధ్య - ఆ సమయంలో ప్రభుత్వ సాధారణ రూపాలు - ఎథీనియన్ ప్రజాస్వామ్యం ప్రత్యేకంగా నిలిచింది. అయితే, ఈ రోజు మనం ప్రజాస్వామ్యాన్ని ఎలా అర్థం చేసుకున్నామో దానితో పోలిస్తే, ఎథీనియన్ మోడల్‌కు రెండు ముఖ్యమైన తేడాలు ఉన్నాయి:

1. వారిది ప్రత్యక్ష ప్రజాస్వామ్యం - మరో మాటలో చెప్పాలంటే, ప్రజల తరపున పాలించటానికి ప్రతినిధులను ఎన్నుకునే బదులు, "ప్రజలు" స్వయంగా కలుసుకున్నారు, ప్రభుత్వ ప్రశ్నలను చర్చించారు, ఆపై విధానాన్ని అమలు చేశారు.
2. "ప్రజలు" చాలా పరిమిత వర్గం అయినందున అటువంటి వ్యవస్థ కొంతవరకు సాధ్యమైంది. మహిళలు, బానిసలు, విదేశీయులు - వాస్తవానికి, పిల్లలు - మినహాయించబడినందున నేరుగా పాల్గొనగలిగే వారు జనాభాలో చిన్న భాగం. పాల్గొన్న వారి సంఖ్య ఇప్పటికీ ఆధునిక ప్రజాస్వామ్యం కంటే చాలా ఎక్కువ: దాదాపు 300,000 మంది జనాభాలో 50,000 మంది పురుషులు నేరుగా రాజకీయాల్లో నిమగ్నమై ఉండవచ్చు.

**ఆధునిక ప్రపంచంలో ప్రజాస్వామ్యం**

ప్రజాస్వామ్యాలు ఉమ్మడి లక్షణాలను పంచుకున్నప్పటికీ, ప్రజాస్వామ్యానికి ఒకే నమూనా లేదు. ప్రజాస్వామ్యాన్ని ప్రోత్సహించడం , ఏకీకృతం చేయడంపై %ఖచీ% తీర్మానం నేడు ప్రపంచంలో ప్రజాస్వామ్య దేశాలు ఎన్ని విభిన్నమైన ప్రజాస్వామ్య రూపాలు ఉన్నాయి. ఏ రెండు వ్యవస్థలు సరిగ్గా ఒకేలా ఉండవు మరియు ఏ వ్యవస్థను "మోడల్"గా తీసుకోలేము. ప్రెసిడెంట్, పార్లమెంటరీ ప్రజాస్వామ్యాలు, ఫెడరల్ లేదా యూనిటరీ ప్రజాస్వామ్యాలు, దామాషా ఓటింగ్ విధానాన్ని ఉపయోగించే ప్రజాస్వామ్యాలు మరియు మెజారిటీ వ్యవస్థను ఉపయోగించేవి.

-3.ఏ దేశంలో నైనా పరిపాలన ప్రజలకు నచ్చని పరిస్థితిలో ప్రజలు ఆందోళన చేయడం ప్రతిఘటించడం మామూలే. రాచరిక వ్యవస్థలో కొంత నిర్బంధం అణచివేత ఉండవచ్చు కానీ మితిమీరినటువంటి నియంత్రణను ప్రజలు ఓర్చుకోలేరు.

**(తరువాయి భాగం రేపటి సంచికలో..)**

# ఈ పాపం..ఎవరిది..?





- **పూడ్చిపెట్టిన నెలన్నర శిశువు మృతదేహం**
- **10రోజుల తర్వాత వెలికి తీత**
- **శిశువు మృతదేహానికి శవపరీక్ష**
- **శిశురక్ష ఆసుపత్రిపై గతంలో కూడా ఆరోపణలు**

సంగారెడ్డి ప్రతినిధి, హత్నూర, సెప్టెంబర్ 19 (జనం సాక్షి)

సంగారెడ్డి జిల్లాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. పూడ్చిపెట్టిన 10 రోజులకు ఓ నెలన్నర శిశువు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన ఘటన సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కొన్యాల గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. కొన్యాల గ్రామానికి చెందిన ప్రభు లింగం అనురాధ దంపతుల కుమారుడు దశ్విక్ (నెలన్నర) తీవ్రమైన జ్వరంతో బాధపడుతుండగా చికిత్స నిమిత్తం ఈ నెల 5న సంగారెడ్డి లోని శిశురక్ష చిల్డ్రన్ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. బాలుడికి డెంగ్యూ వ్యాధి సోకిందంటూ అక్కడి డాక్టర్లు నాలుగు రోజుల పాటు వైద్య సేవలందించి చేతులెత్తేశారు. బాలుడి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని చెప్తూ హైదరాబాద్ నీలోఫర్ ఆసుపత్రికి తీసుకువెళ్లాల్సిందిగా ఈ నెల 8న బాలుడి తల్లిదండ్రులకు సూచించారు. వారు హుటాహుటిన బాలుడిని అంబులెన్స్‌లో నీలో ఫర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు బాబు అప్పటికే చనిపోయి ఉన్నాడని చెప్పడంతో సొంత గ్రామమైన కొన్యాలలో బాలుడిని పూడ్చిపెట్టారు. ఇదిలా ఉండగా వైద్యం వికటించి తన కొడుకు చనిపోయాడని వైద్యుల నిర్లక్ష్యమే తన కొడుకు చావుకు కారణమని ఆరోపిస్తూ బాధితుడు ప్రభు లింగం సంగారెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సంగారెడ్డి టౌన్ ఎస్ఐ నర్సింలు, స్థానిక తహసీల్దార్ ఫర్వీన్ షేక్, మెడికల్ కాలేజీ డాక్టర్ లు, శవ పరీక్ష నిపుణులు ప్రొఫెసర్ వేణుగోపాల్, దీపక్‌ల ఆధ్వర్యంలో గురువారం బాలుడి శవాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిర్వహించారు. సేకరించిన నమూనాలను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించడం జరుగుతుందన్నారు. వారి వెంట ఆర్ఐ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. ఈ ఆసుపత్రిపై గతంలో కూడా అనేక ఆరోపణలు ఉండడం గమనార్హం.

## చెప్పిందే చేస్తాం..!

# ఐదు వందలకే వంట గ్యాస్




**బషీరాబాద్, సెప్టెంబర్ 19 (జనం సాక్షి)**

మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో మహాలక్ష్మి పథకంలో భాగంగా సబ్సిడీ ద్వారా ఐదు వందల రూపాయలకు వంట గ్యాస్ సిలిండరు పొందుతున్న లబ్దిదారులకు గుర్తింపు పత్రాల పంపిణీ చెయ్యటానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరైన, గుర్తింపు పత్రాలను పంపిణీ చేసిన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలో మాట ఇచ్చాం. ఇచ్చిన మాట కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకున్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, మహిళలకు చేయుతను అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళ సంఘాలకు పూర్వ వైభవం వచ్చిందని అన్నారు. సబ్సిడీ ద్వారా 500 రూపాయలకు వంట గ్యాస్ అందిస్తున్నామని, త్వరలో మహాలక్ష్మి పథకంలో మహిళలకు 2500 రూపాయలు ఇస్తామని అన్నారు. అదేవిధంగా అమ్మ ఆదర్శ కమిటి నిధులు సంబంధింత అధికారులతో మాట్లాడి అమ్మ ఆదర్శ కమిటి సభ్యులు చేసిన పనులకు త్వరలోనే నిధులు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ వై.వెంకటేశం, ఎంపీడీవో యం.విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కలాల్ నర్సిములు గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జి.మాధవ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, సీనియర్ నాయకులు వేంకటేష్ మహా రాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మన్ రావు, మాజీ జడ్పీటిసి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు రాము నాయక్, మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకరప్ప, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పర్యావరణానికై సొల్యూషన్‌లను ఆవిష్కరించిన గ్రండ్ఫోస్




**ఖైరతాబాద్, 19 సెప్టెంబర్ (జనం సాక్షి) :**

అధునాతన పంప్ సొల్యూషన్స్, వాటర్ టెక్నాల జీలలో గ్లోబల్ లీడర్ అయిన గ్రండ్ఫోస్ తమ ఇం డస్ట్రీ ఎండ్-యూజర్ ఫెయిర్ 2024ని భారత దేశంలో నిర్వహించనుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం వివిధ పరిశ్రమల రంగాల నుం డి 200 మందికి పైగా కస్టమర్‌లకు ఆతిథ్యం ఇస్తూనే, పరిశ్రమలు ఇంధన సామర్థ్యాన్ని, వాటి నికర-సున్నా ఉద్గారాల లక్ష్యాలను సాధించడంలో సహా యపడటానికి రూపొందించిన గ్రండ్ఫోస్ యొక్క అత్యాధునిక ఈ సొల్యూషన్‌లను ప్రదర్శిస్తుంద న్నారు. ఫెయిర్ సందర్భంగా, గ్రండ్ఫోస్ ప్రత్యేకంగా జీరో లిక్విడ్ డిశ్చార్జ్(జెడ్ఎల్‌డి) అప్లికేషన్‌ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన సొల్యూషన్‌లను కలిగి ఉన్న దాని టెక్స్‌టైల్ వర్టికల్‌ను విడుదల చేస్తుంది. ఈ వినూత్న ఆఫర్లు నీటి వనరులు, వ్యర్థ పదార్థాల నిర్వహణలో జౌళి పరిశ్రమ ఎదు ర్కొంటున్న ప్రత్యేక సవాళ్లను పరిష్కరించడానికి ఉద్దేశించబడ్డాయి. ఇండస్ట్రీ-ఐఎంఈఏ సీనియర్ రీజినల్ సేల్స్ డైరెక్టర్ బురాక్ గుర్కాన్ మాట్లాడుతూ..తాము 200 మందికి పైగా పరిశ్రమ నాయకులను ఈ ఫెయిర్‌కు తీసుకువస్తున్నట్లు చెప్పరు. గ్రండ్ఫోస్ పంప్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ లో ఇండో సేల్స్ డైరెక్టర్ శంకర్ రాజారామ్ మాట్లాడుతూ ఇండస్ట్రీ ఎండ్-యూజర్ ఫెయిర్-24లో మా టెక్స్‌టైల్ వర్టికల్‌ను ప్రవేశపెట్టడం నిజంగా మాకు కీలకమైన క్షణం అన్నారు.

# బీసీ కుల గణనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :**

బీసీలపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మొసలి కన్నీరు కారుస్తున్నారని, కేటీఆర్ కు దమ్ముంటే బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని బీసీ బిడ్డకు అప్పజెప్పాలని లేదా ప్రతిపక్ష నాయకుని హోదాలో ఉన్న కేసీఆర్ స్థానంలో బీసీలకు అవకాశం కల్పించాలంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి సవాల్ విసిరారు. గురువారం సామాజిక న్యాయం, కులాలవారీగా జన గణన అనే అంశంపై రవీంద్రభారతిలో సీనియర్ నేత విహెచ్ హనుమంతరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి తెలంగాణ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, కేశవరావు, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, వినోద్, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, కోదండరాం రెడ్డి, మాజీ మంత్రి శంకర్ రావు, ఇతర కాంగ్రెస్ రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. బీసీ కుల గణనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. బీసీ కులగణన మీద కేటీఆర్ మాకు నీతులు చెప్పాల్సిన అవసరం లేదు" అంటూ వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అనేక సందర్భాల్లో ఎంత జనాభా అంత వాటా అని చెప్పారన్నారు. అసెంబ్లీలో ఇప్పటికే బీసీ కులగణన బిల్లు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. బీసీ కులగణన కోసం జీవో విడుదల చేశారని.. త్వరలోనే కులగణన జరుగుతుందని సీఎం చెప్పారన్నారు. 42శాతం రిజర్వేషన్‌కు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. 'మేము అడిగితే చేశారని చెప్పుకునే కుటిల బుద్ధితో బీఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తున్నారనీ, పదేళ్లలో కుల గణన చేయాలనే ఆలోచన ఎందుకు మీకు



రాలేదని విమర్శలు గుర్తించారు. బీఆర్ఎస్ ప్రెసిడెంట్.. వర్కింగ్ ప్రెసిడెంట్.. అసెంబ్లీ ప్రతిపక్ష నేత పదవుల్లో బీసీలు ఎవరూ లేరనీ, మీలాగా తండ్రి చాటున కొడుకుగా.. మామ చాటున అల్లుడిగా ఎవరు ఎదగలేదని అంటూ ఘాటుగా విమర్శించారు.



## అక్రమ నిర్మాణం కూల్చివేత

**మల్కాజిగిరి, సెప్టెంబర్19(జనంసాక్షి)**

నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు చేపడితే నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తామని మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారి తుల్జాసింగ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురువారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ ప్రధాన రహదారిలో పార్కింగ్‌కు స్థలం లేకుండా ఓ వ్యక్తి రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని రెండు ఫ్లోర్లు కమర్షియల్ సెటర్లు వేశాడని ఫిర్యాదు అందింది. దీంతో ముందస్తుగా నోటీసులు జారీ చేసి సెటర్లు కూల్చి వేశామని తెలిపారు. నిర్మాణదారుడు పార్కింగ్ స్థలంలో మళ్లీ సెట్టర్లు ఏర్పాటు చేసుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## కోర్టులో కేసు నడుస్తుండగా నిర్మాణం ఎలా చేపడతారు

### అడ్వకేట్ గోపాల్

**తాండూరు సెప్టెంబర్ 19(జనంసాక్షి)**

కోర్టులో కేసు నడుస్తుండగా వివాదాస్పద స్థలంలో నిర్మాణం ఎలా చేపడతారని అడ్వకేట్ గోపాల్ పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని హైదరాబాదు రోడ్డు మార్గంలో గల సర్వే నంబర్ 51 విషయంలో గురువారం పలు దిన పత్రికలలో కథనాలు రావడంతో అడ్వకేట్ గోపాల్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టులో స్థల వివాదం ఉండగా అక్కడ భూమి పూజ చేసి నిర్మాణాలను చేపట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇద్దరు వ్యక్తుల మధ్య ప్లాట్ వివాదం జరిగిందని వీరేందర్ సర్వే నంబర్ 5లో భూమి కొన్నామని డాక్యుమెంట్ చూపిస్తున్నారని సర్వేనెంబర్ 51లో ఉన్నట్టుగా రెవిన్యూ మున్సిపల్ అధికారులు గుర్తించారని పేర్కొన్నారు. కటకం వీరేందర్ ఇల్లు కట్టుకోవడానికి పర్మిషన్ అడిగితే మున్సిపల్ రెండుసార్లు ఈ సర్వే నంబర్ సరిగా లేదని అతని అభ్యర్థనను తిరస్కరించిందని పత్రాలను చూపించారు. గతంలో కటకం వీరేందర్ స్థల వివాదం కొనసాగితే పోలీసులు దగ్గరకు వెళ్లడం జరిగిందని పోలీసుల ఆధ్వర్యంలోనే సర్వే నిర్వహించారని ఆ సర్వే రిపోర్టులో కూడా జిపిఏ హోల్డర్ రజాక్ కు చెందిన భూమి అని తేలిందని అన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణం పనులను ప్రారంభించడం దానికి పోలీసులు పహారా కాయడమేంటని ప్రశ్నించారు. తమ వద్ద అన్ని డాక్యుమెంట్లు ఉన్నాయని చివరికి న్యాయమే గెలుస్తుందని పేర్కొన్నారు. కబ్జా చేశారని పలు పత్రికల్లో రావడంపై దాని వివరణ ఇస్తున్నట్లుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఇర్ఫాన్, తదితరులు ఉన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం



### జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 19 (జనం సాక్షి)**

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రధాన లక్ష్యంగా వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, మెడికల్ కళాశాల ప్రొఫెసర్లు సమిష్టిగా పని చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. గురువారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్ నందు గర్భిణీ స్త్రీల ఆరోగ్యం, వైద్య సేవల మెరుగుదల మరియు జిల్లా వైద్య కళాశాల అభివృద్ధిపై వైద్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక వైద్య అధికారి తప్పనిసరిగా ఉండాలన్నారు. హై రిస్క్ గల గర్భిణీ స్త్రీలకు గుర్తించి, ఎటువంటి మరణాలు సంభవించకముందే, వారికి నైపుణ్యంగా వైద్య సేవలు అందించాలన్నారు. ఎఎన్‌యం, ఆశాల ద్వారా గర్భిణీ స్త్రీలు యొక్క ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తు ఉండాలన్నార. గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యం, వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా వైద్యాధికారి, ప్రోగ్రామ్ ఆఫీసర్ తరచూ క్షేత్రస్థాయిలో పరిశీలనకు వెళ్తుండాలని, తద్వారా సమస్యలను తెలుసుకొని నివారణకు చర్యలు చేపటవచ్చాన్నారు. మెడికల్ కళాశాలలో ప్రొఫెసర్‌ల కొరతపై ప్రస్తావిస్తూ, త్వరలో నోటిఫికేషన్ విడుదల చేసి, ఖాళీలను భర్తీ చేస్తామని అన్నారు. జిల్లా ఆసుపత్రిలో అవసరమైన సిబ్బందితో పాటు, పరికరాలు, పర్యవేక్షణకు సంబంధించిన అంశాలను రిపోర్టు చేసి సమర్పించాలని ఆసుపత్రి సూపరిడెంట్ కు ఆదేశించారు. వైద్యుల హాజరు, వారి విధి సమయాలను సక్రమంగా పాటించాలని, డ్యూటీ టైమింగ్స్, చార్ట్స్ సంబంధించిన వివరాలను సమర్పించాలని అన్నారు. ప్రజలు ఇతర జిల్లాల్లోని ఆసుపత్రులకు, ముఖ్యంగా కర్నూలు ఆసుపత్రికి, రిఫర్ అవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, జోగులాంబ గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోనే వారికి అన్ని అవసరమైన వైద్య సేవలు అందించాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు మానసిక ఆరోగ్య సమస్యలపై అవగాహన పెంచుతూ ప్రత్యేక పోస్టర్ విడుదల చేసిన జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్. ఈ కార్యక్రమంలో డియంహెచ్‌ఓ సిద్దప్ప, హాస్పిటల్ సూపరిడెంట్ వినోద్ కుమార్, మెడికల్ ఆఫీసర్లు, ప్రోగ్రాం ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇంధన సామర్థ్య భవిష్యత్తు కోసం సదస్సు-2024

**ఖైరతాబాద్, సెప్టెంబర్ 19 (జనం సాక్షి) :**

ప్రస్తుతం ప్రపంచమంతా సస్టెయినబులిటీ చుట్టూ తిరుగు తోందని, మరింత పచ్చటి భవిష్యత్తు కోసం చర్య లు తీసుకోవడం చాలా ప్రధానం అయిన ప్రస్తుత తరుణంలో ఉయ్ వర్క్ ఇండియా సంస్థ తన సస్టెయినబులిటీ సదస్సు రెండో ఎడిషన్ నిర్వహి స్తోందని నిర్వాహకులు గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఈనెల 25న ఉయ్ వర్క్ క్రిషె ఎమరాల్డ్‌లో ఈ సదస్సు జరుగుతుం దన్నారు. సుస్థిరత ఉద్యమాన్ని ప్రేరేపించడానికి రూపొందించిన డైనమిక్ సమావేశం ఇదని, ఇంధన సామర్థ్యం ప్రాధాన్యం, ఆ దిశగా ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించే లక్ష్యంతో నిపుణుల నేతృ త్వంలో లోతైన చర్చలపై ఈ శిఖరాగ్ర సమావేశం దృష్టి పెడుతుందన్నారు. ఐఐటీ హైదరాబాద్, గ్రీన్‌కో స్కూలుతో లెర్నింగ్ సెషన్, క్లైమేట్ పార్టీతో క్లైమేట్ క్విజ్ షోడౌన్ లాంటి ఇంటరాక్టివ్ వర్క్ షాప్‌లు కూడా ఇందులో ఉంటాయన్నారు. సస్టె యినబులిటీకి నిబద్ధతతో సరిగ్గా సరిపోయే పర్యా వరణ అనుకూల ఉత్పత్తులు, పరిష్కారాలను ఈ సదస్సులో మీరు కనుక్కోగలరని, మృదు, హెూలీ వేస్ట్, వైల్డ్ బెరీ ఆర్గానిక్స్, సుకల్ప లాంటి అనేక సస్టెయినబుల్ బ్రాండ్ల నుంచి వైవిధ్యమైన అనేక స్టాల్స్ కూడా ఈ సదస్సులో ఉంటాయన్నారు. పచ్చటి భవిష్యత్తు కోసం కలలు గంటున్న ఒక వ్యక్తి అయినా, సమాజంలో సానుకూల మార్పు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్న ఒక వ్యాపార సంస్థ అయినా క్యాలెండర్‌లో ఈ రోజు గుర్తుపెట్టుకుని, ఉయ్ వర్క్ ఇండియా సస్టెయినబులిటీ సదస్సులో ప్రతీ ఒక్కరూ భాగం కావాలని పిలుపునిచ్చారు.

# బాలానగర్‌లో వ్యక్తి దారుణ హత్య

- **కక్ష సాధింపే కారణమా**
- **పలువురుపై మృతుడి భార్య ఆరోపణలు**
- **క్లూస్ టీమ్‌తో క్షుణ్ణంగా పరిశీలించిన పోలీసులు**
- **ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ డి. జానకి**



**బాలానగర్ సెప్టెంబర్ 19(జనం సాక్షి)**

బాలనగర్ మండల కేంద్రంలోని పెద్దాయపల్లి చౌరస్తాలో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురైన విషాద ఘటన ఇది. పెద్దయపల్లి గ్రామానికి చెందిన సంపంగి పర్వతాలు (38)ను బుధవారం రాత్రి సుమారు 9 గంటల నుండి 10 గంటల మధ్యలో స్పెక్ట్రా వెంచర్లో బీరు సీసాతో గొంతు కోసి హత్య చేసి గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేశారు. మృతుడు పర్వతాలుకు స్నేహితులతో ఉన్న శత్రుత్వమే హత్యకు కారణం అయి ఉండవచ్చని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతుడి భార్య అనసూయ పలువురిపై బహటంగానే ఆరోపణలు వ్యక్తం చేయడం గమనారం. హత్యకు గురైన ప్రదేశాన్ని క్లూస్ టీం తో పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. సంఘటన స్థలాన్ని గురువారం ఉదయం మహబూబ్నగర్ ఎస్పీ జానకి పరిశీలించారు. మృతుడు భార్య అనసూయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తిరుపాజి వెల్లడించారు. సమగ్ర విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఆయన పేర్కొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### టీపీఆర్ పీఏ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ టి.సీతారాం

**చేర్యాల సెప్టెంబర్ 19 (జనంసాక్షి):**

విశ్రాంత ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీపీఆర్ పీఏ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ టి.సీతారాం డిమాండ్ చేశారు. గురువారం చేర్యాల మండల కేంద్రంలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ బేజాడి బాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సీతారాం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ..రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, కుటుంబ పెన్షనర్లకు కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్యం అందించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డిఎలను ప్రకటించి ఏకకాలంలో బకాయిలను చెల్లించాలని, 40శాతం ఫిట్మెంట్‌తో పీఆర్సిని ప్రకటించాలని, ఈ కుబేర్లో పెండింగ్లో ఉన్న ఏరియర్స్ ను సత్వరమే చెల్లించాలని, ఈపీఎస్, కోల్ మైన్ పెన్షనర్లకు మినిమం పెన్షన్ 9వేల రూపాయలు చెల్లించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టిపిఆర్ పీఏ పెన్షనర్ జేఏసీలో అగ్రగామిగా ఉందని, 70 సంవత్సరాల నుండి వచ్చే అడిషనల్ క్వాంటం పెన్షన్ సాధించుటలో సంఘం ముఖ్య భూమిక పోషించిందని, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం పాటుపడుతున్నదని పెన్షనర్లు అందరూ తమ సంఘంలో చేరాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చేర్యాల డివిజన్ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా మంతెన అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కరెడ్ల రాజిరెడ్డి, కోశాధికారి పుట్ట యాదయ్య, ఉపాధ్యక్షులు జి.పాండురంగం, బి.అంజనీదేవి, పి మహేంద్రం, కార్యదర్శులు బి.రామ్మూర్తి రాపెల్లి సుదర్శనం, వి.రాంబ్రహ్మం, కార్యవర్గ సభ్యులు జి.అశోక్, కొడిపల్లి పుష్పలత, తదితరులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కొడిపల్లి ప్రశాంత్ కుమార్ ఆహ్వానితులుగా పాల్గొన్నారు.

# వచ్చే నెలలో రేషన్ కార్డులు ఇస్తాం: కెఎల్ఆర్

- **బ్రోకర్లను నమ్మొద్దు - పారదర్శకంగా కార్డులు జారీ**
- **కేబినెట్ సబ్ కమిటీ విధివిధానాలు త్వరలో వెల్లడి**
- **అర్హులైన 15 లక్షల మందికి కొత్త ఆహార భద్రత కార్డులు**

**మహేశ్వరం, సెప్టెంబర్ 19 (జనంసాక్షి)**



తెలంగాణ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి చెప్పారు. పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో క్యాబినెట్ సబ్ కమిటీ ఆహార భద్రత కార్డుల జారీపై విధివిధానాలు ప్రభుత్వానికి అందించగానే వచ్చే అక్టోబర్ నెలలోనే దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. ఆన్ లైన్, అఫ్ లైన్ దరఖాస్తులు మా తుక్కుగూడ కార్యాలయంలో కూడా అందుబాటులో ఉంచుతామని కేఎల్ఆర్ తెలిపారు. దాదాపు రాష్ట్రవ్యాప్తంగా 15 లక్షల కొత్త కార్డులు మంజూరు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ కసరత్తు చేస్తుందన్నారు. రేషన్ సరుకులపై ఎంత భారమైనా... పేదోడికి అండగా ఉండేందుకు ప్రజాపాలన కొనసాగుతోందన్నారు కిచ్చెన్నగారు. లబ్ధిదారులు బ్రోకర్లకు డబ్బులు ఇచ్చి మోస పోవద్దన్నారు లక్ష్మారెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా అర్హులైన పేదలందరికీ కార్డులు జారీ చేస్తుందని కేఎల్ఆర్ తెలిపారు.

# తప్పులు లేని ఓటర్ జాబితాను రూపొందించాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 19 (జనం సాక్షి)**
ఎన్నికల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు తప్పులు లేని పక్క ఓటరు జాబితా రూపొందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్ నందు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్‌తో కలిసి రెవెన్యూ అధికారులతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణలో ఇంటింటి సర్వే కీలకమని, ఇంటింటి సర్వేను బూత్ లెవల్ అధికారుల ద్వారా నిర్విరామంగా చేపట్టాలని సూచించారు. ఈ సర్వేలో కొత్త ఓటర్ల నమోదు, ఫోటో మార్పులు, చిరునామా సవరణలు, ఇతర సవరణలు పకడ్బందీగా చేయాలని, తప్పులేమి లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆరోగ్యవంతమైన ఓటరు జాబితా రూపొందించేందుకు ప్రతీ తహసీల్దారు తమ పరిధిలోని బూత్ లెవల్ అధికారుల పనితీరును క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ప్రతి ఓటరు జాబితా సవరణ సక్రమంగా పూర్తి కావాలని ఆదేశించారు. ఈక్వీ రేషియోను పెంచే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి బూత్ పరిధిలో ఉన్న ఓటర్లకు బూత్ లెవల్ అధికారుల పేర్లు, వారి కాంటాక్ట్ వివరాలు తెలియజేసేలా విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఫారం 6 నుండి 8 వరకు నిర్ణీత సమయంలో పూర్తిగా పూర్తవ్వాలని, ఫారం-8 ద్వారా మరణించిన వ్యక్తుల వివరాలు సేకరించి ఒకటికి రెండుసార్లు పరిశీలించుకుని హెూటల్ జాబితా నుండి వారి పేర్లను తొలగించాలని సూచించారు. ఈ ప్రక్రియను నిర్దిష్టమైన సమయపరిమితిలో పూర్తి చేయాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా ఉండాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత కోసం రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతివారం సమావేశాలు నిర్వహించాలని, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో డ్రాఫ్ట్ ఫోటో జాబితా విడుదలకు చేయాలని సూచించారు. రాజకీయ పార్టీలు ఓటరు జాబితా రూపకల్పనకు తమ బూత్ లెవెల్ ఏజెంట్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అన్ని మండలాల్లో స్వీప్ ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులకు ఓటరుగా నమోదు చేయించాలన్నారు. ఈ సందర్భంగా బిఎల్ఓ లు నిర్వహిస్తున్న రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింగరావు, శ్రీనివాస రావు, ఆర్‌డిఓ రామ్ చందర్, ఎన్నికల విభాగం సూపరిడెంట్ నరేష్, అన్ని మండలాల తహసీల్దార్లు, బిఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ పోలీస్..మీ పోలీస్

## ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి



మెదక్ బ్యూరో, సెప్టెంబర్ 19 (జనం సాక్షి):
ఈనెల 7వ తేదీన ప్రారంభమైన గణేష్ నవరాత్రి ఉత్సవాలు జిల్లాలో ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వివిధ శాఖలు అయన విద్యుత్, మున్సిపల్, రెవిన్యూ శాఖలను సమన్వయం చేసుకుంటూ సమిష్టి కృషితో నిమజ్జనాన్ని ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ డీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. గడిచిన 12 రోజులుగా జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ అధికారులు, క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది కృషి వల్లనే గణేష్ ఉత్సవాలను విజయవంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకున్నామని, దీనికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- మంత్రి జూపల్లీ కృష్ణారావు
- అట్టహాసంగా మహబూబ్ నగర్ నూతన మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం
- మహబూబ్ నగర్ మార్కెట్ చైర్ పర్సన్‌గా బెక్కరి అనిత, వైస్ చైర్మన్‌గా విజయ్ కుమార్



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
మహబూబ్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం గురువారం అట్టహాసంగా జరిగింది. స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో బెక్కెరి అనిత చైర్ పర్సన్ గా, వైస్ చైర్మన్ గా విజయ్ కుమార్ తో పాటు కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రుణమాఫీతో రైతాంగాన్ని రుణ విముక్తి చేశారని, ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలతో పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రజాపాలనతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఈ కమిటీలో ముఖ్యమంత్రి అన్ని వర్గాల వారికి సముచిత ప్రాధాన్యత కల్పించారని తెలిపారు. రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం ఎప్పటికప్పుడు కృషి చేయాలని మంత్రి పాలక మండలికి సూచించారు. అనంతరం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నదని, నూతన వ్యవసాయ మార్కెట్ పాలకమండలి భాగస్వాములు కావాలని కోరారు . గత పది ఏళ్లుగా రైతులలో చిరునవ్వు చూడలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన రైతు రుణమాఫీ వల్ల రాష్ట్ర రైతుల ముఖాల్లో ఆనందం కనిపిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదనన్ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, టిపిసిసి ప్రదాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ పి వెంకటేష్, మారే పల్లి సురేందర్ రెడ్డి, బుద్దారం సుధాకర్ రెడ్డి, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, ఎస్సి సెల్ చైర్మన్ సాయి బాబా, రాములు యాదవ్ పాల్గొని వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ తరఫున మంత్రికి ఎమ్మెల్యేలను సన్మానించారు.

# వ్యక్తిగత పరిశుబ్రతతోనే ఆరోగ్యం

## మెదక్ మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ సాగర్



**మెదక్ బ్యూరో, సెప్టెంబర్ 19 (జనం సాక్షి):**
మెదక్ మున్సిపల్ పట్టణంలో స్వచ్ఛత హి సేవా 2024 కార్యక్రమంలో భాగంగా కేజీవీబీ పాఠశాలలో విద్యార్థులకు గురువారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగ విద్యార్థులతో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయడంతో పాటు విద్యార్థులతో శ్రమదానం చేయించారు. మున్సిపల్ కమీషనర్ జానకిరామ్ సాగర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, పరిశుభ్రత కోసం ప్రతి వారానికి రెండు గంటల పాటు శ్రమదానం చేయాలని, తడి చెత్త మరియు పొడి చెత్త వేరు చేసి ప్రతి వార్డులోకి వచ్చే మున్సిపల్ స్వచ్ఛ వాహనానికి అందించాలని తెలిపారు. స్వచ్ఛతపై ప్రచారాన్ని నిర్వహించాలని, మెదక్ పట్టణాన్ని స్వచ్ఛతలో ముందు ఉంచాలని, పరిశుభ్రత కోసం పట్టణ ప్రజలందరూ స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగస్వాములై పట్టణాన్ని స్వచ్ఛ మెదక్‌గా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున్, హెల్త్ అసిస్టెంట్ మహేష్, మున్సిపల్ అధికారులు వార్డు ఆఫీసర్ దవులయ్య, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ వెంకటేష్, శానిటరీ జవాన్ శేఖర్, మున్సిపల్ సిబ్బంది కేజీబీవీ స్కూల్ టీచర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత హి సేవలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలి..!

## పురపాలక సంఘ చైర్పర్సన్ ఆకుల రజిత వెంకన్న

**హుస్నాబాద్ (జనంసాక్షి):**
స్వచ్ఛత హి సేవలో విద్యార్థిని, విద్యార్థులు భాగస్వామ్యం కావాలని పురపాలక సంఘ చైర్పర్సన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలో స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా పురపాలక సంఘ చైర్పర్సన్ ఆకుల రజిత వెంకన్న ముఖ్య అతిథిగా హాజరై ప్రభుత్వ బాల బాలికల పాఠశాలలో స్వచ్ఛత ప్రతిజ్ఞ, మానవహారం, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ విద్యార్థులతో కలిసి స్వచ్ఛత ప్రతిజ్ఞతో పాటు విద్యార్థులు ఎస్‌హెచ్‌ఎస్ ఆకారంతో పాటు మానవహారం పాల్గొన్నారు. చైర్ పర్సన్ మాట్లాడుతూ విద్యార్థులందరూ మీ తల్లిదండ్రులను ఇంటి వద్ద తడి చెత్త పొడి చెత్త మరియు హానికరమైన చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించేలా ప్రోత్సహించాలని, పట్టణాన్ని స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దడానికి విద్యార్థినీ విద్యార్థులు తమ వంతు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మల్లికార్జున్ గౌడ్, వైస్ చైర్ పర్సన్ అనిత, వార్డు కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, స్కూల్ ప్రిన్సిపల్ వెంకటయ్య, వాసు దేవ రెడ్డి,మునిసిపల్ అధికారులు బాల ఏళ్లం, శంకర్, రవికుమార్, బసిల్ ఫౌండేషన్ సభ్యులు ఉదయ్, నవీన్ ప్రోగ్రాం, వార్డు ఆఫీసర్ శారద, మెప్మా ఆర్పీలు, స్కూల్ విద్యార్థులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఓటరు జాబితాను ప్రక్షాళన చేయండి..!

**న్యాల్ కల్, సెప్టెంబర్ 19, (జనం సాక్షి) :**
ఓటరు జాబితాలో నెలకొన్న వివిధ వివిధ రకాల సమస్యలను వెంటనే ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని, ఓటరు జాబితాలో నెలకొన్న అనేక తప్పిదాలతో ప్రతి ఎన్నికల్లో అటు అధికారులు ఇటు ప్రజా ప్రతినిధులు మరోవైపు ఓటర్లు తరచుగా ఇబ్బందులు పడాల్సి వస్తుందని మండలంలోని వివిధ పార్టీలకు చెందిన అధ్యక్షులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు స్పష్టం చేశారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాజశేఖర్ పర్యవేక్షణలో "ఓటరు జాబితా అభ్యంతరాలపై" ప్రత్యేకంగా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశానికి హాజరైన పలువురు పార్టీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు సమావేశంలో విన్నవిస్తూ.. మరణించిన, వివాహమైన, రెండు చోట్ల ఓటరు కలిగి ఉన్న వారిని గుర్తించి వెంటనే అట్టి వారిపై ఎన్నికల నిబంధనల మేరకు నోటీసులు ఇచ్చి అనంతరం ఓటర్ జాబితాలోంచి తొలగించాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీఓ సురేష్ కుమార్, ఆయా పార్టీలకు చెందిన అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఓంకార్, ముఖ్య పార్టీ శ్రేణులు సిద్ధి లింగయ్య స్వామి, తిరుపతి రెడ్డి, రాజేష్, శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్ యాదవ్, కిసాన్ పాటిల్, జనార్దన్ రెడ్డి, శాంత కుమార్ పాటిల్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు

- ఇది అనుకోకుండా జరిగిన ఘటన
- మల్టీజోన్ -2 ఐజి. సత్యనారాయణ




**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
నారాయణపేట జిల్లాలో గణేష్ ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబి పండుగల ర్యాలీలు జిల్లాలో ప్రశాంతంగా ముగిసిశాయని మల్టీ జోన్ ఐ జి.వి సత్యనారాయణ అన్నారు.గురువారం నారాయణపేట లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ నారాయణపేట జిల్లా కేంద్రంలో గణేష్ నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా ముగిసిన అనంతరం మిలాద్ ఉన్-నబి ర్యాలీ సందర్భంగా గురువారం సాయంత్రం 9:30 గంటల ప్రాంతంలో జెండాలు కట్టడంలో జరిగిన వివాదంలో రెండు వర్గాలు ఘర్షణ పడి రాళ్లు విసరడం వంటివి జరగగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్, పోలీస్ అధికారులు సిబ్బంది తక్షణమే అక్కడికి చేరుకొని అల్లరి మూకలను చెదరగొట్టారనీ తెలిపారు.ప్రస్తుతం జిల్లా కేంద్రంలో అంత ప్రశాంతంగా ఉందని ఇరువురు మత పెద్దలతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని మత పెద్దలకు తెలపడం జరిగిందనీ అన్నారు.ఉదయం ఉమ్మడి జిల్లాల నుండి వచ్చిన పోలీస్ అధికారులు సిబ్బందితో జిల్లా కేంద్రంలో ప్రజల భద్రతపై భరోసా కల్పించడానికి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా భారీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం మిలాద్ ఉన్ నబి ర్యాలికి పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసి పోలీసు ఉన్నత అధికారుల పర్యవేక్షణలో ప్రశాంతంగా ముగిసిందని తెలిపారు.జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన వారిని సీసీ కెమెరాల ద్వారా 20 మందికిపైగా గుర్తించడం జరిగిందని అట్టి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చట్టాన్ని ఎవరు ఉల్లంగించరాదని ఐజి తెలిపారు. రాష్ట్ర డిజిపి లాండ్ ఆర్డర్ అడిషనల్ డీజీ నిరంతరం పర్యవేక్షణలో జిల్లాలో ఎలాంటి ఘటనలకు తావు లేకుండా త్వరగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలు మిలాద్-ఉన్-నబి ర్యాలీ ప్రశాంతంగా ముగిసినందున అందుకు సహకరించిన ప్రజలకు, వివిధ మతాల మత పెద్దల ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ జోన్-7 డిఐజి ఎల్ ఎస్ చౌహన్ ఐపిఎస్, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్, నాగర్ కర్నూల్ ఎస్పీ గైక్వాడ్ వైభవ్, అదనపు డైరెక్టర్ ఎన్ వెంకటేశ్వర్లు, డిఎస్పీ ఎన్ లింగయ్య, ఇతర జిల్లాల నుండి వచ్చిన పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# మాజీ మంత్రి లక్ష్మారెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రులు

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం ఆవంచ గ్రామంలో మాజీ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతారెడ్డి ఏకాదశ దినకర్మ కార్యక్రమానికి మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, మర్రి జనార్దన్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కుబేదుల్లా కొత్వాల్, రాష్ట్ర అధికార ప్రతినిధి జహీర్ అత్తర్, మొహమ్మద్ అవేజ్, బిఆర్ఎస్ జిల్లా, మండల, గ్రామస్థాయి నాయకులు లక్ష్మారెడ్డి అభిమానులులు హాజరై శ్వేతా రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ మంత్రి లక్ష్మారెడ్డినీ వారి కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు.

# అసైన్డ్ ల్యాండ్స్‌కు నో లోన్స్..!

- పంట రుణాలకు నోచుకోని పేద రైతాంగం
- ఆందోళనలో లావుని పట్టాదారులు
- పట్టించుకోని పాలక వర్గాలు



**వనపర్తి,సెప్టెంబర్19(జనంసాక్షి):**
ప్రభుత్వాలు మారినా పేదల బతుకుల్లో మార్పు రావడం లేదు. ఏ రాయి అయితేనేమి తల పగుల గొట్టుకోడానికి అన్న చందంగా నిరు పేదల స్థితిగతులు. ఎన్నికలప్పుడు పార్టీలు ప్రకటించే తాయిలాలకు ప్రజలు మోసపోవడం పరిపాటిగా మారింది .తమవి రైతు పక్షపాతి పార్టీలని చెప్పుకోవడం తప్పా అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి ఆర్థిక చేయూతనిచ్చి ఆదుకుందామనే ఆలోచన పాలకులకు పట్టడం లేదు. లావుని పట్టాలున్న రైతులకు పంట రుణాలు ఇవ్వడానికి బ్యాంకర్లు అంగీకరించక పోవడంతో పేద రైతులు తీవ్ర మానసిక వ్యధకు గురయ్యే పరిస్థితులు దాపురించాయి.

### రాష్ట్రంలో 40 లక్షల అసైన్డ్ రైతులు

భూముల్లేని పేదలు, వ్యవసాయ, కూలీలకు గత ప్రభుత్వాలు 7 ఎకరాల వరకు అసైన్ మెంట్ ల్యాండ్స్ అలాట్ చేశాయి . ప్రభుత్వ లెక్కల ప్రకారం సుమారు 40 లక్షల మంది రైతులకు 24 లక్షలకు పైగా భూములను లావుని పట్టాలిచ్చారు .సంబంధిత రైతులు ఆయా భూములను దున్నుకుంటున్నారు .పట్టా భూములున్న రైతుల మాదిరిగానే, వీరికి కూడా పంట పెట్టుబడులు అవసరం అవుతాయి. అంతేకాకుండా లావుని పట్టాదారులంతా సన్న చిన్న కారులైనందున,వారి కుటుంబాలన్నీ సొంతంగా వ్యవసాయం చేసుకుంటూ ఆరుగాలం శ్రమిస్తారు .నేల తల్లిని నమ్ముకొని బతకు బండ్లను లాగుతున్న సామాన్య రైతులకు పంట రుణాలివ్వడానికి బ్యాంకర్లు నిరాకరిస్తున్నారు. వాణిజ్య బ్యాంకులే కాకుండా వ్యవసాయ సహకార సంఘాలు కూడా క్రాప్ లోన్స్ ఇచ్చేది లేదని కరాఖండిగా చెపుతున్నారు.

### లావుని రైతులంతా ధరణి పోర్టల్ బాధితులే

ఏసీ రూముల్లో కూర్చొని ప్రభుత్వాధినేతలు, ఉన్నతాధికారులు తీసుకునే నిర్ణయాలు ప్రజల పాలిట శాపంగా మారుతోంది. పేద రైతులకు పంట రుణాలు అందకపోవడం అందులో భాగమే అంటున్నారు పలు రైతు సంఘాల నాయకులు. కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చామనే ధరణి పోర్టల్ లావుని పట్టా రైతులకు కష్టాల్లోకి నెట్టింది. అసైన్డ్ ల్యాండ్స్ ను నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల బ్యాంకుల లోన్స్ కు నోచుకోవడం లేదు. గతంలో లావుని పట్టా భూములను మార్టిగేజ్ చేయించుకొని వ్యవసాయ రంగానికి బ్యాంకర్లు అప్పులు ఇచ్చే వాళ్ళు. దీంతో రైతులు లాంగ్ టర్మ్ (ఎల్టీ) కింద బోర్లు, బావులు, కరెంటు మోటార్లకు,మిడ్ టర్మ్ (ఎంటీ) కింద పాడి పరిశ్రమ, కోళ్ళ పెంపకం, తదితర వ్యవసాయ అనుబంధ వనరుల ఏర్పాటుకు లోన్లు ఇస్తే ప్రభుత్వాలు సబ్సిడీలను కూడా సమకూర్చేవి. షార్ట్ టర్మ్ కింద పంట రుణాలు ఇచ్చి, సకాలంలో తిరిగి చెల్లించిన రైతులకు ఆయా ఆర్థిక సంస్థలు రిబేట్ కూడా ఇచ్చేవి. ఆ మేరకు గతంలో రుణాలను తీసుకున్న లావుని పట్టా రైతులు కూడా ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న రుణ మాఫీని పొందు తుండడం గమనార్హం.

### కొత్త రుణాలివ్వని బ్యాంకర్లు

గతంలో లావుని రైతులు తీసుకున్న రుణాలకు ప్రభుత్వం అందించిన మాఫీ సొమ్మును వారి ఖాతాల్లో జమ చేసుకున్నారు. కాని కొత్తగా అవే భూములపై రుణాలను ఇవ్వడానికి బ్యాంకులు ముందుకు రావడం లేదు ఒక వేళ రుణాలు ఇవ్వాలంటే భూములను బ్యాంకుల పేర్ల మీద మార్టిగేజి (తనఖా) చేయాల్సి ఉంటుందని అంటున్నారు. అందుకు రైతులు సిద్ధమైనప్పటికీ ధరణి ఫోర్టల్ లో లావుని పట్టాలు నిషేధిత జాబితాలో ఉన్నందున మార్టిగేజి చేయడానికి నిబంధనలు ఒప్పుకోవని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు తిరస్కరిస్తున్నారు. దీంతో అసైన్ మెంటు భూముల రైతుల పరిస్థితి అగమ్య గోచరంగానే ఉందనడంలో సందేహం లేదు. అయితే రాష్ట్ర ప్రభుత్వం లావుని పట్టా భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించడానికి ప్రత్యేక దృష్టి సారించాలని రైతులు రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.

### భూములు మార్టిగేజ్ చెస్తేనే రుణాలు

#### డీసీసీబీ చైర్మెన్ ఎం. విష్ణువర్ధన్ రెడ్డి

భూముల ప్రామాణికంగా ఇచ్చే రుణాలన్నింటికి మార్టిగేజ్ చేయించడం తప్పని సరి. దీర్ఘ కాలిక రుణాలే కాకుండా క్రాప్ లోన్స్ ఇవ్వాలన్నా రిజిస్ట్రేషన్ ఆఫీసుల్లో ఆయా భూములపై రుణాలిచ్చే ఆర్థిక సంస్థల పేర్ల మీద తాకట్టు ప్రక్రియ చేస్తారు. ప్రస్తుతం లావుని భూములు ధరణి పోర్టల్‌లో నిషేధిత జాబితాలో ఉన్నందున పంట రుణాలను ఇవ్వలేక పోతున్నం. అయితే సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించడానికి కృషి చేస్తా,.

# చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

## ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్ సెప్టెంబర్ 18 (జనంసాక్షి)**
చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. ఈనెల 14 ,15 తేదీలలో సైకలింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిజామాబాద్ సైకిలింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ కేంద్రంలో జరిగిన కే లో ఇండియా సౌత్ జోన్ మహిళల రోడ్డు స్పీడ్ పది కిలోమీటర్ల సైక్లింగ్ పోటీలలో మక్తల్ కేంద్రంలోని లిటిల్ ఏంజెల్స్ పాఠశాల విద్యార్థిని బి. అనిత అసమాన క్రీడా నైపుణ్యతను, క్రీడా ప్రతిభను చాటి సబ్ జూనియర్ బాలికల విభాగంలో మూడో స్థానం పొందింది. ఆరు రాష్ట్రాల నుండి 300 మందిబాలికలు పాల్గొన్నారు. సైకిలింగ్ పోటీలలో లక్షల విలువైన సైకిళ్లతో పాల్గొన్న బాలికలకు దీటుగా బి. అనిత ఆర్డినరీ సైకిల్‌తో పాల్గొని, పోటీపడి సబ్ జూనియర్ బాలికల విభాగంలో మూడో స్థానం పొంది, నిజామాబాద్ సైకిలింగ్ అసోసియేషన్ నిర్వహణ కార్యదర్శి రమేష్ శ్రీనాథ్ ద్వారా మెమోటోను అందుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ మై బోలి, పీఈటి బి. దామోదర్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. కేలో ఇండియా సౌత్ జోన్ సైకిలింగ్ పోటీలలో మూడో స్థానం పొందిన బి అనితను జిల్లా సైకిల్ అసోసియేషన్ చైర్మన్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మున్సిపాలిటీ చైర్మన్ పావని మల్లికార్జున్ స్టేడియం గ్రౌండ్లో ఘనంగా సన్మానించి అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుమూల గ్రామానికి చెందిన అతి పేద కుటుంబంలో జన్మించిన బి. అనిత తల్లిదండ్రులు కిష్టయ్య లక్ష్మి కూలి పని చేస్తూ ప్రైవేట్ పాఠశాల లిటిల్ ఏంజెల్స్ స్కూల్లో చదివిస్తున్నారు. బి. అనితకు పి ఈ టి బి. దామోదర్, నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ద్వారా సైకిల్ పోటీలకు పంపడం ద్వారా దామోదర్ ను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అభినందించారు. లిటిల్ ఏంజెల్స్ పాఠశాల చైర్మన్ జగదీష్, ప్రిన్సిపాల్ మై బోలి మాట్లాడుతూ మా పాఠశాలకు నూతనంగా వచ్చిన పిఈటి దామోదర్ విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యతను గమనించి క్రీడల్లో మెరుగైన శిక్షణ ఇవ్వడం మూలంగా మా విద్యార్థులు రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణిస్తున్నారన్నారు. బి .అనితను తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. మల్లారెడ్డి ,ప్రధాన కార్యదర్శి బి. విజయకాంతరావు, నిర్వహణ కార్యదర్శి దత్తాత్రేయ, జిల్లా ప్రధాన కార్యదర్శి విశ్రాంత పిఈటి బి.గోపాలం అభినందించారు.



ప్రపంచ జనాభా పెరుగుతూ ఉండటం విద్యుత్ శక్తి కోసం డిమాండ్ పెరగడం వలన అభివృద్ధి అనేది ఆందోళనగా మారింది. ప్రపంచం మొత్తం పెట్రో గ్యాస్ లపై ఆధారపడటం వలన పర్యావరణ క్షీణత, వాతావరణ మార్పులు, సహజ వనరుల క్షీణతకు దారితీసింది. దీనికి సమాధానంగా భవిష్యత్తును నిర్ధారించడానికి రేనీవబుల్ ఎనర్జీ (పునరుత్పాదక శక్తి) ఒక పరిష్కారంగా ఉద్భవించింది. సౌర, పవన, జలశక్తి, బయోమాస్ వంటి పునరుత్పాదక ఇంధన వనరులు సాంప్రదాయ విద్యుత్ శక్తీ ఉత్పత్తి కి పరిశుభ్రమైన ప్రత్యామ్నాయాన్ని అందిస్తాయి.

# ప్రపంచానికి భవిష్యత్ ఆశాజ్యోతి..

# సౌరవెలుగులు

ప్రపంచ జనాభా పెరుగుతూ ఉండటం విద్యుత్ శక్తి కోసం డిమాండ్ పెరగడం వలన అభివృద్ధి అనేది ఆందోళనగా మారింది. ప్రపంచం మొత్తం పెట్రో గ్యాస్ లపై ఆధారపడటం వలన పర్యావరణ క్షీణత, వాతావరణ మార్పులు, సహజ వనరుల క్షీణతకు దారితీసింది. దీనికి సమాధానంగా భవిష్యత్తును నిర్ధారించడానికి రేనీవబుల్ ఎనర్జీ (పునరుత్పాదక శక్తి) ఒక పరిష్కారంగా ఉద్భవించింది. సౌర, పవన, జలశక్తి, బయోమాస్ వంటి పునరుత్పాదక ఇంధన వనరులు సాంప్రదాయ విద్యుత్ శక్తీ ఉత్పత్తి కి పరిశుభ్రమైన ప్రత్యామ్నాయాన్ని అందిస్తాయి. పునరుత్పాదక శక్తి వైపు మారడానికి ప్రధాన కారణాలలో ఒకటి దాని పర్యావరణ ప్రయోజనాలు. బొగ్గు, చమురు మరియు సహజ వాయువు వంటి శిలాజ ఇంధనాలు మండినప్పుడు పెద్ద మొత్తంలో కార్బన్ డయాక్సైడ్ మరియు ఇతర గ్రీన్ హౌస్ వాయువులను వాతావరణంలోకి విడుదల చేస్తాయి. ఈ ఉద్గారాలు గ్లోబల్ వార్మింగ్‌కు దోహదపడతాయి, ఫలితంగా ఉష్ణోగ్రతలు పెరగడం, ధ్రువ మంచు గడ్డలు కరుగడం మరియు విపరీతమైన వాతావరణ మార్పులు ఏర్పడతాయి. కానీ పునరుత్పాదక ఇంధన వనరులు మాత్రం గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను తక్కువగా ఉత్పత్తి చేస్తాయి. సోలార్ ప్యానెల్లు మరియు విండ్ టర్బైన్లు హానికరమైన కాలుష్య కారకాలను విడుదల చేయకుండా విద్యుత్తును ఉత్పత్తి చేస్తాయి. అదనంగా పునరుత్పాదక శక్తి గాలి మరియు నీటి కాలుష్యాన్ని తగ్గిస్తుంది. శిలాజ ఇంధనాలను సౌర, పవన శక్తి వంటి శుభ్రమైన ప్రత్యామ్నాయాలతో భర్తీ చేయడం ద్వారా గాలి, నీటి నాణ్యతను మెరుగుపరచవచ్చు, జీవవైవిధ్యాన్ని రక్షించవచ్చు.పర్యావరణ ప్రయోజనాలకు మించి పునరుత్పాదక శక్తి గణనీయమైన ఆర్థిక అవకాశాలను అందిస్తుంది.సోలార్ ప్యానెల్ తయారీ, విండ్ టర్బైన్ నిర్వహణ ఉద్యోగాలు ఎక్కువగా అందుబాటులోకి వస్తున్నాయి.ఎక్కువ దేశాలు క్లీన్ ఎనర్జీలో పెట్టుబడులు పెట్టడంతో వృద్ధి చెందుతూనే ఉంది.రెన్యూవబుల్ ఎనర్జీ కి సవాళ్లుదీని వలన అనేక ప్రయోజనాలు ఉన్నప్పటికీ సవాళ్లు కూడా వున్నాయి. సోలార్ ప్యానెల్లు మరియు విండ్ టర్బైన్‌ల వంటి సాంకేతికతలకు ధరలు పడిపోయినప్పటికీ ప్రారంభ పెట్టుబడి కొన్ని ప్రాంతాలకు ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఇప్పటికీ ఎక్కువే. అనేక దేశాలలో గ్రిడ్‌లు, విద్యుత్ వ్యవస్థలను అప్‌గ్రేడ్ చేయడంలో గణనీయమైన పెట్టుబడులు అవసరం. కొన్ని పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల పర్యావరణ సామాజిక ప్రభావాల గురించి కూడా ఆందోళనలు ఉన్నాయి.రేనీవబుల్ ఎనర్జీ లో కీలకం సోలార్ ఎనర్జీసౌరశక్తి నేడు ప్రపంచంలో మంచి పునరుత్పాదక ఇంధన వనరులలో ఒకటి. ఈ విద్యుత్తు సూర్యుని రేడియేషన్ నుండి ఉద్భవిస్తుంది. వాతావరణ మార్పు మరియు పర్యావరణ క్షీణత గురించి ఆందోళనలు పెరుగుతున్నందున, కార్బన్ ఉద్గారాలను తగ్గించేటప్పుడు ప్రపంచంలో పెరుగుతున్న ఇంధన అవసరాలను తీర్చడానికి సౌరశక్తి ఒక మంచి పరిష్కారాన్ని అందిస్తుంది. సౌర శక్తి రెండు రకాల టెక్నాలజీలను ఉపయోగించి వినియోగించబడుతుంది: ఫోటోవోల్టాయిక్ వ్యవస్థలు మరియు సౌర ఉష్ణ వ్యవస్థలు. ఫోటోవోల్టాయిక్ సిస్టమ్స్ సూర్యరశ్మిని నేరుగా విద్యుత్తుగా మార్చడానికి సోలార్ ప్యానెల్లను ఉపయోగిస్తాయి. సోలార్ ప్యానెల్లు సిలికాన్ వంటి సెమికండక్టర్లను కలిగి ఉన్న సెల్స్ తో తయారు చేయబడ్డాయి. సూర్యరశ్మి ఈ కణాలను తాకినప్పుడు, అది ఎలక్ట్రాన్లను ఉత్తేజపరుస్తుంది, విద్యుత్ ప్రవాహాన్ని సృష్టిస్తుంది. ఉత్పత్తి చేయబడిన విద్యుత్‌ను వెంటనే ఉపయోగించుకోవచ్చు లేదా తరువాత ఉపయోగం కోసం బ్యాటరీలలో నిల్వ చేయవచ్చు. సౌర ఉష్ణ వ్యవస్థలు సూర్యరశ్మిని కేంద్రీకరించడానికి అద్దాలు లేదా లెన్స్‌లను ఉపయోగిస్తాయి, విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి ఉపయోగించే వేడిని ఉత్పత్తి చేస్తాయి. సోలార్ థర్మల్ పవర్ ప్లాంట్లు నీటిని మరిగించడానికి మరియు ఆవిరిని సృష్టించడానికి ఈ వేడిని ఉపయోగిస్తాయి, ఇది విద్యుత్ జనరేటర్లకు అనుసంధానించబడిన టర్బైన్‌లను నడుపుతుంది. గత దశాబ్దంలో సౌరశక్తి ఖర్చు గణనీయంగా పడిపోయింది. టెక్నాలజీ అడ్వాన్స్మెంట్, ప్రభుత్వ ప్రోత్సాహకాల కారణంగా సోలార్ ప్యానెల్లు మరింత సరసమైనవిగా మారాయి. ప్రపంచంలోని అనేక ప్రాంతాలలో సౌరశక్తి ఇప్పుడు చౌకగా ఉంది. కానీ సౌర విద్యుత్ ఉత్పత్తి సూర్యకాంతిపై ఆధారపడి ఉంటుంది, అంటే ఇది రాత్రిపూట అందుబాటులో ఉండదు మరియు మేఘావృతమైన లేదా వర్షపు పరిస్థితులలో తక్కువ ప్రభావవంతంగా ఉంటుంది. సోలార్ ప్యానెల్‌ల ధర తగ్గినప్పటికీ, ఇన్‌స్టాలేషన్‌కు అవసరమైన ముందస్తు పెట్టుబడి ఇప్పటికీ కొంతమంది వ్యక్తులు మరియు వ్యాపారాలకు అవరోధంగా ఉంటుంది. అయితే, ప్రభుత్వ రాయితీలు, పన్ను ప్రోత్సాహకాలు మరియు ఫైనాన్సింగ్ వలన సౌరశక్తిని మరింత అందుబాటులోకి తెస్తున్నాయి. ప్రపంచం మొత్తం తక్కువ-కార్బన్ ఆర్థిక వ్యవస్థ వైపు మళ్లుతున్నందున, సౌరశక్తి భవిష్యత్తు ఉజ్వలంగా కనిపిస్తుంది. రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ లో కొనసాగుతున్న పెట్టుబడులు సోలార్ ప్యానెల్ సామర్థ్యం, నిల్వ స్మార్ట్ గ్రిడ్ టెక్నాలజీ లు నడిపిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలు తమ వాతావరణ లక్ష్యాలను సాధించడంలో సౌరశక్తి యొక్క ప్రాముఖ్యతను గుర్తిస్తున్నాయి. రాయితీలు, ఫీడ్-ఇన్ టారిఫ్‌లు మరియు పునరుత్పాదక ఇంధన ఆదేశాలతో సహా సౌర విద్యుత్‌ను స్వీకరించడాన్ని ప్రోత్సహించే విధానాలను చాలా మంది అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమాలు వాతావరణ మార్పుల ప్రభావాలను తగ్గించడంలో సహాయపడతాయి. ప్రపంచంలోని పర్యావరణ సవాళ్లకు సౌరశక్తి అత్యంత ఆశాజనకమైన పరిష్కారాలలో ఒకటి. సోలార్ టెక్నాలజీలో పెట్టుబడి పెట్టడం ద్వారా, దేశాలు శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించవచ్చు, వాతావరణ మార్పులను ఎదుర్కోవచ్చు, ఉద్యోగాలను సృష్టించవచ్చు మరియు ఇంధన భద్రతను పెంచవచ్చు. ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన స్కీంప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన అనేది నివాస గృహాలలో సౌరశక్తి వినియోగాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వ చొరవే ఈ స్కీం ముఖ్య ఉదేశ్యంసోలార్ పవర్ పాలసీని ప్రారంభించిన మొట్టమొదటి భారతీయ రాష్ట్రం ఇది మరియు చరంకా సోలార్ పార్క్‌కు నిలయం, ఇది ప్రారంభించబడినప్పుడు ఆసియాలోనే అతిపెద్దది. తమిళనాడులో భారతదేశంలో అత్యధిక పవన శక్తి సామర్థ్యాన్ని కలిగి ఉంది, బలమైన తీరప్రాంత గాలుల నుండి రాష్ట్రం ప్రయోజనం పొందుతుంది మరియు ఇది ప్రపంచంలోని అతిపెద్ద సముద్రతీర పవన క్షేత్రాలలో ఒకటైన ముప్పందల్ విండ్ ఫామ్ వంటి దేశంలోని అతిపెద్ద పవన క్షేత్రాలకు నిలయంగా ఉంది.ఉత్తరాఖండ్ జలవిద్యుత్ ఉత్పత్తికి గొప్ప సామర్థ్యాన్ని కలిగి ఉంది వ్యవసాయ రాష్ట్రంగా, పంజాబ్ బయోమాస్ ఎనర్జీకి గణనీయమైన సామర్థ్యాన్ని కలిగి ఉంది. బయోమాస్ పవర్ ప్లాంట్లలో వరి పొట్టు ,గోధుమ గడ్డి వంటి వ్యవసాయ అవశేషాలను ఉపయోగించడం ద్వారా విద్యుత్తును ఉత్పత్తి చేస్తుంది.బయోమాస్ ఎనర్జీ ఉత్పత్తిలో, వ్యవసాయ వ్యర్థాలు మరియు ఇతర సేంద్రియ పదార్థాలను విద్యుత్ ఉత్పత్తికి విని యోగించడంలో మహారాష్ట్ర అగ్రగామిగా ఉంది.



ఇట్లు
ఇమ్మడి సంధ్య సతీష్,కోదాడ

# గడువులోగా ఇంటింటి సర్వే

**త్వరితగతిన పూర్తి చేయాలి • అబ్దుల్ హమీద్ సూచన • కలెక్టర్‌తో కలిసి సమీక్ష**



**బోధన్(జనంసాక్షి):** ఎస్ఎస్ఆర్-2025 లో భాగంగా ఓటరు జాబితా సవరణ కోసం కొనసాగుతున్న ఇంటింటి సర్వేను పక్కాగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) కార్యాలయం నుండి పరిశీలకులుగా విచ్చేసిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అబ్దుల్ హమీద్ సూచించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి గురువారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, నియోజకవర్గ కేంద్రాల తహశీల్దార్లు, ఎన్నికల విభాగం సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో కొనసాగుతున్న ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణ, ఇంటింటి సర్వే, పోలింగ్ స్టేషన్ల నిర్వహణ ఏర్పాట్లు, స్వీప్ కార్యకలాపాలు, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, దాఖలైన దరఖాస్తుల పరిశీలన తదితర అంశాలలో నియోజకవర్గాల వారీగా ప్రగతిని సమీక్షిస్తూ, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ నెల 26 నాటితో గడువు ముగియనున్న దృష్ట్యా ఇంటింటి సర్వేను వేగవంతం చేయాలని, 100 శాతం సర్వే పూర్తయ్యేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని అన్నారు. ఇప్పటికే సర్వే పూర్తి చేసిన బీఎల్ఓలను అవసరం ఉన్న చోట ఇతర పోలింగ్ కేంద్రాలలో సర్వే కోసం సర్దుబాటు చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికి తిరుగుతూ జాబితాను సరిచేయాలని, మరణించిన వారి పేర్లు తొలగించాలని, పేర్లు, చిరునామాలు వంటివి ఏవైనా మార్పులు ఉంటే, పక్కాగా నిర్ధారణ చేసుకుని బీఎల్ఓ యాప్ ద్వారా మార్చాలని సూచించారు. ఆన్లైన్లో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలన జరిపి, ఐ.టీ టూల్స్ ద్వారా సరి చేయాలన్నారు. డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేసే సమయానికే ఓటరు సవరణ జాబితా సమగ్రంగా రూపొందించబడితే, తదుపరి అభ్యంతరాలకు అంతగా ఆస్కారం ఉండదని అన్నారు. . అనంతరం జిల్లాలోని వివిధ పోలింగ్ కేంద్రాల పరిధిలో కొనసాగుతున్న ఇంటింటి ఓటరు జాబితా సవరణ తీరును పరిశీలకులు హమీద్ క్షేత్రస్థాయిలో పరిశీలించి, బీఎల్ఓలు, సూపర్వైజర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, బోధన్, బాన్సువాడ సబ్ కలెక్టర్లు వికాస్ మహతి, కిరణ్మయి, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, రాజాగౌడ్, సహాయ ఈఆర్ఓలు,

## సీఎంఆర్ బకాయిలు వెంటనే చెల్లించాలి

**27లోగా రైస్ మిల్లర్ లు నగదు లేదా బియ్యం రూపంలో చెల్లించాలి**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19 (జనవరి సాక్షి)** డిఫాల్ట్ అయిన రైస్ మిల్లర్లు ఈనెల 27వ లోగా నగదు లేదా బియ్యం రూపంలో చెల్లించాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మిల్లర్లను ఆదేశించారు. కామారెడ్డి కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో గురువారం 2021-22,2022-23 ఖరీఫ్ డిఫాల్ట్ రైస్ మిల్లర్లతో సీఎంఆర్ పెండింగ్ బకాయిలపై సమావేశం నిర్వహించారు. డిఫాల్ట్ అయిన రైస్ మిల్లర్లు చెల్లించకపోతే ఈనెల 27తర్వాత వడ్డీతో నగదు చెల్లించడానికి అనుమతించబడుతారని చెప్పారు. బకాయిలు చెల్లించడంలో విఫలమైతే వారిపై ఆర్ఆర్ చట్టం ప్రయోగిస్తామని డిఫాల్ట్ మిల్లర్స్ ను అదనపు కలెక్టర్ హెచ్చరించారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున బాబు,మిల్లుల యజమానులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య తీర్చిన మున్సిపల్ చైర్ పర్సన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ షబ్బీర్ అలీ సూచన మేరకు గురువారం కామారెడ్డి పట్టణంలోని 9,వ వార్డు లో నూతనంగా మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి బోర్ వేయించి నీటిని ప్రారంభించారు,కామారెడ్డి పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ సూచన మేరకు లింగాపూర్ 9వ, వార్డులో నీటి సమస్య ఉందని కౌన్సిలర్ చైర్ పర్సన్ దృష్టికి తీసుకురావడం వల్ల వెంటనే స్పందించి బోర్ వేయించడం జరిగింది దీంతో తాగు నీటి సమస్య తీరిందని స్థానిక ప్రజలు మున్సిపల్ చైర్ పర్సన్ అభినందించారు. మున్సిపల్ చైర్మన్ కొబ్బరి కాయ కొట్టి బోర్ ప్రారంభించడం జరిగింది.అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ.చెట్లు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణాన్ని కాపాడిన వారిమౌతామన్నారు. సీజనల్ వ్యాధులు వ్యాపిస్తుందున ప్రతి ఒక్కరు ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రతను పాటించాలని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. లోని,వార్డు కౌన్సిలర్, పడిగే సుగుణ, పాత శివ కృష్ణమూర్తి, కాలనీవాసులు పాల్గొన్నారు.



## నెలాఖరువరలకు సీఎంఆర్ ఇవ్వాలి

**అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్.**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):**సెప్టెంబర్ చివరిలోగా సీఎంఆర్ ఇవ్వాలని రైస్ మిల్లుల యజమానులను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు.గురువారం వేములవాడలోని పలు రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైస్ మిల్లులో బియ్యం నాణ్యతను అయన పరిశీలించారు. ఆయా రైస్ మిల్లులకు ధాన్యం ఎంత కేటాయిం చారు. ఇప్పటి వరకు సీఎంఆర్ ఎంత ఇచ్చారో వారిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఉన్న 103 రైస్ మిల్లులలో తమకు ఇచ్చిన లక్ష్యాన్ని గడువు లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా ఖరీఫ్ సీజన్ 2023-24 సంవత్సరంలో ప్యాడి 2,715 మెటర్ టన్నులు కాగా వీటికి 1,34,861లో బియ్యం రైస్ మిల్ ఇవ్వాల్సి ఉండగా,ఇప్పటివరకు 89 వేల 608 మెట్రిక్ టన్నుల బియ్యం అందజేశారన్నారు. జిల్లా పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి,డీటీ పాల్గొన్నారు.





## పకడ్బందీగా ఓటరు జాబితా

**మరణించిన,డూప్లికేట్ ఓటర్లను తొలగించాలి:ఆర్డిఓ రాజేశ్వర్**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** రానున్న ఎన్నికల్లో భాగంగా మరణించిన డూప్లికేట్ ఓటర్లను తొలగించాలని గురువారము పలు రాజకీయ పార్టీలనాయకుల, నియోజకవర్గ పరిధిలోని తహసిల్దార్ల సమావేశంలో ఆర్డిఓ రాజేశ్వర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ అసెంబ్లీ నియోజకవర్గంకి సంబంధించిన ఓటర్ల జాబితా 2025 లో భాగంగా బూత్ స్థాయి అధికారులచే ఇంటింటి సర్వే ప్రారంభం అయిందని, దీనిలో భాగంగా 98.3 శాతం సర్వే పూర్తి అయిందన్నారు. సర్వేలో వచ్చిన ఫాం 6, 7, 8 ల వివరాలపై వారితో చర్చించినట్లు తెలిపారు. ఓటర్ జాబితాలో మరణించిన ఓటర్ల, డూప్లికేట్ ఓటర్లను తొలగింపు గురించి ఆయా మండలాల తాసిల్దార్లకు వివరించారు. పోలింగ్ కేంద్రాల లోకేషన్ల మార్పిడి కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించమన్నారు. ప్రతి వారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమా వేశం నిర్వహించటం జరుగుతుందన్నారు.ఈ సమావేశములో రాజకీయ పార్టీల ప్రతినిధులు రాము,నిత్యానం దరావు, హనుమండ్లు,రామస్వామి గౌడ్,వెంకటేశం, మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి, నియోజకవర్గం లోని అన్ని మండలాల తహసీల్దార్లు, ఎలక్షన్ నాయబ్ తాసిల్దార్ శ్రావణ్ పాల్గొన్నారు.

# ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

**భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు**



**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి) :** మహ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా నగరంలో మిలాద్ ఉన్ నబీ వేడుకలను గురువారం రోజు ముస్లింలు ఘనంగా నిర్వహించారు. ఉదయం బొంబాయి స్కూల్లో ఆసారే ముబారక్ దర్శనం అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం జరిగింది. హుస్సేనీపుర బొంబాయి స్కూల్ నుంచి ఉదయం 10 గంటలకు మొదలై నాకా చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా, డి ఎఫ్ఓ చౌరస్తా, గీతా భవన్ చౌరస్తా బస్టాండ్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురు నుంచి తెలంగాణ అమర వీరుల స్థూపం మీదుగా రాజీవ్ చౌక్ కరీ ముల్లాషా దర్గా వద్ద సాయంత్రం ముగిసింది. మర్కజి మిలాద్ కమిటీ అధ్యక్షుడు ఫరీదా బాబా, ప్రధాన కార్యదర్శి గులాం రబ్బాని ఖాద్రి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ర్యాలీని ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం హిందూ ముస్లింల ఐక్యతను చాటుతూ గంగా జమున తెహజీబ్ను కాపాడటంలో ఎప్పుడూ ముందుంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు ఉంటాయని చెప్పారు. మహమ్మద్ ప్రవక్త జీవితం యావత్తు మానవాళికి ఆదర్శమని ఆ మహనీయుడు చూపిన బాటలో నడిచి ప్రతి ఒక్కరూ జీవితాన్ని పునీతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నాయకులు సమద్ నవాబ్, మేరాజ్, ఆమెర్, శహేంశ, కరీంఖాన్, బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ అక్బర్ హుస్సేన్, షేఖ్ యూసుఫ్, జమీలోద్దీన్, నవాజ్, అస్మద్ అలీ బేగ్, సుప్రీం జావిద్ అఫ్జల్, రజాక్, అబ్బాస్ షమీ, అజర్, అలీబాబా, పాల్గొన్నారు. వేడుకల సందర్భంగా నగరంలో ముస్లింలు ర్యాలీ తీయగా సీపీ అభిషేక్ మహంతి ర్యాలీ పరిశీలించారు. నగర ఏసీబీ నరేంద్ర ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందో బస్తు ఏర్పాటు చేశారు. పోలీసు ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించారు. ఈ సంవత్సరం ర్యాలీలో డీజేలు, బైక్ ర్యాలీలు లేకపోవడం, వీటిని నియంత్రించిన నిర్వాహకులైన మర్కజీ మిలాద్ కమిటీ కరీంనగర్ బాధ్యులను, కృషి చేసి, ప్రత్యేక చొరవ తీసుకోవడం పట్ల పోలీసులు అభినందించారు.

## వరద బాధితులకు సింగరేణి భారీ సాయం

కార్మిక సంఘాల నాయకులు, అధికారుల సంఘం నాయకులు ఏఐటీయూసీ నేత వాసిరెడ్డి సీతారామయ్య, ఐఎన్ టియుసి నేత జనక్ ప్రసాద్, తదితరులు అందజేశారు. వరద తెలంగాణ ప్రజల కోసం రాష్ట్రం ప్రభుత్వం తీసుకుంటున్న సహాయ చర్యలకు తోడ్పాటుగా ఈ వితరణ ప్రకటించామని, గతంలో కూడా పలు ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు విరాళాలు అందజేశామని వారు పేర్కొన్నారు. సింగరేణి ఉద్యోగులు, అధికారులు తమ ఒకరోజు బేసిక్ వేతనాన్ని వరద బాధితుల కోసం విరాళంగా అందజేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తమ అభినందనలు తెలిపారు.

## రాహుల్ వదిలిన బాణాన్ని నేను..

కేటీఆర్ అంటున్నారని, ఇక భారాస అధికారంలోకి రావడం కలేనని ఎద్దేవా చేశారు. గత పదేళ్ల పాలనలో తెలంగాణ తల్లి ఎందుకు గుర్తు రాలేదని నిలదీశారు. బడుగు బలహీన వర్గాల మద్దతుతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్న ఆయన.. వారందర్నీ గుండెల్లో పెట్టుకొని వారి కలలను నిజం చేస్తూ ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. కులాలను పక్కన పెట్టి, బీసలంతా ఐక్యంగా ముందుకు కదలాలని పిలుపునిచ్చారు.

## ఎన్నికల కమిషనర్‌గా కుముదిని

జులైలో పదవీ విరమణ పొందారు. రాణి కుముదిని రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రెండ్రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేసింది. గురువారం మాసబ్‌ట్యాంక్‌లోని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయంలో ఎస్ఈసీగా ఆమె బాధ్యతలు చేపట్టారు. మూడేళ్లపాటు రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా కొనసాగనున్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం

- **పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంపై శ్రద్ధచూపాలి**
- **జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 19 (జనంసాక్షి)** :ఊరును శుభ్రంగా ఉంచే పారిశుద్ధ్య కార్మికులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం రోజు మానకొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పలువురు పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య కార్డులు, బీమా పత్రాలు, విధుల నిర్వహణకు అవసరమైన రక్షణ సామగ్రి అందజేశారు. సఫాయి మిత్ర సురక్ష కింద కార్మికులకు వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని సుమారు 1300 మంది పంచాయతీ, మున్సిపల్ కార్మికులకు ఆరోగ్య కార్డులు అందిస్తామని ఒక్కో కార్మికుడికి పంచాయతీ, మున్సిపల్ తరపున రూ.440 చెల్లించి ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన, జీవన జ్యోత కింద రూ.2 లక్షల వరకు ప్రమాద, సహజ మరణాలకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పనులకు వచ్చేటప్పుడు ఆరోగ్య కార్డులు వెంట తెచ్చుకోవాలని కార్మికులకు సూచించారు. విధులు ముగించుకున్న తర్వాత తప్పనిసరిగా స్నానం చేసి ఇళ్లకు వెళ్లాలన్నారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ... రాష్ట్రంలోనే తొలిసారిగా కరీంనగర్ జిల్లాలోని పారిశుద్ధ్య కార్మికులకు బీమా సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. పదేళ్ల కిందట ఫ్రాన్స్ దేశంలో తడి, పొడి చెత్తను వేరుగా సేకరించడం చూశానన్నారు.మిగతా జిల్లాల కంటే కరీంనగర్ లో పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు. డీఎంహెచ్ఓ సుజాత మాట్లాడుతూ... పారిశుద్ధ్య కార్మికులు నెలకోసారి అన్ని వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. డీఆర్డీవో శ్రీధర్ మాట్లాడుతూ కార్మికులకు జిల్లా వ్యాప్తంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. అంతకుముందు ఆవరణలో పలు మొక్కలు నాటారు. పీహెచ్‌సీ వైద్యాధికారి సౌమ్య, అధికారులు పాల్గొన్నారు.

# ప్రాధాన్యత రంగాలకు రుణాలు మంజూరు చేయాలి..

## జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్






**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూలై (20) జనంసాక్షి:** నిర్దేశించిన ప్రాధాన్యత రంగాలకు రుణాలు మంజూరు చేసే విధంగా బ్యాంకర్లు చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ జితేష్ పటేల్ అన్నారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐ డి ఓ సి మినీ సమావేశ మందిరంలో వివిధ బ్యాంకులకు చెందిన అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగ అభివృద్ధికి రుణాలు ఎంతో ముఖ్యమని చెప్పారు. తద్వారా రైతులు ఆధునిక వ్యవసాయ పరికరాలు కొనుగోలు, వినియోగంతో అధిక ఉత్పత్తిని సాధించడానికి అవకాశం ఉంటుందని వివరించారు. అంతర్జాల సేవలు అందుబాటు లేని కారణంగా ప్రజలు పౌర సేవలతోపాటు మారుమూల గ్రామాలలో బ్యాంకింగ్ సేవలు పొందడానికి ఆటంకం కలుగుతుందని పేర్కొన్నారు. బిఎస్ఎన్ఎల్, జియో, ఎయిర్టెల్ సంస్థల అధికారులతో సమావేశం నిర్వహించి కార్యచరణ రూపొందించాలని సూచించారు. ప్రధానమంత్రి జన్ ధన్ యోజన పథకంలో బ్యాంకులు ఖాతాలు ప్రారంభించడానికి అన్ని బ్యాంకులకు లక్ష్యాలు నిర్దేశించాలని ఆదేశించారు. ఐ టి డి ఏ ద్వారా పెండింగ్ లో ఉన్న యూనిట్లపై మంజూరుకు చర్యలు చేపట్టడంతో పాటు నివేదికలు అందజేయాలని స్పష్టం చేశారు మత్స్యకారులకు రుణాలు మంజూరు చేయాలని, మండల స్థాయి వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించి రుణాలు మంజూరు చేయించాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మండలం చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో గిరిజన రైతులు బ్యాంకు రుణం ద్వారా మూడు కోట్ల వ్యయంతో కోల్డ్ స్టోరేజ్ స్థాపించుకున్నారని వీరిని ఆదర్శంగా తీసుకుని జిల్లాలోని రైతులు బ్యాంకు రుణాల సహాయంతో మరిన్ని కోల్డ్ స్టోరేజ్ లు నిర్మించుకోవాలని సూచించారు. జిల్లాలోని 23 రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హైదరాబాదు నుండి ప్రతి మంగళవారం వ్యవసాయ అధికారులు మరియు శాస్త్రవేత్తలు రైతులకు సలహాలు సూచనలు ఇస్తున్నారని,ఆ సందర్భంలోఅన్ని బ్యాంకులు రుణమేళాలు, రెన్యువల్సు నిర్వహించాలని,రైతులకు నూతన వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రైతులు వ్యవసాయానికి ఈ ఆధునిక కాలంలో కూడా ఎద్దులను వాడుతున్నారని, వాటి ఖరీదుతో మినీ ట్రాక్టర్స్, వాడుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించి రుణాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పశుసంవర్ధక శాఖ అధికారి పురందరేశ్వర్, ఎస్సీఈడీ కార్పొరేషన్ సంజీవరావు, ఆర్బిఐ నుంచి పృధ్వి, చీఫ్ మేనేజర్ లోన్స్ శ్రీ నివాస్, ఏపీ ఏపీజీవీబీ ఆర్ ఎం, ఎం ఉదయ్, ఐటీడీఏ ఎస్ ఓ వివిఎన్ భాస్కరరావు, అన్ని బ్యాంకుల కంట్రోలర్లు పాల్గొన్నారు.







# జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**పెన్ పహాడ్, సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :** పెన్ పహాడ్ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్. గురువారం తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలో జరుగుతున్న ఇంటింటి సర్వే గురించి ఇన్చార్జి తహసీల్దార్ లాలూ నాయక్ ను అడిగి తెలుసుకున్నారు. ఓటరు జాబితాలో సవరణ,మరణించిన వారి పేర్ల తొలగింపు, మార్పులు చేర్పుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఇప్పటివరకు 166 మంది మరణించిన వారి ని గుర్తించామని, పంచాయతీ సెక్రెటరీలు ఇచ్చిన రిపోర్టు ఆధారంగా మరణించిన వారి ఓట్లను తొలగించామని తెలిపారు, ధరణి పెండింగ్ దరఖాస్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది వివరాలు, అడిగారు డ్యూటీలో సమయపాలన పాటించాలని సూచించారు, హాజరు పట్టికను పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమం లో ఏ ఆర్ ఐ అజీజున్నిస్సా, అధికారులు కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.




# పిల్లలకు విద్యతోపాటు, విలువలను నేర్పించాలి

- **జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**

**నల్గొండటౌన్, సెప్టెంబర్ 19(జనంసాక్షి)** నల్గొండ జిల్లా కేంద్రంలోని డివిఎం ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో నిర్వహించిన ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు విద్యాబుద్ధులు ఇవ్వాలని ఆస్తులు కాదని, దానిని పరిపూర్తి చేసేది ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. ప్రభుత్వ రంగంలో అనేక సమస్యలు ఉంటాయని వాటిని పరిష్కరించు కుంటూ ఉన్న వనరులతో మంచి విద్యను అందించేందుకు ఉపాధ్యా యులు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులు తరాన్ని తయారు చేసే వారని, ఏ ఉద్యోగంలో లేనంత సంతృప్తి ఉపాధ్యాయ వృత్తిలో ఉంటుందని, అందువల్ల కష్టపడి పనిచేసి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాలన్నారు. అన్ని పాఠశాలల్లో 100% ఫలితాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు కష్టపడే మనస్తత్వాన్ని ప్రాథమిక పాఠశాల దశ నుండే నేర్పించాలని, సమయాన్ని వృథా చేసుకోకుండా సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. అయితే ఇటీవల కాలంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడం బాధాకరమని, ఈ పరిస్థితులలో మార్పు రావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షలు పూర్తి కట్టుదిట్టంగా నిర్వహిస్తా మని ఆ విధంగా విద్యార్థులను తయారు చేయాలని తెలిపారు. ప్రత్యేకించి ప్రధానోపాధ్యాయులు బాగా పని చేస్తే ఉపాధ్యా యులు కష్టపడి పని చేస్తారని, అందరూ బాగా పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. ప్రైవేట్ రంగంలో ఉద్యోగి పని చేయకపోతే అతడు మాత్రమే నష్టపోతాడని ,అదే ప్రభుత్వ ఉద్యోగి పని చేయకపోతే ప్రజలు నష్టపోతారని అన్నారు. ప్రజలకు లబ్ధి కలిగేలా పనిచేయాల్సిన బాధ్యత ప్రభుత్వ ఉద్యోగుల పై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**ఆర్థికంగా ఎదిగేందుకు స్వయం సహాయక సంఘాలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

- మార్కెట్ లో డిమాండ్ ఉన్న వ్యాపారాలను ప్రారంభించాలి
- మండల సమైక్య భవనంలో వెంటనే అదనపు టాయిలెట్ నిర్మాణానికి చర్యలు
- ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందే దిశగా కృషి
- జీవన జ్యోతి మండల సమాఖ్య 18వ వార్షిక సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**కూసుమంచి సెప్టెంబర్ 19 ( జనంసాక్షి ) :** ఆర్థికంగా ఎదిగేందుకు స్వయం సహాయక సంఘాలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలనిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కూసుమంచి మండల ఎంపీడీవో కార్యాలయం వద్ద మండల సమైఖ్య భవనంలో నిర్వహించిన జీవన జ్యోతి మండల సమాఖ్య 18 వ వార్షిక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మహిళా సంఘాల యొక్క ప్రాముఖ్యత, మహిళా సంఘాలు పాటించాల్సిన పంచ సూత్రాలు, తదితర అంశాలను వివరించారు. మహిళా సంఘాలు బ్యాంకుల ద్వారా అందే రుణాలతో వ్యాపారాలు చేసి లాభాలు పొందాలని, దీని వల్ల మహిళలు ఆర్థికంగా స్వాలంభన సాధిస్తారని అన్నారు. మార్కెట్ లో ప్రస్తుతం డిమాండ్ ఉండి పెట్టుబడి పెడితే నడిచే, మంచి లాభాలు వచ్చే వ్యాపారాలను మహిళా సంఘాలు ఎన్నుకోవాలని, లాభదాయక వ్యాపారాలపై చర్చించుకునేందుకు మహిళా సంఘాలు రెగ్యులర్ గా సమావేశాలు నిర్వహించు కోవాలని అన్నారు. మనం ప్రారంభించే వ్యాపార యూనిట్ మన దగ్గర లాభాలతో నడుస్తుందో లేదో ముందస్తుగా పరిశీలించుకోవాలని, అలాగే అందుబాటులో ఉన్న వనరులకు కొంత తోడ్పాటు అందిస్తే వచ్చే లాభాలను సైతం పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ప్రైవేట్ కంటే ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు వస్తున్నాయని, మంచి నైపుణ్యం, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్నారని, ప్రస్తుతం ఉన్న లోపాలను సైతం సవరించే దిశగా చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చదివించాలని కలెక్టర్ కోరారు. అంతకుముందు కలెక్టర్, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద కూసుమంచి మండలం జుజ్జులరావుపేట గ్రామంలో బిఎస్ఆర్ నాటుకోళ్ల ఫామ్, గట్టు సింగారం లో మిల్క్ డెయిరీ లకు ప్రారంభోత్సవం చేశారు. యూనిట్ ప్రారంభానికి కారణం, అనుభవం, యూనిట్ లో ఖర్చు, శ్రమ, ఎంత ఆదాయం వస్తున్నది, మార్కెటింగ్ తదితర విషయాలన్నీ అడిగి తెలుసుకున్నారు. జుజ్జుల్ రావుపేట లోని నాటు కోళ్ళ ఫారం ప్రొప్రయిటర్ రాణి, నాటుకోళ్ల ఫారం తో పాటు, డెయిరీ, రొయ్యల చెరువు, ఆర్గానిక్ పద్ధతిలో వరి సాగు వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాటు కోడి పిల్లలు ఎక్కడి నుండి తెస్తున్నది, వ్యాధి నియంత్రణ కోసం చర్యలు, దాణా, అగుతున్న మొత్తం ఖర్చు, మార్కెటింగ్ ఎక్కడ చేస్తున్నది, ఎంతమేర ఆదాయం పొందుతున్నది వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాటు కోళ్ళ పెంపకం, రొయ్యల చెరువు, డెయిరీ యూనిట్లు, ఆర్గానిక్ వరి వ్యవసాయం ఒక దానికి ఒకటి సంబంధం ఉన్న యూనిట్లు చేపట్టడంపై కలెక్టర్ అభినందించారు. జిల్లాలో 10 మంది ఆసక్తి గల, ఖచ్చితంగా యూనిట్లు నెలకొల్పే వారిని గుర్తించి, అవగాహన, స్ఫూర్తి కోసం రాణి వద్దకు పంపే ప్రణాళిక చేయాలని డిఆర్డీవో ని కలెక్టర్ ఆదేశించారు. యూనిట్ల ఇన్సూరెన్స్ ప్రక్రియ కు చర్యలు తీసుకోవాలని, ప్రకృతి విపత్తులు, ప్రమాదాల వల్ల నష్టం కలిగితే, ఇన్సూరెన్స్ తో ఊరట లభిస్తుందని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, కూసుమంచి ఎంపిడిఓ వేణుగోపాల్ రెడ్డి, తహసీల్దార్ సురేష్, అధికారులు, డిఆర్డీఏ సిబ్బంది, మహిళా సమైక్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన గండి పడిన పనులను వెంటనే పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్



**హుజూర్ నగర్, సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :** ముత్యాల బ్రాంచ్ కెనాల్ కు పడిన గండ్ల పనులను యుద్ధ ప్రాతిపదికన వెంటనే పూర్తిచేయాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం హుజూర్ నగర్ మండలంలోని బూరుగడ్డలో గండిపడిన నల్లచెరువును, కరక్కాయల గూడెంలో పూర్తయిన గండి పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో కాలువ గండి పనులను పూర్తి చేసినందుకు అధికారులను ఈ ఈ సత్యనారాయణను అభినందించారు. ముత్యాల బ్రాంచ్ కెనాల్ మిగిలిన గండ్ల పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ స్వప్న, ఎఈ మానస పాల్గొన్నారు.



# జిల్లాలోని అన్ని కేజీబీవీలు, మోడల్ పాఠశాలలో విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలను పూర్తిచేయాలి

## జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

**నల్గొండటౌన్, సెప్టెంబర్ 19(జనంసాక్షి)** జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పోషణ అభియాన్ పై మహిళా శిశు సంక్షేమ శాఖ అంగన్వాడీ సూపర్వైజర్లు, సిడిపిఓలు, అంగన్ వాడి టీచర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సిడిపిఓలు, వైద్యా ధికారులు ఆర్ బి ఎస్ కే కింద అన్ని కేజీబీవీలు, మోడల్ పాఠశాలల్లో విద్యార్థు లకు స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించాలని అన్నారు. అలాగే అంగన్వాడి టీచర్లు పౌష్టి కాహార లోపంతో ఉన్న పిల్లలు, వయసు కు తగ్గ బరువు లేమితో బాధపడుతున్న పిల్లలను గుర్తించాలని ,అనంతరం వారికి సరైన పౌష్టికాహారం అందించేందుకు ప్రణాళిక రూపొందించాలని ,ఈ విషయంలో తల్లిదండ్రులకు సైతం అవ గాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి తో పాటు, దేవరకొండ, మిర్యాలగూడ ,నాగార్జునసాగర్ ప్రభుత్వా సుపత్రులలో 24 గంటలు ప్రసవాలు జరిగే విధంగా ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పించడం జరిగిందని, అందువలన అంగన్వాడీ టీచర్లు ఈ విషయంలో వైద్య ఆరోగ్యశాఖకు పూర్తి సహకారం అందించాలని అన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు డెలివరీలు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రి లోనే కాన్పులు అయ్యేలా చూడాలని, దీనివల్ల ఆపరేషన్లు జరిగే సంఖ్య తగ్గుతుందని తెలిపారు. అలాగే మహిళ గర్భం దాల్చిన తర్వాత తక్షణమే రిజి స్ట్రేషన్ చేయించడం, ప్రతినెలా క్రమం తప్పకుండా ఏఎన్ సి పరిశీలన, మందు లు వినియోగం తదితర వాటన్నింటిపై నిర్లక్ష్యం లేకుండా డెలివరీ అయ్యే వరకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే చిన్న పిల్లలకు వ్యాక్సినేషన్ తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. ప్రాథమిక పూర్వ విద్యను అంగన్వాడి కేంద్రాల ద్వారా తప్పనిసరిగా ఇవ్వాలని, ఇందుకుగాను అంగన్వాడీ కేంద్రాలు పద్ధతి ప్రకారం పని చేయాలని అన్నారు. అంగన్వాడీ టీచర్లు ప్రత్యేకించి పని విభజనను చేసుకోవాలని, ప్రభుత్వం నిర్దేశించిన సమయం ప్రకారం కేంద్రాలు పని చేయాలని,ఉదయం 9 నుండి సా యంత్రం 4:00 గంటల వరకు నూటికి నూరు శాతం కేంగంటలను నడపాలని, అంగన్వాడి కేంద్రంలో చేరిన పిల్లల హాజరు తప్పనిసరిగా 90% ఉండాలని, ప్రభుత్వం అనుమతించిన ఆమోదించిన సిలబస్ ను తప్పకుండా పిల్లలకు బోధించాలని ,నెలవారీగా చేసే కార్యక్రమాలపై షెడ్యూల్ ను రూపొందించాలని, అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఇచ్చే సేవలను సరైన విధంగా లబ్ధిదారులకు అందించే విధంగా చూడాలని, రికార్డులను సవ్యంగా నిర్వహించాలని అన్నారు. ఇకపై గ్రామపంచాయతీ తనిఖీ సందర్భంగా అంగన్వాడి కేంద్రాలను సైతం తనిఖీ చేస్తామని చెప్పారు. మరుగుదొడ్లు లేని 240 అంగన్వాడి కేంద్రాలలో రానున్న 15 రోజుల్లో నిర్మించాలని డిపిఓ ను ఆదేశించారు. అనంతరం అంగన్వాడి టీచర్లు నిర్వహించే బి ఎల్ ఓ విధులు, తదిత అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, జిల్లా సంక్షేమ అధికారి సక్కుబాయి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ ఇన్చార్జి అధికారి రాజ్ కుమార్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రమేష్, డిపి ఓ మురళి, మెప్మా పీడీ కరుణాకర్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# కోర్టు తీర్పును గౌరవిస్తున్నాం పై కోర్టుకు అప్పీలుకు వెళ్తున్నాం



**నల్గొండటౌన్, సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** పై కోర్టు తీర్పు వచ్చేవరకు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని కూల్చొద్దు, అంతవరకు ప్రభుత్వ,ప్రజా అవసరాలకు ఉపయోగించుకోండి. నల్గొండ లోని ఏ పార్టీ కార్యాలయానికి అనుమతులు లేవు పక్షపాతం వద్దు. ఈ విషయంలో అన్ని పార్టీలు కలిసి రావాలి. మంత్రి కోమటిరెడ్డి మాటలకు, మోసపోవద్దు అధికారులకు హితవు. వీటి కాలనీ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో మాజీ జెడ్పి చైర్మన్ బండ నరేందర్ రెడ్డి మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్ నిరంజన్ వలి, చీర పంకజ్ యాదవ్.. మాట్లాడుతూ నిబంధనల మేరకు నాటి మంత్రివర్గ ఆమోదంతో ఆగ్రో సంస్థకు చెందిన, ఎకరం భూమి, తాము ప్రభుత్వ నిబంధనల మేరకు డబ్బులు చెల్లించి తీసుకొని అందులో పార్టీ కార్యాలయాన్ని నిర్మాణం చేశామని అందులో గత మూడు సంవత్సరాలుగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మా పార్టీపై కక్షపూని అనేక సమావేశాలలో పార్టీ కార్యాలయాన్ని కులగొట్టాలని అధికారులను ఆదేశించిన విషయం మీ అందరికి తెలిసిందే అన్నారు. అప్పటి కమిషనర్ మేము అన్ని మున్సిపాలిటీ కార్యాలయం నిర్మాణం అనుమతి కోరుతూ దాఖలు చేసినప్పటికీ ఏ పార్టీ కార్యాలయానికి అనుమతులు లేవు అని మమ్ము మభ్యపెట్టి తాత్సర్యం చేశారన్నారు. మున్సిపాలిటీ వారు మాకు నోటీసులు ఇచ్చినప్పుడు తాము ఫైన్ తో డబ్బులు చెల్లిస్తామని నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని కోరినా మంత్రి ఆదేశంతో తిరస్కరించారన్నారు. గత్యంతరం లేని పరిస్థితిలో హైకోర్టును తాము ఆశ్రయించామని కానీ కోర్టు తీర్పు మాకు అనుకూలంగా రాలేదు అన్నారు. కోర్టు తీర్పును ఆసరా చేసుకున్న కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు జడ్జిమెంట్ కాపీ రాకముందే.. జెసిబి లు బుల్డోజర్లతో కార్యాలయాన్ని కులగొట్టాలని చూస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. జడ్జిమెంట్ కాపీ అందిన వెంటనే మేము పై కోర్టు లో అప్పీల్ చేస్తామని అప్పటివరకు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని కూల్చవద్దని అధికారులకు విజ్ఞప్తి చేశారు. అంతవరకు పార్టీ కార్యాలయాన్ని ప్రభుత్వ అవసరాలకు సమావేశాలకు వాడుకోవచ్చని.. పైకోర్టు తీర్పు వచ్చాక నిర్ణయం తీసుకోవచ్చని, జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఏ పార్టీ కార్యాలయానికి కూడా అనుమతులు లేవని మరి అన్ని పార్టీల కార్యాలయాలకు కూడా ఇలాంటి నిబంధనలు వర్తింప చేస్తారా అని మంత్రిని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కూడా కూల్చడాలే తప్ప నిర్మించడాలు లేవని ఓవైపు రాహుల్ గాంధీ బిజెపి బుల్డోజర్ సంస్కృతి పాటిస్తున్నదని విమర్శిస్తుంటే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రం అదే సంస్కృతిని రాష్ట్రంలో పాటింపజేస్తుందన్నారు. తమ హయాంలో ఎన్నడూ కూడా ఇలాంటి పనులు చేయలేదని ఏ పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేయాలని చూడలేదన్నారు. దయచేసి అన్ని రాజకీయ పార్టీలు కూడా ఈ విషయమై స్పందించి, ప్రజాస్వామ్య వ్యవస్థను నిలబెట్టాలని కోరారు. అనంతరం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్, నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్యలు బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ మీడియా సమావేశంలో, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టే మల్లికార్జున్రెడ్డి, నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, తిప్పర్తి, నల్గొండ మండల పార్టీ అధ్యక్షులు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, దేప వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు సింగం రామ్మోహన్, కంచనపల్లి రవీందర్రావు, కౌన్సిలర్ మారగోని గణేష్, జమాల్ ఖాద్రి, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాసరెడ్డి,గున్ రెడ్డి యుగంధర్ రెడ్డి, కందుల లక్ష్మయ్య, బడుపుల శంకర్, ఊట్కూరు సందీప్ రెడ్డి, నారగోని నరసింహ, దొడ్డి రమేష్, మోదుగురాజ వర్ధన్ రెడ్డి, పేర్ల అశోక్, శంషుద్దీన్, బి పంగి కిరణ్ అంబటి ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు

## ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** జిల్లా వ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు, శోభాయాత్ర, గణేష్ నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ఎలాంటి వివాదాలు లేకుండా అధికారుల సూచనల మేరకు గణేష్ నవరాత్రులు, శోభాయాత్ర, నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో జరుపుకున్న ప్రజలకు, భక్తులకు, ఉత్సవ కమిటీలకు, సమన్వయంతో పని చేసిన అధికారులకు, ఏర్పాట్లు చేసిన సిబ్బందికి పోలీస్ శాఖ తరపున ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోలేదని తెలిపారు. ఇదే సంస్కృతిని భవిష్యత్తులో కొనసాగించి భావితరాలకు ఆదర్శంగా ఉండాలని కోరారు. సమన్వయంతో పని చేసిన అధికారులు అందరికీ, బందోబస్తు విధులు నిర్వర్తించిన జిల్లా పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలిపారు.

# ఉద్యోగులకు షాక్ ఇచ్చిన అమెజాన్..



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19 (జనంసాక్షి) : ప్రపంచ వ్యాప్తంగా చాలా కంపెనీలు కరోనా కాలంలో తమ ఉద్యోగులకు వర్క్‌ఫ్రమ్ హోమ్ అందించాయి. కానీ ఇప్పుడు ఆ పరిస్థితులు పూర్తిగా మారిపోవటంతో కంపెనీలు తిరిగి పాత పద్ధతులకు వెళ్లిపోతున్నాయి. ఇదే క్రమంలో అమెజాన్ అమెజాన్ సీఈవో ఆండీ జాస్సీ ఇటీవల అమెజాన్ ఉద్యోగులు కోసం కొన్ని నూతన విధానాలను ప్రకటించారు. సీఈవో ఆండీ జాస్సీ కంపెనీ నిర్వహణ క్రమబద్ధీకరించడానికి, ఉద్యోగులను జనవరి నుంచి ఫుల్ టైం కార్యాలయానికి తిరిగి తీసుకురావడానికి రూపొందించబడిన ఒక ముఖ్యమైన విషయాన్ని వెల్లడించారు. ప్రపంచంలోని అతిపెద్ద ఆన్‌లైన్ రిటైల్ అండ్ క్లౌడ్-కంప్యూటింగ్ కంపెనీల్లో పెద్ద చర్యకు దిగింది. సెప్టెంబర్ 16న కంపెనీ తన ఉద్యోగులకు పంపించిన అంతర్గత మెయిల్ సమాచారం ప్రకారం ఇకపై అమెజాన్ ఉద్యోగులు వారానికి 5 రోజుల పని ప్రదేశానికి హాజరు కావడం తప్పనిసరిచేయబడిందని స్పష్టం చేసింది. ఇది ఉద్యోగుల్లో ఆందోళనలకు గురిచేస్తోంది.

కంపెనీ తీసుకున్న వారానికి 5 రోజులపాటు ఆఫీసులకు రావాలనే నిర్ణయం సంస్థలో కమ్యూనికేషన్, సమర్థతను మెరుగుపరచడంలో సహాయపడుతుందని సీఈవో పేర్కొన్నారు. ఈ క్రమంలో చాలా మంది ఉద్యోగులు సంవత్సరాలుగా వినిపిస్తున్న సవాళ్లను సీఈవో జాస్సీ అంగీకరించారు. రోజువారీ ఉద్యోగల జీవితంలో మితిమీరిన చర్చలు, అనవసరమైన సమావేశాలు, అనేక స్థాయిల ఆమోదం సాధారణమైందని మెమోలో పేర్కొన్నారు. తాము ప్రపంచంలోనే అతిపెద్ద స్టార్టప్ లాగా పనిచేయాలనుకుంటున్నామని జాస్సీ తన సందేశంలో స్పష్టంగా వెల్లడించారు. ఇందుకోసం కంపెనీ తప్పనిసరిగా ఆవిష్కరణ, వేగవంతమైన నిర్ణయం తీసుకోవడం, బలమైన సహకారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పునర్నిర్మాణంలో భాగంగా అమెజాన్‌లోని ప్రతి ప్రధాన విభాగం మార్చి 2025 నాటికి మేనేజర్‌లకు వ్యక్తిగత కంట్రిబ్యూటర్‌ల నిష్పత్తిని 15% పెంచాలి. పురోగతిని మందగించిన రెడ్ టేప్‌ను తగ్గించడం ద్వారా మరింత సమర్థవంతంగా నిర్ణయాలు తీసుకునేలా ఉద్యోగులకు సాధికారత కల్పించడం ఈ సర్దుబాటు లక్ష్యంగా ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే బ్యూరోక్రసీతో పోరాడటానికి అదనపు దశలో, జాస్సీ కొత్త "బ్యూరోక్రసీ టిప్‌లైన్"ని ప్రవేశపెట్టిందని బ్లూమ్‌బెర్గ్ నివేదిక వెల్లడించింది. ఇక్కడ సీఈవో ప్రకటనలో మరో ప్రధాన అంశం అమెజాన్ కొత్తగా తీసుకొస్తున్న రిటర్న్-టు-ఆఫీస్ పాలసీ. ఇది జనవరి 2024 నుంచి వారానికి ఐదు రోజులు కార్యాలయ ఉద్యోగులందరూ వ్యక్తిగతంగా పనికి తిరిగి రావాలని ఆదేశించింది. దీనికి ముందు కంపెనీ కనీసం వారంలో మూడు రోజుల పాటు ఆఫీసులకు రావాలనే హైబ్రిడ్ విధానాన్ని కంపెనీలోని ఉద్యోగులకు అందించిన సంగతి తెలిసిందే.

# విపణి

## కుప్పకూలిన గోల్డ్ రేటు..

- రూ.2,800 పడిపోయిన పసిడి..



ముంబై, సెప్టెంబర్ 19 (జనంసాక్షి) : అంతర్జాతీయ పరిణామాల ప్రభావంతో నేడు దేశీయంగా పసిడి ధరలు మూడో రోజు కూడా తమ పతనాన్ని కొనసాగించాయి. దీపావళి, దసరా వంటి పండుగలకు ఆభరణాలను కొనుగోలు చేయాలనుకుంటున్న అనేక మంది పసిడి ప్రియులు సంతోషంలో మునిగితేలుతున్నారు. అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లను 50 బేసిస్ పాయింట్లను తగ్గిస్తున్నట్లు ప్రకటించిన తర్వాత గోల్డ్ రేట్లు క్షీణించటం తీవ్రమయ్యాయి.

22 క్యారెట్ల పసిడి ధర నిన్నటితో పోల్చితే 100 గ్రాములకు ఏకంగా రూ.2800 పతనాన్ని నమోదు చేశాయి. ఈ క్రమంలో దేశంలోని వివిధ నగరాల్లో తగ్గిన రిటైల్ విక్రయ ధరలను పరిశీలిస్తే.. గ్రాముకు చెన్నైలో రూ.6825, ముంబైలో రూ.6825, దిల్లీలో రూ.6840, కలకత్తాలో రూ.6825, బెంగళూరులో రూ.6825, కేరళలో రూ.6825, పూణేలో రూ.6825, వడోదరలో రూ.6830, జైపూరులో రూ.6840, లక్నోలో రూ.6840, మంగళూరులో రూ.6825, నాశిక్ లో రూ.6828, అయోధ్యలో రూ.6840, నోయిడాలో రూ.6840, బళ్లారిలో రూ.6825, గురుగ్రాములో రూ.6840 వద్ద కొనసాగుతున్నాయి.

ఇదే క్రమంలో 24 క్యారెట్ల గోల్డ్ రేటు నిన్నటితో పోల్చితే 100 గ్రాములకు రూ.2500 తగ్గింపును చూసింది. ఈ క్రమంలో దేశంలోని ప్రముఖ నగరాల్లో తగ్గిన రిటైల్ రేట్లను గమనిస్తే.. గ్రాముకు చెన్నైలో రూ.7445, ముంబైలో రూ.7445, దిల్లీలో రూ.7460, కలకత్తాలో రూ.7445, బెంగళూరులో రూ.7445, కేరళలో రూ.7445, పూణేలో రూ.7445, వడోదరలో రూ.7450, జైపూరులో రూ.7460, లక్నోలో రూ.7460, మంగళూరులో రూ.7445, నాశిక్ లో రూ.7448, అయోధ్యలో రూ.7460, నోయిడాలో రూ.7460, బళ్లారిలో రూ.7445, గురుగ్రాములో రూ.7460గా ఉన్నాయి.

ఏపీ-తెలంగాణలోని నగరాలైన విజయవాడ, గుంటూరు, కాకినాడ, తిరుపతి, నెల్లూరు, అనంతపురం, గుంటూరు, కడప, విశాఖ, హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్, నిజాంబాద్, వరంగల్ నగరాల్లో 22 క్యారెట్ల పసిడి నేటి ధర రూ.6825గా ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.7445 వద్ద కొనసాగుతోంది. అలాగే తాజా వెండి ధరలను తెలుగు రాష్ట్రాల్లో రిటైల్ విక్రయ ధరను పరిశీలిస్తే.. ధర కేజీకి నేడు రూ.96,000 వద్ద విక్రయాలు జరుగుతున్నాయి. ఫెడరల్ రిజర్వ్ సెప్టెంబర్ 18న వడ్డీ రేట్లను తగ్గించింది. ఇది కోవిడ్-19 మహమ్మారి ప్రారంభమైన తర్వాత మొదటి రేటు తగ్గింపు. దీంతో వడ్డీ రేటు రెండు దశాబ్దాల గరిష్ఠ స్థాయి 5.3% నుంచి దాదాపు 4.8%కి తగ్గించబడింది. ఈ క్రమంలో గోల్డ్ స్పాట్ మార్కెట్‌లో బంగారం ధరలు ఔన్సుకు 0.9% పెరిగాయి. దీంతో ఔన్సు బంగారం ధర 2,592.39 డాలర్ల వద్ద ఉండగా.. యూఎస్ గోల్డ్ ఫ్యూచర్స్ 0.2% పెరిగి 2,598.60 డాలర్ల వద్ద ఉన్నాయి.

| నెక్ గుడ్ల ధరలు | ఫామ్‌గేట్ | డజన్ |
|---|---|---|
| హైదరాబాద్ | ₹ 472 | ₹ 56 |
| వరంగల్ | ₹ 472 | ₹56 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**
హైదరాబాద్

| | |
|---|---|
| ₹72,870 (24 క్యారెట్లు) | ₹ 66,800 (22 క్యారెట్లు) |

చెన్నై

| | |
|---|---|
| ₹66,800 (22 క్యారెట్లు) | ₹72,870 (24 క్యారెట్లు) |

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹ 89,500

## టెక్ కంపెనీ రెండోసారి మెగా లేఆఫ్



హైదరాబాద్, సెప్టెంబర్ 19 (జనంసాక్షి) : వాస్తవానికి తాజాగా ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గించటంతో జాబ్ మార్కెట్లు తిరిగి బూమ్ కొనసాగిస్తాయని అందరూ భావిస్తున్నారు. ఐటీ, బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ రంగాల్లో కొత్త నియామకాల జాతర త్వరలో మ్పొదలవుతుందని నిపుణులు సైతం చెబుతున్న వేళ అమెరికాకు చెందిన టెక్ దిగ్గజ సంస్థ 2024లో రెండవసారి తన ఉద్యోగులను భారీ స్థాయిలో తొలగించాలని నిర్ణయించింది. ఇది వ్యాపారంలో దిగ్గజ కంపెనీలు ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లను పరోక్షంగా ప్రతిబింబిస్తోంది. ఇప్పుడు మనం మాట్లాడుకోబోతున్నది అమెరికాకు చెందిన టెక్ దిగ్గజ సంస్థ సిస్కో గురించే. ఇప్పటికే కంపెనీ వేల సంఖ్యలో ఉద్యోగులను తొలగించిన సంగతి తెలిసిందే. వ్యాపార కార్యకలాపాల్లో డిమాండ్ తగ్గుముఖం పట్టడం, ఖర్చులను తగ్గించుకోవాల్సిన అవసరం కారణంగా కంపెనీ ఈ నిర్ణయం తీసుకుందని తెలుస్తోంది. అలాగే కంపెనీ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఏఐ సాంకేతికతలో భారీగా పెట్టుబడులు కూడా పెడుతోంది. ఆగస్టులో కంపెనీ దాదాపు 7% ఉద్యోగాల కోతలను ప్రకటించింది. దీంతో దాదాపు 5,600 మంది ఉద్యోగులు ఉపాధి కోల్పోయారు. ఫిబ్రవరిలో 4,000 మంది ఉద్యోగులను సైతం తొలగించింది.

నెట్‌వర్కింగ్ పరికరాలకు డిమాండ్ పుంజుకోవడంపై సిస్కో ఆశాజనకంగా ఉన్నట్లు సీఈవో చక్ రాబిన్స్ పేర్కొన్నారు. ఇదే క్రమంలో కంపెనీ ఏకంగా ఏఐ స్టార్టప్‌లకు 1 బిలియన్ డాలర్లను కేటాయించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలోనే కంపెనీ సైబర్ సెక్యూరిటీ సంస్థ స్ప్లంక్‌ను 28 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేసి అధిక-వృద్ధి ప్రాంతాలపై దృష్టి సారించేందుకు పునర్నిర్మాణం చేస్తోందన్నారు. కంపెనీ గత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి దాదాపు 85,000 మంది ఉద్యోగులను కలిగి ఉంది. వ్యాపార అనిశ్చితుల కారణంగా ప్రపంచ దిగ్గజ టెక్ కంపెనీలైన ఇంటెల్, ఐబీఎమ్, సిస్కో సహా అనేక ఇత స్టార్టప్ కంపెనీలు ఉద్యోగుల కోతలను ప్రకటించాయి.

మార్చిలో స్ప్లంక్‌ను 28 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేయడం చందా-ఆధారిత సేవల వైపు సిస్కో వ్యూహాత్మక మార్పును సూచిస్తుంది. ఏఐ స్టార్టప్‌లకు సిస్కో నిధులు సమకూరుస్తున్నాయి. ఈ సాంకేతికతలో తన ఉనికిని విస్తరించేందుకు సిస్కో ఏఐ స్పేస్‌లో చురుకుగా పాల్గొంటోంది. 2019లో కంపెనీ సిలికాన్ వన్ ఏఎస్ఐసీ చిప్‌ను ప్రారంభించింది. సిస్కో ఆధునిక డేటా సెంటర్, క్లౌడ్ పరిసరాలకు మద్దతుగా రూపొందించబడిన యూనిఫైడ్ కంప్యూటింగ్ సిస్టమ్, సెక్సస్ స్విచ్‌ల వంటి డేటా సెంటర్ టెక్నాలజీలను అందిస్తుంది. అదనంగా వెబ్ ఈఎక్స్, సిస్కో జబ్బర్ వంటి వారి సహకార సాధనాలు కమ్యూనికేషన్, ఉత్పాదకతను మెరుగుపరుస్తాయి.

# జాతీయం అంతర్జాతీయం

## 2025లో విద్యార్థి వీసాల్లో 10 శాతం కోత : కెనడా



కెనడా, సెప్టెంబర్ 19 (జనంసాక్షి) : కెనడాలో నివసించాలని, పనిచేయాలని కోరుకునే భారతీయులకు షాకింగ్ న్యూస్ ఎదురైంది. అంతర్జాతీయ విద్యార్థులు, తాత్కాలిక విదేశీ కార్మికులు లక్ష్యంగా వలస నిబంధనల్లో సవరణలకు ప్రధాని జస్టిన్ ట్రూడో ప్రభుత్వం సన్నద్ధమైంది. ఈ ఏడాది అంతర్జాతీయ స్టూడెంట్ పర్మిట్స్‌లో 35 శాతం కోత విధించనున్నామని, 2025లో 10 శాతం కోత విధిస్తామని ట్రూడో గురువారం ట్వీట్ చేశారు. తమ ఆర్థిక వ్యవస్థకు వలసలు కీలకమని, కానీ వ్యవస్థను కొందరు దుర్వినియోగం చేస్తూ విద్యార్థుల ప్రయోజనాలను పొందినప్పుడు తాము అణిచివేయకతప్పదని ఆయన స్పష్టం చేశారు. ఇక విదేశీ విద్యార్థుల వీసాలు భారీగా తగ్గిస్తామని ఇమిగ్రేషన్ మంత్రి మార్క్ మిలర్ ఇప్పటికే తేల్చిచెప్పారు. 2024తో పోలిస్తే వచ్చే ఏడాది అంతర్జాతీయ విద్యార్థుల రాకపై పరిమితి పదిశాతం తగ్గిస్తామని వెల్లడించారు. 2026లోనూ విద్యార్థి వీసాల పరిస్థితి నిలకడగా ఉంటుందని ఇది 2023 స్థాయిలతో పోలిస్తే 36 శాతం తక్కువని తెలిపారు. మరోవైపు విదేశీ విద్యార్థులు తక్కువ సంఖ్యలో దరఖాస్తులు చేస్తున్నారని, ఇలాగైతే 2024కు నిర్దేశించిన లక్ష్యాలను దేశం చేరుకోలేదని కెనడాలో యూనివర్సిటీలు గగ్గోలు పెడుతున్నా ప్రభుత్వం మాత్రం వీసాల కుదింపు ప్రణాళికలతోనే ముందుకెళుతోంది. కెనడాలో జనాభా విపరీతంగా పెరుగుతుండటంతో గృహాల వ్యయాలు, సేవల వ్యయాలు ఇబ్బడిముబ్బడిగా పెరగడంతో ట్రూడో వలస విధానాలపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది. దీంతో దిక్కుతోచని స్థితిలో తాత్కాలిక నివాసితులు, విదేశీ విద్యార్థులు సహా తాత్కాలిక ఉద్యోగుల వీసాలను కుదించాలని నిర్ణయించింది.

## టెలికాం కంపెనీలకు 'సుప్రీం'లో ఎదురుదెబ్బ

- ఏజీఆర్‌పై పిటిషన్లను కొట్టివేసిన సీజేఐ ధర్మాసనం



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19 (జనంసాక్షి) : టెలికాం కంపెనీలకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. అడ్జస్టెడ్ గ్రాస్ రెవెన్యూలో బకాయిల గణనలో తప్పులను సరిదిద్దాలంటూ వొడాఫోన్ ఐడియా, భారతీ ఎయిర్‌టెల్ సహా పలు కంపెనీలు దాఖలు చేసిన పిటిషన్‌లను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. టెలికాం కంపెనీల పిటిషన్‌ను చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బీఆర్ గవాయ్‌లతో కూడిన ధర్మాసనం కొట్టివేసింది. క్యూరేటివ్ పిటిషన్‌లను ఓపెన్ కోర్టులో విచారించేందుకు జాబితా చేయాలని కంపెనీలు కోరాయి. క్యురేటివ్ పిటిషన్ అనేది సుప్రీంకోర్టులో చివరి ప్రయత్నం.. ఆ తర్వాత కోర్టును ఆశ్రయించడానికి చట్టపరమైన మార్గం ఉండదు. సాధారణంగా ఇలాంటి పిటిషన్స్‌ని న్యాయమూర్తులు ఛాంబర్‌లో పరిశీలించి.. విచారణకు అర్హత ఉందో.. లేదో నిర్ణయిస్తారు. ప్రత్యేకంగా అభ్యర్థులు ఉంటే ఓపెన్ కోర్టులో విచారణకు అనుమతిస్తారు. క్యూరేటివ్ పిటిషన్‌లను ఓపెన్ కోర్టులో లిస్ట్ చేయాలన్న పిటిషన్లను ధర్మాసనం కొట్టివేసింది. గత ఏడాది అక్టోబర్ 9న కొన్ని టెలికాం కంపెనీల వాదనలను సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకుంది. ఇందులో, సర్దుబాటు చేసిన స్థూల రెవెన్యూ బకాయిల సమస్యపై వారి పిటిషన్స్‌ను జాబితా చేయాలని టెలికం కంపెనీలు కోరాయి. ఏజీఆర్ బకాయిల డిమాండ్‌లో లోపాలను సరిదిద్దాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను ఇంతకు ముందు జూలై 2021లో కోర్టు తిరస్కరించింది. ఏజీఆర్ బకాయిలను నిర్ణయించడంలో అనేక లోపాలున్నాయని.. మొత్తం రూ.లక్ష కోట్లకుపైగా ఉన్నాయంటూ టెలికాం కంపెనీలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి.

## ఆక్వాను దెబ్బతీసిన జగన్ సర్కార్

- మంత్రి కొల్లు రవీంద్ర విమర్శలు

విజయవాడ, సెప్టెంబర్19 (జనంసాక్షి) : జగన్ హయాంలో ఆక్వా రంగం పూర్తిగా దెబ్బతిన్నదని మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపించారు. అన్నిరంగాలను విఫలం చేసినట్లే ఈ రంగాన్ని కూడా భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. కృష్ణా జిల్లా పామర్రు మండలం కురుమద్దలిలో ఆక్వా ప్రాసెసింగ్ ప్లాంట్‌ను మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏపీని ఆక్వా హబ్‌గా మారుద్దామని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ముందుకు వెళ్దామన్నారు. గత ప్రభుత్వ హయాంలో సీడ్, ఫీడ్ విషయంలోనూ జగన్ వేధింపులకు గురి చేశారని మండిపడ్డారు. జే ట్యాక్స్ బాదుడుతో ఆక్వా రంగం సర్వనాశనమైందని, ఫిష్ ఆంధ్ర పేరుతో మత్స్య రంగాన్ని జగన్ ఫినిష్ చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రాహుల్‌ను టెర్రరిస్టుగా అభివర్ణించిన బిట్టూ

- కేంద్రమంత్రి వ్యాఖ్యలపై బెంగళూరులో కేసు

బెంగళూరు, సెప్టెంబర్ 19 (జనంసాక్షి) : లోక్‌సభ పక్ష నేత, కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీని టెర్రరిస్టు అని సంభోదించిన కేంద్ర మంత్రిపై గురువారం కేసు నమోదైంది. కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుల్లో ఒకరు బెంగళూరులోని హై గ్రౌండ్స్ పోలీస్ స్టేషన్‌లో కేంద్రమంత్రిపై ఫిర్యాదు చేశారు. రవ్‌నీత్ సింగ్ బిట్టూ ఇటీవలే రాహుల్‌ను 'నెంబర్ వన్ టెర్రరిస్ట్'గా పేర్కొన్నారు. సిక్కు వర్గాలను ఉద్దేశించి అమెరికా పర్యటనలో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై మంత్రి స్పందిస్తూ, రాహుల్ గాంధీ అసలు భారతీయుడే కాదని అన్నారు. రాహుల్ ఇండియన్ కాదు. ఆయన ఎక్కువ సమయం బయటే గడిపారు. ఆయనకు ఈ దేశంపై ఏమాత్రం ప్రేమ లేదు. అందువల్లే విదేశాలకు వెళ్లినప్పుడల్లా మన దేశాన్ని వక్రీకరించి మాట్లాడుతుంటారు. రాహుల్ చేసిన వ్యాఖ్యలను మోస్ట్ వాంటెడ్ పీపుల్, వేర్పాటువాదులు, బాంబులు-తుపాకులు-బుల్లెట్ల తయారీ నిపుణులు మాత్రమే అభినందిస్తుంటారు. వాళ్లు కూడా రాహుల్ మాట్లాడినట్టే మాట్లాడతారు. అలాంటి వ్యక్తులు రాహుల్‌కు మద్దతు తెలుపుతున్నారంటే దేశంలో నెంబర్ వన్ టెర్రరిస్టు ఆయనే అవుతారని బిట్టూ సంచలన వ్యాఖ్యలు చేశారు. విమానాలు, రైళ్లు, రోడ్డు పేల్చేసేందుకు కుట్రలు పన్నే ఈ దేశ శత్రువులే రాహుల్ గాంధీకి మద్దతిస్తుంటారని బిట్టూ విమర్శించారు. దేశానికి అతిపెద్ద శత్రువును పట్టుకునేందుకు రివార్డంటూ ఏదైనా ఉంటే ఆ వ్యక్తి రాహుల్ గాంధీయేనని తన అభిప్రాయమని చెప్పారు. ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికలకు ముందు బిట్టూ కాంగ్రెస్ పార్టీని విడిచి బీజేపీలో చేరారు. వర్జీనియాలో ఇటీవల జరిగిన కార్యక్రమంలో సిక్కుల గురించి రాహుల్ మాట్లాడుతూ సిక్కులు తలపాగా ధరించడానికి అనుమతిస్తారా లేదా అనే దానిపై భారత్‌లో పోరాటం జరుగుతోంది. సిక్కులు కడాను ధరించి, గురుద్వారాలను సందర్శించడానికి అనుమతిస్తారా? ఇది సిక్కులకు మాత్రమే కాదు. అన్ని మతాలకు సంబంధించింది అని రాహుల్ వ్యాఖ్యానించారు. ఆయన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్ర స్థాయిలో విరుచుకు పడింది. ఢిల్లీలోని రాహుల్ ఇంటిముందు ఆందోళన సైతం చేపట్టింది.

## ఒక దేశం ఒకే నేత.. ఇదే కాషాయ పాలకుల నినాదం

- జమిలి ఎన్నికలపై తేజస్వి యాదవ్



పాట్నా, సెప్టెంబర్ 19 (జనంసాక్షి) : జమిలి ఎన్నికలపై కోవింద్ కమిటీ సిఫార్సులకు కేంద్ర క్యాబినెట్ ఆమోదముద్ర వేయడంపై ఆర్జేడీ నేత, బిహార్ మాజీ డిప్యూటీ సీఎం తేజస్వి యాదవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకే దేశం ఒకే ఎన్నిక విధానం దేశంలో ఎన్నికల ప్రక్రియకు స్వస్తి పలికేందుకు తీసుకొచ్చిన నినాదమని ఆరోపించారు. తేజస్వి యాదవ్ గురువారం ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ బీజేపీ, ఆరెస్సస్ లక్ష్యంగా విమర్శలతో విరుచుకుపడ్డారు. బీజేపీ, ఆరెస్సెస్ ఎప్పుడూ రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని కాలరాయాలని కోరుకుంటాయని దుయ్యబట్టారు.

పార్లమెంట్‌లో జమిలి ఎన్నికల బిల్లు ప్రవేశపెడితే బిల్లులో లోటుపాట్లను తాము ప్రస్తావిస్తామని చెప్పారు. ఒక పార్టీ ఒకే ఎన్నిక ఆపై నో ఎలక్షన్ వన్ లీడర్ నినాదాన్ని కాషాయ పాలకులు తెరపైకి తీసుకొస్తారని ఆరోపించారు. దేశంలో ప్రజాస్వామ్య, రాజ్యాంగ వ్యవస్థలన్నింటికీ తూట్లు పొడవాలని వారు కోరుకుంటారని చెప్పారు. ఇక బిహార్‌లోని నవాడ ఘటనపై తేజస్వి యాదవ్ మాట్లాడుతూ దళితులపై దమనకాండ జరుగుతుంటే నితీష్ కుమార్ సారథ్యంలోని ఎన్డీయే సర్కార్ చోద్యం చూస్తోందని మండిపడ్డారు.

కేంద్ర మంత్రి జితన్ రాం మాంఝీ ఆయన కుమారుడు ఆరెస్సెస్ స్కూల్‌లో చదివారని ఎద్దేవా చేశారు. బీజేపీ, ఆరెస్సెస్ స్క్రిప్ట్‌ను మాంఝీ చదివివినిపిస్తున్నారని అన్నారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల్లో వారే ఉన్నా దోషులపై చర్యలు చేపట్టకుండా వారిని ఎవరు అడ్డుకున్నారని తేజస్వి యాదవ్ ప్రశ్నించారు. దళితులపై దాడులకు పాల్పడుతుంటే డబుల్ ఇంజన్ సర్కార్ ఏం చేస్తోందని అంతకుముందు ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే ప్రశ్నించారు. దళితులను కాపాడటంలో బిహార్‌లోని ఎన్డీయే ప్రభుత్వం ఏమాత్రం శ్రద్ధ వహించడం లేదని విమర్శించారు.

## కాంగ్రెస్ కూటమి వైఖరికే మా మద్దతు!

- కశ్మీర్‌పై పాక్ రక్షణ మంత్రి కీలక వ్యాఖ్యలు



ఇస్లామాబాద్, సెప్టెంబర్ 19 (జనంసాక్షి) : పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. జమ్మూ కశ్మీర్‌లో ఆర్టికల్ 370పై కాంగ్రెస్ కూటమి వైఖరితో తమ దేశం ఏకీభవిస్తుందని వ్యాఖ్యానించారు. దాదాపు పదేళ్ల తర్వాత జమ్మూ కశ్మీర్‌లో బుధవారం ఎన్నికల జరిగిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ మేనిఫెస్టోలో జమ్మూ కశ్మీర్ రాష్ట్ర స్టేటస్ పునరుద్ధరణపై ప్రస్తావించింది. అయితే, ఆర్టికల్ 370పై మాత్రం మౌనం వహించింది. అయితే, పాక్‌లో జరిగిన ఓ టీవీ కార్యక్రమంలో రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాంకర్ జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలపై అడిగిన ఓ ప్రశ్నకు స్పందించారు. కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ జమ్మూ కశ్మీర్ ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తున్నాయన్నాయని.. ఆ పార్టీలకే విజయ అవకాశాలున్నాయన్నారు. కశ్మీర్‌లో ఆర్టికల్ 370, 35ఏ అమలు చేసిన సమయంలో కేంద్రంలో కాంగ్రెస్‌కు చెందిన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, కశ్మీర్‌లో షేక్ అబ్దుల్లా అధికారంలో ఉన్నారని చెప్పారు. తాజాగా ఇద్దరు కలిసి కశ్మీర్‌లో ఆర్టికల్ 370, 35ఏ అమలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇది జరిగితే చాలా బాగుంటుందని, ఆర్టికల్ 370, 35ఏపై కాంగ్రెస్, దాని మిత్రపక్షాల స్టాండ్‌తోనే తాము ఉన్నామన్నారు. పాక్ మంత్రి వ్యాఖ్యల నేపథ్యంలో దేశ రాజకీయాలు మరోసారి వేడెక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాహుల్ గాంధీ ఇప్పటికే అమెరికాలో చేసిన వ్యాఖ్యలపై బీజేపీ విమర్శలు గుప్పిస్తున్నారు. బీజేపీ నేత అమిత్ మాల్వియా సోషల్ మీడియాలో స్పందిస్తూ పాక్ ఉగ్రవాదానికి ఆశ్రయమిస్తున్న దేశమని.. ఆ దేశం కశ్మీర్ విషయంలో కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ వైఖరికి మద్దతు ఇస్తుందని విమర్శించారు.

# పిల్లల ఎదుగుదలను అంగన్వాడీ కేంద్రాల ద్వారా పర్యవేక్షించాలి

● జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ● మహిళా శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి,సెప్టెంబర్ 19(జనంసాక్షి) :** జిల్లాలోని పిల్లల ఎదుగుదలను అంగన్వాడి కేంద్రాల ద్వారా పక్కాగా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మహిళా శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ పనితీరు పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.అంగన్ వాడి కేంద్రాల పనితీరు, అంగన్వాడి కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు లబ్ధిదారుల వివరాలు, ప్రీ స్కూల్ నిర్వహణ , శిక్షణ మొదలగు వివరాలను కలెక్టర్ సంక్షేమ అధికారి అడిగి తెలుసుకున్నారు. నెలలో ఎన్ని అంగన్వాడీ సెంటర్లను తనిఖీ చేశారు, అక్కడ గమనించిన పరి స్థితులు మొదలగు వివరాలను కలెక్టర్ సూపర్వైజర్ లను ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి అంగన్వాడి టీచర్లకు ఉదయం 9 నుంచి 12 గంటల మధ్య ప్రీస్కూల్ కరికులం గురించి, కరదీపిక %ఒ% ప్రియదర్శిని పుస్తకాల ఆవశ్యకత ప్రాముఖ్యత తెలిసేలా సూపర్వైజర్లు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రీ స్కూల్లో పిల్లల అటెండెన్స్ తగ్గకుండా చూసుకోవాలని, దానికి తగిన విధంగా టీచర్లకు శిక్షణ అందించే బలోపేతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అంగన్ వాడి కేంద్రాల తనిఖీ సమయంలో పిల్లలకు బేస్ లైన్ టెస్ట్ నిర్వహిస్తానని, వారిని దానికి తగిన విధంగా తీర్చిదిద్దుతూ , పిల్లల భవిష్యత్తుకు మంచి పునాదులు వేయాలని కలెక్టర్ వివరించారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల ఎదుగుదలను 100% మానిటరింగ్ చేయాలని, పోషణ లోపంతో బాధపడే పిల్లలను గుర్తించి వారికి బాలామృతం ప్లస్ సరఫరా అయ్యే విధంగా చూడాలని కలెక్టర్ సూచించారు. అంగన్వాడి కేంద్రాలకు సంబంధించి మరమ్మత్తులు, అవసరమైన ప్రతిపాదనలు గురించి ఖచ్చితమైన ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. అంగన్వాడి కేంద్రాలలో మరమ్మత్తులు టాయిలెట్స్ నిర్మాణం గురించి ఈఈ పంచాయతీరాజ్ కు లెటర్ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.

ప్రతి అంగన్వాడీ కేంద్రంలో నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పోషణ్ మహా-24 కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేలా చూడాలని, ప్రతినెల 10కి తక్కువ కాకుండా అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసి గ్రోత్ మానిటరింగ్, అక్కడ ఉన్న వసతులు, ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించాలని జిల్లా కోఆర్డినేటర్ పోషణ అభియాన్ ను కలెక్టర్ ఆదేశించారు. పోషణ మహాలో భాగంగా స్వయం సహాక సంఘాలకు పోషణ అభియాన్ కార్యక్రమాల గురించి అవగాహన కల్పిస్తూ వారిని భాగస్వామ్యం చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్,సిడిపిఓ లు కె.కవిత, అలేఖ్య, పుష్పలత, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ అనిల్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## పూర్తయిన ఆర్ ఓ ప్లాంట్‌ను ప్రారంభించాలని ఆర్జీవన్ జిఎం కు వినతి పత్రాన్ని అందజేసిన కార్పొరేటర్ బొడ్డు రజిత రవీందర్ ..

**గోదావరిఖని, జనంసాక్షి:**
ఆర్ జి 1 జిఎం కార్యాలయంలో జిఎం లలిత్ కుమార్ కి మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించి మా డివిజన్ ప్రజలతో పాటు విఠల్ నగర్ ఏరియా ప్రజలకు మినరల్ వాటర్ ను అందజేయాలని వినతి పత్రం 12 వ డివిజన్ కార్పొరేటర్ , బీ ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు బొడ్డు రజిత రవీందర్ , మాజీ కార్పొరేటర్ నరదసు మారుతి తో కలిసి అందజేయడం జరిగింది , ఈ సందర్భంలో బొడ్డు రవీందర్ మాట్లాడుతూ సింగరేణి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2023 సంవత్సరం లో అప్పటి శాసన సభ్యులు కోరుకంటీ చందర్ , మేయర్ అనిల్ కుమార్ మరియు డివిజన్ కార్పొరేటర్ బొడ్డు రజిత రవీందర్ ల ఆధ్వర్యంలో పనులు ప్రారంభించడం జరిగింది అప్పటి నుండి ఇప్పటికీ ఎన్నో సార్లు సింగరేణి అధికారులను మా ప్రజల తరపున ఎన్నో సార్లు విన్నవించుకున్నా కూడా ఇప్పటి వరకు ప్రారంభానికి నోచుకోకపోవడంతో ఈ రోజు కొత్తగా వచ్చిన జీ ఎం దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లడంలో లలిత్ కుమార్ సానుకూలంగా స్పందించారు. అధికారులతో మాట్లాడి త్వరలో నే ఆర్ ఓ ప్లాంట్ ను ప్రారంభిస్తామని హామీ ఇచ్చినందుకు లలిత్ కుమార్ కి ధన్య వాదములు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నరాదాసు మారు, బుర్రి వెంకన్న , అవునూరి వెంకటేష్ , కుమార్ , విజయ్ , రామరాజు , చింటూ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సరే.. నష్టపోయే వారి సంగతేంటి..?

● నోటీసులు ఇవ్వకుండా పనులేలా చేస్తారు.? ● కలెక్టర్ మాటకు కనీస విలువ లేదా..?

● ఆర్ అండ్ బి అధికారులపై బాధితుల ఆగ్రహం, పనులు అడ్డగింత






**చంద్రుగొండ,సెప్టెంబర్19(జనంసాక్షి):**
డ్రైనేజీ నిర్మాణంలో ఆర్ అండ్ బి అధికారుల తిరుపట్ల బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మూడు కోట్ల రూపాయలు తో చంద్రుగొండ సెంటర్ నుండి జూలూరుపాడు రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణానికి మార్కింగ్ ఇచ్చింది మొదలు నాటి నుంచి నేటి వరకు నష్టపోతున్న బాధితుల నుండి న్యాయం చేయాలంటూ వాదన వినిపిస్తూ వస్తుంది. మొదట్లో 50 అడుగులకు మార్కింగ్ ఇచ్చిన సంగతి పక్కన పెడితే.. 33 అడుగులకు నిర్మాణం జరుగుతుందని రెండోసారి అధికారులు చెప్పడంతో నోటీసులు ఇచ్చి నష్టపరిహారం సంగతి తేలిన తర్వాతే పనులు ప్రారంభించాలని బాధితులు డిమాండ్ చేశారు. ఇదే విషయం జిల్లా కలెక్టర్ కు చంద్రు గొండ పర్యటనలో వెల్లడించారు. స్పందించిన కలెక్టర్ డ్రైనేజీ నిర్మాణంలో నష్టపోయే వారి వివరాలను సేకరించి బాధితులతో మాట్లాడి ఒప్పిస్తామని చెప్పారు. ముందస్తుగా నోటీసులు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ఈ క్రమంలో 28 అడుగులతో మరోసారి మార్కింగ్ ఇచ్చిన అది కారులు ఈనెల 16న ఎలాంటి సమాచారం లేకుండా పనులు ప్రారంభించారని బాధితులు ఆరోపిస్తున్నారు. కలెక్టర్ ఆదేశాలను లెక్క చేయకుండా ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని అధికారులపై మండిపడుతున్నారు. 28 అడుగుల డ్రైనేజీ నిర్మాణంతో తమకు ఒరిగిందేమీ లేదని, కావాలంటే 33 అడుగులు పెట్టుకోండి. కానీ నోటీసులు ఇవ్వమంటున్నారు. తాజాగా గురువారం ఇదే విషయంపై డ్రైనేజీ పనులను అడ్డుకున్నారు. చంద్రుగొండకు డ్రైనేజీ అవసరం చాలా ఉందని, అందుకు తాము వ్యతిరేకులము కాదన్నారు. నోటీసులు ఇచ్చి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.జిల్లా అధికారి ఆదేశాలు ఉన్నప్పటికీ ఎలా పనిచేస్తారని ప్రశ్నించారు. ఈ మేరకు నష్టపోయేవారికి న్యాయం జరిగే వరకూ పనులు నిలిపివేసే దిశగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తుంది. అయితే ఇదే విషయంపై మరి కొంతమంది విభిన్నంగా మాట్లాడారు. గ్రామ అభివృద్ధిని స్వలాభాల కోసం కొంతమంది అడ్డుకుంటున్నారని ఆరోపించారు. జరుగుతున్న అలజడి దృశ్య అధికారులు పనులు నిలిపివేసి వెనుతిరిగారు.

## వరద బాధితులకు సింగరేణి ఉద్యోగుల సాయం..

● రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రూ.10.25 కోట్ల చెక్కు అందజేత..

● రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సమక్షంలో అందజేసిన సింగరేణి సీఎండీ, గుర్తింపు ,ప్రాతినిధ్య, అధికార సంఘాల నాయకులు..




**గోదావరిఖని, జనంసాక్షి:**
తెలంగాణ వరద బాధితుల కోసం సింగరేణి కాలరీస్ అధికారులు, ఉద్యోగులు తమ ఒకరోజు బేసిక్ జీతం 10.25 కోట్ల ను విరాళంగా ప్రకటించారు. ఈ చెక్కును గురువారం రాష్ట్ర సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు సమక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి ఎనర్జీ సెక్రటరీ రోనాల్డ్ రోస్, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాల నాయకులు, అధికారుల సంఘం నాయకులు వాసిరెడ్డి సీతా రామయ్య, జనక్ ప్రసాద్, లక్ష్మీపతి గౌడ్ తదితరులు అందజేశారు. వరద తెలంగాణ ప్రజల కోసం రాష్ట్రం ప్రభుత్వం తీసుకుంటున్న సహాయ చర్యలకు తోడ్పాటుగా ఈ వితరణ ప్రకటించామని, గతంలో కూడా పలు ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు విరాళాలు అందజేశామని వారు పేర్కొన్నారు. సింగరేణి ఉద్యోగులు, అధికారులు తమ ఒకరోజు బేసిక్ వేతనాన్ని వరద బాధితుల కోసం విరాళంగా అందజేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తమ అభినందనలు తెలిపారు. రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జనరల్ సెక్రటరీ కె.రాజ్ కుమార్, ఐఎన్టీయూసీ జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్, అధికారుల సంఘం జనరల్ సెక్రటరీ నర్సింహులు, జీఎం(కో ఆర్డినేషన్) ఎస్.డి ఎం.సుభాని, జీఎం(పర్సనల్) కవితా నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## భరోసా ఆధ్వర్యంలో అందుల పాఠశాలలో బ్లూటూత్‌లు పంపిణీ



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :**
భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం రోజు కరీంనగర్ లో గల అందుల (దివ్యాంగుల) పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులందరికీ బ్లూటూత్ లు పంపిణీ చేయడం జరిగింది. భరోసా అధ్యక్షులు ఆకెనపల్లి శివజ్యోతి నాగరాజు మాట్లాడుతూ... వాళ్లకు బోర్డ్ ఎగ్జామ్ కు చదవడం ఇబ్బందిగా ఆలోచించి ఆకెనపల్లి విశ్రూత్ రామ్ పుట్టినరోజు సందర్భంగా గత 8 సంవత్సరాలుగా బ్లూటూత్ పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అక్కినపల్లి నాగరాజు, శివజ్యోతి, అభిరామ్, విశృత్ రామ్, స్వప్న, సరళ, వర్షిని, భాస్కర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూ సేకరణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

● సింగరేణి బుధవారం పేట భూసేకరణ సమస్యపై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి,సెప్టెంబర్ 19(జనంసాక్షి) :**
సింగరేణి క్రింద చేపట్టాల్సిన భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సింగరేణి పరిధిలో పెండింగ్ భూ సేకరణపై అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ సింగరేణికి సంబంధించి బుధవారం పేట గ్రామంలో 88 ఎకరాలు భూసేకరణ చేసి సింగరేణికి అప్పగించాల్సిన అవసరం ఉందని, అక్కడ భూ సేకరణకు సంబంధించి రికార్డుల అంశంలో సమస్యలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. బుధవారం పేట గ్రామంలో సర్వే నిర్వహించి భూసేకరణ సమస్యలను నెలరోజుల వ్యవధిలో పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో మంథని ఆర్డీఓ హనుమా నాయక్, సింగరేణి, , రెవెన్యూ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి

క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు

బొమ్మలరామారం పి హెచ్ సి ని ఆకస్మికంగా తనిఖీ చేసి సూచన

కలెక్టర్ హనుమంతు కె జండేగా





**భువనగిరి ప్రతినిధి సెప్టెంబర్ 19 (జనంసాక్షి):**
సాధారణ ప్రసవాలను ప్రోత్సాహించాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే వైద్యాధికారులకు సూచించారు. గురువారం బొమ్మలరామారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి పేషంట్లకు అందుతున్న వైద్య సేవలను, మందుల స్టాక్ వివరాలను, రిజిస్టర్లను పరిశీలించారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, అందుకోసం క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన చోట ఇంటింటి జర సర్వే చేపట్టాలని ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ సుమలతకు సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులో రైతు రుణమాఫీ వివరాలను పరిశీలించారు.వెంట తహసీల్దార్ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి ఉన్నారు.

## మిలాద్ ఉన్ నబి ర్యాలీ బందోబస్త్ ఏర్పాట్లు పరిశీలించిన రామగుండం సీపీ ఎం శ్రీనివాస్ (ఐపీఎస్)

● ప్రశాంత వాతావరణంలో ర్యాలీ నిర్వహించాలని మత పెద్దలకు సూచన



**పెద్దపల్లి,సెప్టెంబర్ 19(జనంసాక్షి) :**
మిలాద్-ఉన్-నబిలి ర్యాలీ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల జోన్ ల పరిధిలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రామగుండము పోలీస్ కమిషనర్ శ్రీ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.,ఐజి తెలిపారు. జై హనుమాన్ పెద్దపల్లి పట్టణం లో సీపీ సందర్శించి ముస్లిం సోదరులు నిర్వహించిన ర్యాలీ కోసం ఏర్పాటు చేసిన బందోబస్త్ ఏర్పాట్లు ను పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., ఇతర పోలీస్ అధికారులతో కలిసి సీపీ పరిశీలించి ప్రశాంతమైన వాతావరణం లో ర్యాలీ నిర్వహించాలని సూచించారు. రెండు రోజుల కిందట శాంతియుత వాతావరణంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గణేశ్ నిమజ్జనం కార్యక్రమంలో పోలీసులు సక్సెస్ అయ్యారని, అదే స్ఫూర్తితో మిలాద్-ఉన్-నబీ ర్యాలీలను కూడా శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరుపున అన్ని ఏర్పాట్లు చేసి ర్యాలీలు నిర్వహించే నిర్వాహకులతో సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు మాట్లాడుతూ ర్యాలీ తీసే మార్గాలను ముందుగానే తెలుసుకొని, ఆ మార్గాల్లో సాధారణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బందోబస్త్ ఏర్పాటు జరిగింది అన్నారు.సిపి వెంట అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, పెద్దపెల్లి ఏ సి పి జి కృష్ణ, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఎస్ఐ లు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి..





**ఆర్మూర్, సెప్టెంబర్ 19 ( జనంసాక్షి):**
రైతు ఐక్య కార్యచరణ కమిటీ జేఏసీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6గ్యారెంటీలను అమలు చేయాలని,ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేసి రెండు పంటలకు కలిపి 15 వేల రూపాయలు రైతు భరోసా ఇవ్వాలని ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపులో ఆర్మూర్ తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రైతు జేఏసీ నాయకులు బి.దేవారం,దేగం యదగౌడ్,శ్రీనివాస్ రెడ్డి లు మాట్లాడుతూ రెండు లక్షల పైన ఉన్న వారికి కూడా రుణమాఫీ చేయాలని ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అన్నం పెట్టే రైతుకు షరతులు పెట్టి రుణమాఫీ చేయకపోవడం సిగ్గుచేటు అని అన్నారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని లేని యెడల వేలాదిమంది రైతులు ఒక్కటై ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏపీ గంగారం, యు రాజన్న,అల్లూరి గంగారెడ్డి.నక్కల రాములు. సురేష్,విజయ్,అంకాపూర్ గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఆలూర్ మండల కేంద్రంలో..**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు ఏకకాలంలో షరతులు లేకుండా రెండు లక్షల రూపాయలే రుణమాఫీ. రెండు పంటలకు రైతు భరోసా 15000 రూపాయలు వెంటనే అమలు చేయాలని ఆలూరు మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయాల ఎదుట రైతు జేఏసీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు నాయకులు లింగారెడ్డి, ప్రభాకర్ మాట్లాడుతూ రైతులను ఆదుకోవాలని లేనియెడల రైతు ఐక్య కార్యాచరణ కమిటీ రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుడుతామని హెచ్చరించారు.గ్రామాల రైతు నాయకులు విజయ భారతి,మోతే చిన్నారెడ్డి,కళ్లెం మోహన్,మిర్ధపల్లి మధు,మచ్చర్ల ప్రభాకర్,గగ్గుపల్లీ ప్రదీప్,మేకల రాజేశ్వర్,సిహెచ్ రాజేశ్వర్,రాజు,పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

**నందిపేట్ మండల కేంద్రంలో..**
కాంగ్రెస్ ప్రభుత్వం మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి రేవంత్ రెడ్డి కుట్రపూరితంగా ఆంక్షలు పేరుతో ప్రతి కుటుంబానికి రెండు లక్షల రూపాయల మాఫీ చేస్తానని చెప్పి అడ్డగోలుగా ఆంక్షలు విధించి 20 శాతం మందికి కూడా మాఫీ చేయకుండా మిగిలిన రైతులకు హరి గోస పెడుతున్నారని రైతు జేఏసీ నాయకులు గంగన్న ,మచ్చర్ల సాగర్, వెల్మల్ రాజన్న, భూతం సాయిరెడ్డి అన్నారు. నందిపేట్ మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎమ్మార్వో కు మెమోరాండం సమర్పించారు.ఈ కార్యక్రమంలో రైతు ఐక్య కమిటీ నాయకులు అబ్బి గంగారెడ్డి, బాలగంగాధర్,చిన్నారెడ్డి,ప్రవీణ్ రామారావు, ప్రభాకర్, సుధాకర్, దేవన్న,గాండ్ల సంతోష్,మనోజ్ రావు,చిన్నయ్య, పోశెట్టి,రాజన్న తదితరులు పాల్గొన్నారు.



## సన్మానానికి రాష్ట్ర రెడ్డి సంఘం సుడా చైర్మన్ కోమటిరెడ్డికి ఆహ్వానం

అక్టోబర్ 6 న శిల్పకళా వేదికలో సన్మానం

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు రాష్ట్రంలో ఎన్నిక కాబడిన రెడ్డి ప్రజా ప్రతినిధులను, శాసన మండలి సభ్యులను, కార్పొరేషన్ చైర్మన్ లను ఆగస్టు నెల ఆరున హైదరాబాద్ లోని శిల్ప కళా వేదికలో రాష్ట్ర రెడ్డి సంఘం సన్మాన కార్యక్రమం చేపట్టింది. అందులో భాగంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని, రాష్ట్ర ప్రతి నిధులు అప్పంగారి రాంరెడ్డి, కొలను వెంకటేశ్వర్ రెడ్డి, బుట్టెంగారి మాధవ రెడ్డి, ఉమ్మడి జిల్లా ప్రతినిధులు కూర మహిపాల్ రెడ్డి, జున్నుతుల రాజారెడ్డి, వెన్నం రజితా రెడ్డి, ఎన్నం కిషన్ రెడ్డి, బాణపురం రంగా రెడ్డి, కదార కళాధర్ రెడ్డి లు నరేందర్ రెడ్డి గృహానికి వెళ్లి ఆహ్వానించారు.

# తొలి రోజు భారత్‌దే..!

- **80 ఓవర్లలో 6 వికెట్లకు 339 పరుగులు**
- **తొలి రోజు ముగిసిన ఆట**

రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలి టెస్ట్‌లో టీమిండియా భారీ స్కోర్ దిశగా సాగుతోంది. గురువారం చెన్నై వేదికగా ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్.. తొలి రోజు ఆట ముగిసే సమయానికి 80 ఓవర్లలో 6 వికెట్లకు 339 పరుగులు చేసింది. 144/6 పీకల్లోతు కష్టాల్లో ఉన్న భారత్‌ను రవిచంద్రన్ అశ్విన్(112 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లతో 102 బ్యాటింగ్) ఫైటింగ్ సెంచరీతో గట్టెక్కించాడు. రవీంద్ర జడేజా(117 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లతో 86 బ్యాటింగ్)తో కలిసి ఏడో వికెట్‌కు అజేయంగా 195 పరుగుల రికార్డ్ భాగస్వామ్యాన్ని అందించాడు. టాప్-6 బ్యాటర్లలో యశస్వి జైస్వాల్(118 బంతుల్లో 9 ఫోర్లతో 56), రిషభ్ పంత్(52 బంతుల్లో 6 ఫోర్లతో 39) మినహా అంతా విఫలమయ్యారు. రోహిత్ శర్మ(6), శుభ్‌మన్ గిల్(0), విరాట్ కోహ్లీ(6), కేఎల్ రాహుల్(16) తీవ్రంగా నిరాశపరిచారు. బంగ్లాదేశ్ బౌలర్లలో హసన్ మహమూద్(4/58) నాలుగు వికెట్లతో సత్తా చాటగా.. నహిద్ రాణా, మెహ్‌దీ హసన్ మిరాజ్ తలో వికెట్ తీసారు. తొలి రోజు ఆటలో తొలి సెషన్‌లో పూర్తి ఆధిపత్యం చెలాయించిన బంగ్లాదేశ్.. రెండో సెషన్ ఆరంభంలో కాస్తపై చేయిసాధించింది. కానీ అశ్విన్ ఎంట్రీతో భారత్‌దే పైచేయి అయ్యింది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. బంగ్లాదేశ్ యువ పేసర్ హసన్ మహమూద్ నిప్పులు చెరగడంతో తొలి 10 ఓవర్లలోనే రోహిత్ శర్మ(6), శుభ్‌మన్ గిల్(0), విరాట్ కోహ్లీ(6)ల వికెట్లు కోల్పోయింది. 34 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న జట్టును యశస్వి జైస్వాల్, రిషభ్ పంత్ ఆదుకున్నారు. ఆచితూచి బ్యాటింగ్ చేసిన ఈ జోడీ తొలి సెషన్‌ను 88/3తో ముగించింది. లంచ్ బ్రేక్ అనంతరం రిషభ్ పంత్(39) ఔటవ్వగా.. యశస్వి జైస్వాల్ 95 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. కేఎల్ రాహుల్‌తో కలిసి పోరాడుతున్న అతన్ని నహిద్ రాణా క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆ మరుసటి ఓవర్లోనే కేఎల్ రాహుల్(16)ను హసన్ మీరాజ్ ఔట్ చేయడంతో 114 పరుగులకే భారత్ 6 వికెట్లు కోల్పోయింది. దాంతో టీమిండియా ఆలౌట్ అవుతుందని అంతా అనుకున్నారు. కానీ ఈ పరిస్థితుల్లో బ్యాటింగ్‌కు వచ్చిన లోకల్ భాయ్ అశ్విన్ అటాకింగ్ బ్యాట్‌తో బంగ్లా బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. మరోవైపు జడేజా కూడా బ్యాట్‌కు పనిచెప్పడంతో బంగ్లా బౌలర్లు ఒత్తిడికి గురయ్యారు.



క్విక్ సింగిల్స్‌తో పాటు వీలు చిక్కిన బంతిని ఈ జోడీ బౌండరీకి తరలించింది. దాంతో భారత్ 228/6 స్కోర్‌తో టీ బ్రేక్‌కు వెళ్లింది. మూడో సెషన్‌లో భారత బ్యాటర్లు మరింత దూకుడుగా ఆడారు. అశ్విన్ 58 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోగా.. జడేజా 73 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించాడు. అనంతరం ఇదే సమన్వయంతో బ్యాటింగ్ చేసిన ఈ జోడీ వేగంగా పరుగులు రాబట్టింది. అశ్విన్ సెంచరీ పూర్తి చేసుకున్న కాసేపటికే అంపైర్లు తొలి రోజు ఆట ముగిసినట్లు ప్రకటించారు. తొలి రోజు ఆటలో బంగ్లాదేశ్ నిర్ణీత సమయానికి 10 ఓవర్లు తక్కువగా వేసింది. ఆ జట్టుపై ఐసీసీ చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

# బంగ్లా ప్లేయర్‌పై పంత్ ఆగ్రహం!



అందరూ ఊహించినట్లుగానే జరుగుతోంది. ఇటీవల పాకిస్థాన్‌ను దాని సొంతగడ్డపై చిత్తు చేసిన బంగ్లాదేశ్.. అదే ఊపులో భారత్‌నూ దెబ్బ కొడుతోంది. భారత టాప్ ఆర్డర్‌కు బంగ్లా పేసర్ హసన్ మహ్మద్ చుక్కలు చూపించాడు. హసన్ దెబ్బకు స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ (6), శుభ్‌మన్ గిల్ (0), విరాట్ కోహ్లీ (6) త్వక్కువ పరుగులకే పెవిలియన్‌కు చేరారు. ఆ సమయంలో రిషబ్ పంత్ (39)తో కలిసి యశస్వి జైస్వాల్ (56) ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. వీరిద్దరూ నాలుగో వికెట్‌కు 62 పరుగులు జోడించారు. లంచ్ బ్రేక్ అనంతరం కాసేపటికే హసన్ మహ్మద్ బౌలింగ్‌లో రిషబ్ పంత్ అవుట్ అయ్యాడు. అయితే అంతకుముందు పరుగు తీస్తున్న క్రమంలో బంగ్లా ప్లేయర్ లిటన్ దాస్‌పై పంత్ తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. భారత ఇన్నింగ్స్‌లో 16వ ఓవర్‌ను తస్కిన్ అహ్మద్ వేశాడు. మూడో బంతికి షాట్ ఆడిన యశస్వి జైస్వాల్.. సింగిల్ కోసం పరుగెత్తాడు. సమయంలో ఫీల్డర్ విసిరిన బంతి స్ట్రైకింగ్ వైపు దూసుకొస్తున్న పంత్ ప్యాడ్లను బలంగా తాకింది. మరో పరుగు కోసం ప్రయత్నించి ఆగిపోయిన పంత్.. లిటన్ దాస్‌పై ఆగ్రహం వ్యక్తం చేశాడు. 'నన్నెందుకు కొడుతున్నారు' అంటూ పంత్ అతడితో అన్నాడు. ఈ వ్యాఖ్యలు అక్కడి స్టంప్స్ మైక్స్‌లో రికార్డు అయ్యాయి. లిటన్ దాస్ ఏదో అంటూ తన పొజిషన్‌కు వెళ్లిపోయాడు. తొలి టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో భారత్ 144 పరుగులకే 6 వికెట్స్ కోల్పోయింది. ప్రస్తుతం భారత్ స్కోరు 48 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 176 పరుగులు చేసింది. క్రీజులో రవీంద్ర జడేజా (7), రవిచంద్రన్ అశ్విన్ (21) ఉన్నారు. యశస్వి జైస్వాల్ హాఫ్ సెంచరీ (56) చేయగా.. రిషబ్ పంత్ (39) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. కేఎల్ రాహుల్ (16) తక్కువ స్కోరుకే అవుట్ అయ్యాడు. హసన్ మహ్మద్ నాలుగు వికెట్స్ పడగొట్టాడు.

# నిమ్జ్ ప్రాజెక్టులో 'ఫార్మసిటికీ చోటు లేదు'..!



**అదనపు కలెక్టర్లు మాధురి, రవీందర్ రెడ్డి..!**

**న్యాల్ కల్, సెప్టెంబర్ 19, (జనం సాక్షి) :**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతూ.. లక్షలాది యువతి యువకులకు ఉద్యోగ ఉపాధి కల్పించాలని లక్ష్యంతో శరవేగంగా ఏర్పాటు చేస్తున్న నిమ్జ్ ప్రాజెక్టులో ఫార్మసిటీ పరిశ్రమల ఏర్పాటుకు ఎంత మాత్రం చోటు లేదని, సమీపంలోని స్థానిక ప్రజానీకం అపోహాలను నమ్మవద్దని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ డీ. మాధురి, నిమ్జ్ ప్రాజెక్టు అదనపు కలెక్టర్ రవీందర్ రెడ్డిలు స్పష్టం చేశారు. గురువారం సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, రేజింతల్ గ్రామంలో ఏర్పాటు చేసిన నిమ్జ్ భూనిర్వాసితుల రైతులతో నేరుగా సమావేశాన్ని ఏర్పాటు చేసి నేరుగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జహీరాబాద్ ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటుతో జహీరాబాద్ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి జరగనుందని, అర్హులైన యువతకు, అర్హులైన భూనిర్వాసిత కుటుంబాలకు ప్రయోజనం కలుగునుందన్నారు. ప్రాజెక్టులో పట్టా, అసైన్డ్ భూములతో పాటు గృహాలు, వ్యవసాయ బావులు, బోరు బావులు, విద్యుత్ పరికరాలు, ఫల వృక్షాలు, రైతులకు ప్రత్యక్షం, పరోక్షంగా ఆర్థికంగా సహాయపడే తదితర వాటిని సైతం గుర్తించి శాఖల వారీగా పరిశీలించిన అనంతరం బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా ఆదుకుంటామని వారు స్పష్టం చేశారు. రేజింతల్ గ్రామంలో ప్రాజెక్టు ఏర్పాటుకు 1650 ఎకరాలను గుర్తించగా ఈ పాటికే 400 ఎకరాల మేర ప్రాజెక్టు ఏర్పాటుకు రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఒప్పంద పత్రాలపై సంతకాలు చేయడం ఎంతో శుభ పరిణామం అన్నారు. ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు ఎకర పట్టా, అసైన్డ్ భూములకు నష్టపరిహారం కింద రూ:15 లక్షల మేర పరిహారాన్ని అందజేయునట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉప తహసిల్దార్ జనార్ధన్, అధికారులు గోకుల్, సురేఖ, రైతులు తాజా మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి రెడ్డి, ఫిరోజ్, మల్లన్న పాల్గొన్నారు.

# సొంత గ్రౌండ్‌లో రెచ్చిపోయిన అశ్విన్!

బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో టీమిండియా అద్భుతంగా పుంజుకుంది. గురువారం చెన్నైలోని చెపాక్ స్టేడియం వేదికగా ప్రారంభమైన తొలి టెస్ట్‌లో.. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు బంగ్లా బౌలర్ హసన్ మహమూద్ ఊహించని షాకిచ్చాడు. రోహిత్ శర్మ, శుబ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీని వెంటవెంటనే అవుట్ చేశాడు. 34 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి.. కష్టాల్లో పడిన టీమిండియాను యశస్వి జైస్వాల్, రిషభ్ పంత్ జోడీ కాస్త ఆదుకుంది. లంచ్ టైమ్‌కు మరో వికెట్ పడకుండా 88 పరుగులు చేశారు. లంచ్ తర్వాత మళ్లీ వికెట్ల పడ్డాయి. జైస్వాల్ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకొని అవుట్ అయ్యాడు. మొత్తంగా టీమిండియా 144 పరుగుల వద్ద 6వ వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత.. జడేజాతో జత కలిసి రవిచంద్రన్ అశ్విన్.. తన సొంత గ్రౌండ్‌లో రెచ్చిపోయాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లాంటి దిగ్గజ బ్యాటర్లు విఫలమైన పిచ్‌పై ఎలా బ్యాటింగ్ చేయాలో చూపిస్తూ.. ఊర మాస్ ఇన్నింగ్స్ ఆడాడు. ఇది టెస్ట్ మ్యాచ్ అనే విషయం మర్చిపోయాడు, వికెట్లు పడిపోయానే భయం? లేకుండా.. ప్రాపర్ వన్డే ఇన్నింగ్స్‌తో బాల్ టూ బాల్ ఇన్నింగ్స్‌తో టీమిండియాను ఆదుకున్నాడు. మొత్తంగా 108 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 10 ఫోర్లు, 2 సిక్సులతో సంచలన ఇన్నింగ్స్ ఆడాడు. అశ్విన్‌కు రవీంద్ర జడేజా కూడా సూపర్ బ్యాటింగ్‌తో మంచి సపోర్ట్ అందించారు. అశ్విన్ సూపర్ డూపర్ ఇన్నింగ్స్‌కు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఫిదా అయిపోయారు. అశ్విన్ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న సమయంలో.. డ్రెస్సింగ్ రూమ్‌లో నిల్చొని మరి చప్పట్లు కొడుతూ అశ్విన్‌ను అభినందించారు. స్టార్ బ్యాటర్లు బ్యాటర్లు పరుగులు చేయలేకపోయినా పిచ్‌పై, బంగ్లా బౌలింగ్‌ను చెడుగుడు ఆడుకుంటూ.. అశ్విన్ చేసిన సూపర్ బ్యాటింగ్ ఇప్పుడు టాక్ ఆఫ్ ది క్రికెట్ టౌన్‌గా నిలిచింది.




**జడేజా సహకారంతోనే సెంచరీ: అశ్విన్**

రవీంద్ర జడేజా సహకారంతోనే సెంచరీ సాధించగలిగానని టీమిండియా స్పిన్ ఆల్‌రౌండర్ రవిచంద్రన్ అశ్విన్ తెలిపాడు. రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా బంగ్లాదేశ్‌తో చెన్నై వేదికగా గురువారం ప్రారంభమైన మ్యాచ్‌లో అశ్విన్(112 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లతో 102 బ్యాటింగ్) సెంచరీతో సత్తా చాటాడు 144 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో ఉన్న భారత జట్టును రవీంద్ర జడేజా(117 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లతో 86 బ్యాటింగ్)తో కలిసి ఆదుకున్నాడు. ఈ ఇద్దరూ ఏడో వికెట్‌కు అజేయంగా 195 పరుగుల రికార్డ్ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. దాంతో తొలి రోజు ఆట ముగిసే సమయానికి భారత్ 80 ఓవర్లలో 6 వికెట్లకు 339 పరుగులు చేసింది. తొలి రోజు ఆట ముగిసిన అనంతరం అధికారిక బ్రాడ్‌కాస్టర్ జియో సినిమాతో మాట్లాడిన అశ్విన్.. తన సెంచరీ ఇన్నింగ్స్‌పై ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. టీఎన్‌పీఎల్ ఆడటం తన బ్యాటింగ్ మెరుగవ్వడానికి ఉపయోగపడిందని చెప్పాడు. తనకు ఎంతో ఇష్టమైన చెన్నై మైదానంలో శతకం సాధించడం చాలా సంతోషంగా ఉందని తెలిపాడు.

# సంక్షేమ ఫలాలు అందించాల్సిన బాధ్యత అధికారులదే

- **ప్రతి రైతుకు రుణమాఫీ అందాలి**
- **అక్రమ ఎర్ర రాయి మైనింగ్ నిలిపివేయాలి**
- **ఎంపీలు సురేష్ శెట్కర్ ,రఘునందన్ రావు**

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 19 (జనం సాక్షి)**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల సంక్షేమం కోసం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, మెదక్ ఎంపీ రఘునందన్ రావు లు అన్నారు. జిల్లా అభివృద్ధి కోఆర్డినేషన్ మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశం చైర్మన్ జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి కో చైర్మన్ రఘునందన్ రావు, కన్వీనర్ జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, సభ్యులు నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, సంగారెడ్డి ,జహీరాబాద్ ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, కె.మాణిక్యరావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో జిల్లాలో అమలవుతున్న వివిధ కార్యక్రమాల అమలు అభివృద్ధి కార్యక్రమాలకు పురోగతిపై పూర్తిస్థాయిలో చర్చించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లా అభివృద్ధి కోసం విడుదల చేసిన నిధులు తో



అధికారుల బాధ్యతగా, సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. సంగారెడ్డి జిల్లాలో అభివృద్ధి చెందేందుకు రాష్ట్రంలోనే ఎక్కువ అవకాశాలు ఉన్నాయన్నారు. బిహెచ్ఎల్ లింగంపల్లి నుండి జహీరాబాద్ వరకు సంగారెడ్డి నుండి నారాయణఖేడ్ వరకు జాతీయ రహదారి అనుకొని జిల్లా విస్తరించి ఉండటంతో భవిష్యత్తులో జిల్లా పారిశ్రామిక పరంగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయన్నారు. జహీరాబాద్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన నిమ్జ్ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ ఇండస్ట్రియల్ కారిడార్ కింద ఎంపిక చేసి నందున జహీరాబాద్ నారాయణఖేడ్ ప్రాంతాలు భవిష్యత్తులో పారిశ్రామిక పరంగా మరింత అభివృద్ధి చెంది అవకాశాలు ఉన్నాయన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రుణమాఫీ పథకం కొన్ని చోట్ల సహకార సంఘాల సీఈఓ నిర్లక్ష్యం మూలంగా అర్హులైన రైతులకు రుణమాఫీ అందలేకుండా పోయిందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అర్హులైన రైతులందరికీ రుణమాఫీ అందేలా చర్యలు చేపట్టాలన్నారు. చేనేత ను ప్రోత్సహించడానికి పాఠశాలలకు సరఫరా చేసే దుప్పట్లు యూనిఫాంల క్లాత్ ను చేనేత సహకార సంఘాల ద్వారా సరఫరా చేసి చేనేత కార్మికులకు పని ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో వందరోజుల పనులు కల్పించాలన్నారు. జాబ్ కార్డులు జారీలో అవకతవకలపై అధికారులు తనిఖీలు నిర్వహించాలన్నారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ జహీరాబాద్ ప్రాంతంలోని మైనింగ్ ఏరియాలను గుర్తించి , పోలీస్ రెవెన్యూ విఆర్వోలు బృందంగా ఏర్పడి అక్రమ మైనింగ్ లను అరికట్టాలన్నారు.జిల్లాలోని అన్ని మండలాలలో ఎర్ర రాయి తవ్వకాలపై నిఘా ఉంచాలని అక్రమంగా మైనింగ్ కు పాల్పడే వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తహసిల్దార్లకు మైనింగ్ అధికారులకు కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశించారు.

# తెలుగు యూనివర్సిటీ పేరు మార్చొద్దు..!

**అన్న మాటలు ముఖ్యమంత్రి వెనక్కి తీసుకోవాలి..!**

**అమరజీవి పొట్టి శ్రీరాములును అవమానిస్తే ఊరుకునే ప్రసక్తి లేదు**

**తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు కలవ రాజయ్య డిమాండ్**

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 19 (జనంసాక్షి)**

అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలుగు యూనివర్సిటీ పేరు మార్చి, తెలుగు యూనివర్సిటీకి మరొకరి పేరు పెట్టడం సబాబ్ కాదని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు కల్వ రాజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి దాచా లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు భాష ప్రయుక్త కోసం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల శ్రేయస్సే కోసం ప్రత్యేక రాష్ట్రం సాధించడం కోసం ఆమరణ నిరాదీక్ష చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు పేరుతో కొనసాగుతున్న తెలుగు విశ్వవిద్యాలయానికి ఆయన పేరు ఆనాటి ముఖ్యమంత్రులు పెట్టాలని గుర్తు చేశారు. అయిన లేకున్నా ఆయన నామస్మరణంతో యావత్ తెలుగు ప్రజలందరికీ అంకితంగా భావిస్తున్న తరుణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అసెంబ్లీలో పేరు మారుస్తా అనడం వెనక్కి తీసుకొని యధావిధిగా తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరుని కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. పొట్టి శ్రీరాములు తెలుగు భాషా ప్రవీణ్యుడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు ఆకుతోట దేవరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, కోశాధికారి దాచే శివకుమార్, కందికొండ సాయిరాం, ఈపూరి వెంకటేష్, నాగబంది యాదగిరి తదితరులు ఉన్నారు.

# రుణమాఫీ అడిగిన రైతులను అరెస్టు చేస్తారా..!



- **రూ.2 లక్షల రుణమాఫీ ఎందుకు చేయలే**
- **వడ్డీలు కట్టి మాఫీ కోసం ఎదురుచూపులు**
- **మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి, సెప్టెంబర్ 19 (జనంసాక్షి):**

రూ. 2 లక్షల రుణమాఫీ అమలు చేయాలని అడిగిన రైతులను అరెస్టు చేయడం ఎంత వరకు సమంజసమని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజా భవన్ కు రావడానికి ఎలాంటి అవరోధాలు లేకుండా చేశామని గొప్పలు చెప్పుకున్నారని, కాని రుణమాఫీ కోసం వినతి పత్రాలను ఇవ్వడానికి వచ్చిన రైతులను ముండ్ల కంచెలు వేసి అడ్డుకున్నారని ఎద్దేవా చేశారు. అసలు రాష్ట్రంలో రూ.2 లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో జరగలేదని,70 శాతం కూడా రుణాలను మాఫీ చేయకుండా రైతులను ఆందోళనకు గురి చేశారని దుయ్యబట్టారు. ఆగస్ట్ 15 వరకు మాఫీ చేస్తామన్న ముఖ్యమంత్రి చర్చకు సిద్దం కాకుండా ముఖం చాటేస్తున్నారని ఎద్దేవా చేశారు. అరచేతిలో స్వర్గం చూయించి అధికారం దక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు.

# కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం




**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

మహబూబ్ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో గుండా మనోహర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గుండా మనోహర్‌కు ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. అనంతరం కాంగ్రెస్‌లో చేరిన గుండా మనోహర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేయడమే కాకుండా బిఆర్ఎస్ పార్టీని బలోపేతం కోసం ఎంతో కృషి చేశానన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కి ఆకర్షితులై, పేదల పక్షాన పనిచేయాలనే ఆశయంతో తాను కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మారే పల్లి సురేందర్ రెడ్డి, ఎన్ పి వెంకటేష్ , మహబూబ్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లు నర్సింహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమం కోసం వినూత్న పథకాలు

పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో వినూత్న పథకాలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో కొనసాగుతున్నాయని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం హన్వాడ మండలానికి చెందిన 28 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతోందని, పేద ప్రజల సంక్షేమమే పరమావధిగా అహర్నిశలు శ్రమిస్తూ ఏ సంక్షేమ పథకాన్ని కూడా ఆపకుండా పేద ప్రజలకు సేవ చేస్తూ ముందుకు సాగుతున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బుద్దారం సుధాకర్ రెడ్డి, మారేపల్లి సురేందర్ రెడ్డి, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్, ఎన్ పి. వెంకటేష్, శివ పసాద్ రెడ్డి మహబూబ్ నగర్ మండల అధ్యక్షులు మల్లు నరసింహారెడ్డి, మహబూబ్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్ మరియు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి మీకు న్యాయం చేస్తా



మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మీకు న్యాయం చేసే ప్రయత్నం చేస్తానని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం సీనియర్ సిటిజన్స్ ఫోరం కార్యాలయంలో రిటైర్డ్ ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను ఎంత విధ్వంసం చేసినప్పటికీ, ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాజసింహుడు, జగపతి రావు, జీవి పాల్, ఉమేష్ కుమార్ నారాయణ, నాగ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాం రాచరికంపై పోరాడింది కమ్యూనిస్టులే..





- సిపిఎం బైక్ ర్యాలీలో ఎస్.వీరయ్య

**హైదరాబాద్, సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :** తెలంగాణ సాయుధ పోరాటం వార్షికోత్సవాల సందర్భంగా సెప్టెంబర్ 19న మగ్ధూమ్ మొహియుద్దీన్ విగ్రహం ట్యాంక్ బండ్ నుండి సుందరయ్య విగ్రహం భాగ్ లింగంపల్లి వరకు సిపిఎం నిర్వహించిన బైక్ ర్యాలీలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి నుండి విముక్తి కోసం పోరాడింది కమ్యూనిస్టులేనన్నారు. స్వాతంత్ర పోరాటంలో నిజాం వ్యతిరేక పోరాటంలో ఎలాంటి భాగస్వామ్యం లేని ఆర్ఎస్ఎస్ బిజెపిలు రాజకీయ ప్రయోజనాల కోసం మతవిద్వేషాల రెచ్చగొట్టే చర్యలు ప్రమాదకరమన్నారు. తెలంగాణ ప్రాంతంలో వేల ఎకరాల భూములను పంచింది ఈ పోరాటమే, నిజాం పాలనను తొలగించి ప్రజాస్వామ్యాన్ని ప్రతిష్టించింది కమ్యూనిస్టులు సాగించిన పోరాటమేనన్నారు. బైక్ ర్యాలీలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డిజి నర్సింహారావు, సిపిఎం నగర కార్యదర్శి ఎం శ్రీనివాస్ సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం శ్రీనివాసరావు ఎం వెంకటేష్ ఎం మహేందర్ ఎం దశరథ్ కే రాజన్న తదితర నాయకులందరూ పాల్గొన్నారు. సిపిఎం నిర్వహించిన ఫోటో ఎగ్జిబిషన్ ను ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏ నర్సిరెడ్డి ఈరోజు ఉదయం సుందరయ్య విజ్ఞాన కేంద్రం ముందు ప్రారంభించి ప్రసంగించారు. నిజాం కాలం నాటి ప్రజల దుర్భర పరిస్థితులను కల్లకద్దినట్టు ఫోటో ఎగ్జిబిషన్లో చిత్రాలు చూపించారని ఆనాటి వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడానికి ఉపయుక్తంగా ఉందని తెలంగాణలో ప్రజాస్వామ్యం స్వేచ్ఛ తీసుకురావడంలో కమ్యూనిస్టుల కృషి విశేషమైందని నర్సిరెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి ఎస్ వినయ్ కుమార్ సిపిఎం సీనియర్ నాయకులు సిపిఎం నగర్ కార్యదర్శి ఎం శ్రీనివాస్ నగర నాయకులు ఎం మహేందర్ ఎం దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభవన్ ముట్టడిని అడ్డుకున్న పోలీసులు

- రైతులను ఎక్కడిక్కడే అరెస్ట్ చేసి తరలింపు
- ప్రభుత్వతీరును దుయ్యబట్టిన హరీష్ రావు



**హైదరాబాద్, సెప్టెంబర్18 (జనంసాక్షి) :** రుణమాఫీ కోరుతూ పలువురు రైతులు ప్రజాభవన్ ముట్టడికి చేసిన యత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఎక్కడిక్కడ వారిని అరెస్ట్ చేశారు. జిల్లాల నుంచి కొందరు వచ్చేందుకు ప్రయత్నించగా వారిని కూడా అరెస్ట్ చేసి తరలించారు. అయితే దీనిని బిఆర్ఎస్ ఖండించింది. రుణమాఫీ కాలేదన్న ఆవేదనతో రైతులందరూ సంఘటితమై ఛలో ప్రజా భవన్‌కు పిలుపునిస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి వణుకుపుట్టిందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులను, రైతు సంఘాల నాయకులను ఎక్కడిక్కడ పోలీసు స్టేషన్లలో నిర్బంధిస్తూ వారిపై కక్ష తీర్చుకుంటున్నదని మండిపడ్డారు. రుణమాఫీ కోసం పోరుబాట పట్టిన రైతన్నలను అరెస్టులు చేయడం దుర్మార్గమైన చర్య. బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం. అరెస్టులు చేసిన రైతులను తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు. మాది ఆంక్షలు లేని ప్రభుత్వం, కంచెలు లేని ప్రభుత్వం, ప్రజా పాలన అంటూ డబ్బా కొట్టుకునే రేవంత్ రెడ్డి ఇదేంది..? ప్రజా భవన్ చుట్టూ ఎందుకు ఇన్ని బారికేడ్లు..? ఎందుకు ఇన్ని ఆంక్షలు..? ప్రజాభవన్‌కు రైతులు తరలివస్తున్నారంటే సీఎంకు ఎందుకు అంత భయం..? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా మొదలైన రైతుల ఉద్యమాన్ని ఎదుర్కోవడం అంటే.. రాజకీయంగా వెకిలి మకిలి, చిల్లర వ్యాఖ్యలు చేసినంత సులువు కాదని హరీశ్‌రావు పేర్కొన్నారు. రుణమాఫీ ఏమైందని నిలదీసేందుకు వస్తున్న రైతులకు ఏమని సమాధానం చెబుతావు..? రేవంత్ రెడ్డి.. రైతులందరికి 2 లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి, మాట తప్పావు. ఇప్పుడది నీకు, నీ ప్రభుత్వానికి ఉరితాడు కాబోతున్నది. రుణమాఫీ చేసి తీరేదాకా, నిన్ను బీఆర్ఎస్ పార్టీ వదిలిపెట్టదు, తెలంగాణ రైతాంగం వదిలిపెట్టదు. రైతు ఏడ్చిన రాజ్యం.. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం.. చరిత్రలో ఏనాడూ బాగుపడలేదు అని హరీశ్‌రావు గుర్తు చేశారు.

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం

- వచ్చే నెలాఖరులోగా ప్రారంబించాలి
- అధికారులకు సిఎస్ శాంతికుమారి ఆదేశం



**హైదరాబాద్, సెప్టెంబర్19 (జనంసాక్షి) :** కొడంగల్, మధిర నియోజకవర్గం, లక్ష్మీపురం గ్రామంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనులను వచ్చే నెలాఖరులోగా ప్రారంబించాలని అధికారులను సిఎస్ శాంతికుమారి ఆదేశించారు. గురువారం సచివాలయంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పర్యవేక్షణ కోసం ఏర్పాటైన మేనేజ్‌మెంట్ కమిటీ మొదటి సమావేశం జరిగింది. సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కొడంగల్, మధిర నియోజకవర్గం, లక్ష్మీపురం గ్రామంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనులను వచ్చే నెలాఖరులోగా ప్రారంబించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పరిపాలనా అనుమతుల కోసం ప్రతిపాదనలు సమర్పించేందుకు అనుసరించాల్సిన విధానాలు, ప్రతిపాదనల ప్రక్రియకు నోడల్ విభాగం ఖరారుపై చర్చించారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల నిర్వహణ, రెసిడెన్షియల్ పాఠశాలలకు భూములు కేటాయించడంపై సమావేశంలో చర్చించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రతివారం సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. ప్రభుత్వ సలహాదారు శ్రీనివాస్‌రాజు, ముఖ్య కార్యదర్శులు నవీన్ మిట్టల్, బి వెంకటేశం, సందీప్ కుమార్ సుల్తానియా, శ్రీధర్, ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణభాస్కర్, ఇతర ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# పీసీసీ అధ్యక్షుడితో 'అల్లోల' భేటీ



**నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్19 (జనంసాక్షి) :** హైదరాబాదంలోని గాంధీభవన్ లోగురువారం నూతన పిసిసి అధ్యక్షులుగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ఆయన అనుచరగణం తో భారీగా తరలివచ్చి భారీ గజమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమం లో మాజీ మంత్రితోపాటు మాజీ ఎమ్మెల్యేలు విట్టల్ రెడ్డి, రేఖ శ్యాం నాయక్, రాథోడ్ బాపురావు, లోక భూమారెడ్డి, ప్రముఖ పారిశ్రామిక వేత్తలు అల్లోల మురళీధర్ రెడ్డి, అల్లోల సురేందర్ రెడ్డి, కౌన్సిలర్లు తౌహీద్ ఉద్దీన్, ధర్మాజీ రాజేందర్ , తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్య క్షులు పాకాల రామచందర్, ముడుసు సత్యానారాయణ ,భూమన్న యాదవ్, మేడారం ప్రదీప్, శ్రీకాంత్ యాదవ్ , ఆమెడ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# అత్యాచారం కేసులో జానీమాస్టర్ అరెస్ట్

- గోవాలో అరెస్ట్ చేసి హైదరాబాద్‌కు తరలింపు

**హైదరాబాద్, సెప్టెంబర్ 19 (జనంసాక్షి) :** కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అలియాస్ షేక్ జానీబాషాను పోలీసులు అరెస్ట్ చేశారు. సైబరాబాద్ ఎస్‌వోటీ పోలీసు బృందం గోవాలోని లాడ్జిలో అతడిని అదుపులోకి తీసుకుంది. అక్కడి కోర్టులో హాజరు పరిచి నగరానికి తీసుకొస్తున్నారు. నేరుగా ఉప్పరపల్లి కోర్టులో జానీ మాస్టర్‌ను హాజరుపరిచే అవకాశముంది. తనపై పలుమార్లు అత్యాచారం చేశాడంటూ ఓ మహిళా అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ (21) ఇచ్చిన ఫిర్యాదు మేరకు నార్సింగి పోలీస్ స్టేషన్‌లో ఆదివారం కేసు నమోదైంది. బాధితురాలు రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి నార్సింగికి బదిలీ చేశారు. అతడిపై పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. పోలీసులు దర్యాప్తు చేపట్టి జానీ మాస్టర్‌ను అరెస్ట్ చేశారు.

# అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర రెడ్డి జేఏసీ మద్దతు



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 19 (జనం సాక్షి) :** అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి ప్రముఖ విద్యావేత్త, విద్యారంగానికి మార్గదర్శకులని తెలంగాణ రాష్ట్ర రెడ్డి జె.ఏ.సి ప్రతినిధులు ఎ.రాంరెడ్డి, పి.రాంరెడ్డి, శ్రీధర్ రెడ్డి, చుక్కారెడ్డి తదితరులు వారిని కలిసి మద్దతు తెలిపిన సందర్భముగా మాట్లాడారు. నేడు తెలంగాణలోని విద్యారంగం దేశ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందినదని విద్యార్థులకు తక్కువ ఫీజులో నాణ్యతమైన విద్యనందిస్తూ అగ్రగామిగా కొనసాగుతుండడం చాలా హర్షించదగ్గ విషయమని తెలిపారు. ఒక గొప్ప విద్యావేత్త, సౌమ్యశీలైన వారిని రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో అత్యధిక మెజార్టితో గెలిపించి విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఎమ్మెల్సీ అభ్యర్థి డా.వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... విద్యావేత్తగా పూర్తిగా అవగాహన కలవాడినని , పట్టభద్రుల సమస్యలు తెలిసినవాడిగా తనని ఎమ్మెల్సీ గా గెలిపించాలని కోరారు. పట్టభద్రులకు అన్ని విషయాల్లో ముఖ్యంగా ప్రభుత్వ నియమకాల్లో ప్రాధాన్యం కలిపించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ ముఖాముఖిలో భాగంగా ప్రతినిధులందరూ వారిని అభినందించి ఘన విజయం సాధించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, కరీంనగర్ రెడ్డి జె.ఎ.సి. సభ్యులు పాల్గొన్నారు.

# బిసి కులగణనకు కట్టుబడి ఉన్నాం

- హైకోర్టు తీర్పు మేరకు నడుచుకుంటాం
- బిఆర్ఎస్ నేత కెటిఆర్ సుద్దులు అవసరం లేదు
- బిఆర్ఎస్‌లో మిగిలేది ఆ ముగ్గురే అన్న ఆది శ్రీనివాస్



**హైదరాబాద్, సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :** బీసీ కుల గణనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని విప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. అసెంబ్లీలో ఇప్పటికే బీసీ కులగణన బిల్లు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. బీసీ కులగణన కోసం జీవో విడుదల చేశారని.. త్వరలోనే కులగణన జరుగుతుందని సీఎం చెప్పారన్నారు. 42శాతం రిజర్వేషన్‌కు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. బీసీ కులగణన మీద కేటీఆర్ మాకు నీతులు చెప్పాల్సిన అవసరం లేదని అంటూ వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అనేక సందర్భాల్లో ఎంత జనాభా అంత వాటా అని చెప్పారన్నారు. మేము అడిగితే చేశారని చెప్పుకునే కుటిల బుద్ధితో వ్యవహరిస్తున్నారు. పదేళ్లలో కుల గణన చేయాలనే ఆలోచన ఎందుకు మీకు రాలేదు. బీఆర్ఎస్ ప్రెసిడెంట్.. వర్కింగ్ ప్రెసిడెంట్.. అసెంబ్లీ ప్రతిపక్ష నేత పదవుల్లో బీసీలు ఎవరూ లేరు. మీలాగా తండ్రి చాటున కొడుకుగా.. మామ చాటున ల్లుడిగా రేవంత్ రెడ్డి ఎదగలేదు' అంటూ విమర్శించారు. పీసీసీ చీఫ్ పదవి బీసీలకు ఇచ్చామన్నారు. భవిష్యత్‌లో బీసీలకు మరింత అవకాశాలు కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. మీరు మాకు డెడ్ లైన్ పెట్టడం ఎంటి..? బీసీ కుల గణన చేసి తీరుతాం.. హైకోర్టు కూడా మూడు నెలలలో నివేదిక పంపాలని సూచించింది తప్పక చేస్తాం. మా పాలన చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారు. మీ పార్టీలో.. ప్రభుత్వంలో ఆ నలుగురే ఉన్నారు.. ఇప్పుడు కూడా ఆ నలుగురే మిగులుతారు. తొమ్మిది ఏళ్ల మీ విధ్వంస పాలనను గాడిన పెట్టే ప్రయత్నం చేస్తున్నాం. గల్ఫ్ కార్మికులను మీ ప్రభుత్వం పట్టించుకోలేదు. వారి కోసం మా ప్రభుత్వం జీవో తీసుకువచ్చింది. గల్ఫ్ కార్మికులు మరణిస్తే.. ఐదు లక్షల పరిహారం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. బీఆర్ఎస్ గా పేరు మార్చుకోవడంతో తెలంగాణ ప్రజలతో పేగు బంధం తెంచుకున్నారు. కేటీఆర్ సుద్దపూస మాటలు మానుకోవాలి. కేటీఆర్‌కు బీసీ కులగణన నవంబర్‌లోగా చేయకపోతే ప్రత్యక్ష పోరాటం అంటున్నారు. కేటీఆర్‌కు సవాల్ విసిరే హక్కు కూడా లేదు.. తొమ్మిది ఏళ్లు మీరు ఏం చేశారు. మేము తప్పక బీసీ కులగణన చేసి తీరుతాం. సమగ్ర కుటుంబ సర్వేతో కోడి గుడ్ల లెక్క కూడా తీశారు.. ఆ సర్వే రిపోర్ట్ బయట పెట్టకుండా ఏం చేశారు. ఆ రిపోర్ట్‌ను మీ స్వార్థానికి ఉపయోగించుకున్నారు' అంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. జమిలీ ఎన్నికలు అనేది కేంద్ర ప్రభుత్వం ఆలోచన.. అవుతుందా లేదా అనేది చూడాలన్నారు. 2029 లో జమిలీ నిర్వహిస్తారా..? ఇతర రాష్ట్రాల్లో పాలన పొడగిస్తారా.. ఇలా అనేక సమస్యలు ఉన్నాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ చిట్టి నాయుడు అంటున్నారని. మరి ఆ బాబు సహకారం లేనిది కేసీఆర్ ఎక్కడ ఉండేవారని ప్రశ్నించారు. వాళ్ళ మెప్పు కోసం కేటీఆర్‌కు ఆ పేరు పెట్టారని.. కేటీఆర్‌ను బాబు చిట్టి అని పిలువాలి అంటూ ఆది శ్రీనివాస్ వ్యాఖ్యలు చేశారు.

# భద్రాద్రిలో విమానాశ్రయం ఏర్పాటు చేయండి



- కేంద్రమంత్రి రామ్మోహన్‌ను కోరిన తుమ్మల

**హైదరాబాద్, సెప్టెం బర్ 19 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ మేరకు కొత్తగూడెంలో విమా నాశ్రయం ఏర్పాటు చేయాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుని కలిసి వినతిపత్రం అందజేశారు. కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన విషయం తెలిసిందే.నాటి ప్రభుత్వం టెక్నో ఎకనామిక్ ఫీజ్‌బిలిటీ రిపోర్టును రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. గతంలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్మించతలపెట్టిన విమానాశ్రయ భూములకు సంబంధించి సైట్ క్లియరెన్స్ ఇవ్వాలని ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు నివేదికలో ప్రభుత్వాన్ని కోరారు. ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు సైతం సానుకూల నివేదిక ఇవ్వడంతో జిల్లా ప్రజల చిరకాల కోరికగా ఉన్న విమానాశ్రయం ఏర్పాటు ప్రక్రియకు నాడే బీజం పడింది.

# పేదింటి బిడ్డల కళ్ళల్లో ఆనందం కోసం తపించే ప్రభుత్వం మాది

- ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్



**మరిపెడ సెప్టెంబర్ 19 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల కుటుంబాలలో వెలుగులు నింపాలనే లక్ష్యంతోనే పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అని పెద ఇంటి ఆడపడుచులందరిరి కోసం కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలను ప్రవేశపెట్టిందని డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. రెండు మండల కళ్యాణ లక్ష్మి చెక్కులను ఆడిటోరియం లో మరిపెడ 160 మంది, చిన్న గూడూరు మండలంలో 16 మంది, లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. అనంతరం అయినా మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ వంటి కార్యక్రమాలను ఎలక్షన్ ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో రెండు గ్యారెంటీలు అమలు చేశామన్నారు. అలాగే కొత్త గాను ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. వరద బాధితులకు మహబూబాబాద్ జిల్లాకు ఐదు కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది వరద బాధితులకు పదివేల నుండి16 వేల వరకు బాధితుల ఎకౌంట్లో జమ చేశామన్నారు. మృతి చెందిన కుటుంబాలకు 5 లక్షల చొప్పున ఇచ్చమన్నారు . త్వరలోనే ఇందిరమ్మ డోర్నకల్ నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇస్తున్నామన్నారు. మహిళలకు 2500 , 4000 పెన్షన్ సంక్రాంతి లేదా ఉగాది వరకు ఇస్తామన్నారు ప్రజలకు సీఎంఆర్ ద్వారా ఎంతో లబ్ధి చేకూర్తున్నామని అనంతరం ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ రైతుల రుణమాఫీ రైతులకు రుణమాఫీ రెండు లక్షల రూపాయలు ఇప్పటివరకు 18 వేల కోట్లు చేశామని అన్నారు. కొంత పెండింగ్ ఉండడం వల్ల రైతులకు రుణమాఫీ కాలేదని అంతలోనే అకాల వర్షాలు రావడం వరదల కారణం నష్టం జరిగిందన్నారు. మిగిలిన రైతులందరికీ దసరా దీపావళి వరకు పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి గంధసిరి అంబరీష, రామ్ లాల్ నాయక్, పట్టణ అధ్యక్షుడు తాజుద్దీన్, ఆవిలిమల్లు, కుడితి నరసింహారెడ్డి , వెంకన్న ,గంగయ్య ,పరశురాం రెండు మండలాల అధికారులు ఎమ్మార్వో సైదులు ఆర్ ఐ శరత్ కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ దందాలో పట్టుబడ్డ ఇంజనీరింగ్ విద్యార్థులు

**హైదరాబాద్, సెప్టెంబర్19 (జనంసాక్షి) :** ఉద్యోగాలు సంపాదించి సెటిల్ అవ్వాల్సిన ఇంజనీరింగ్ విద్యార్థులు జైలు ఊచలు లెక్కిస్తున్నారు. ఈజీ మనీ కోసం చెడు మార్గాన్ని ఎంచుకున్నారు. చివరకు డబ్బు సంపాదించకపోగా పోలీసులకు చిక్కి కటకటాల పాలయ్యారు. నగరంలోని మాదాపూర్‌లో భారీగా డ్రగ్స్ పట్టుబడింది. డ్రగ్స్ సరఫరా చేస్తున్న ముగ్గురు ఇంజనీరింగ్ విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈజీ మనీ కోసం భవిష్యత్తును పణంగా పెట్టి డ్రగ్స్ అమ్మకాలకు పాల్పడుతున్న ముగ్గురు యువకులు ఎక్సైజ్ డీటీఎఫ్ పోలీసులు పట్టుబడ్డారు. జూబ్లీహిల్స్ మాదాపూర్ రోడ్ నెంబర్ 37లో ముగ్గురు ఇంజనీరింగ్ చదువుతున్న యువకులు 30 ఎల్ఎస్‌డీ బ్లాట్స్ డ్రగ్స్‌ను అమ్మకాలకు ప్రయత్నిస్తుండగా ఎక్సైజ్ డీటీఎఫ్ సీఐ శిరీష టీం సభ్యులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి ఒక బైక్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు.

# ఏపికి ఆదానీ 25కోట్ల విరాళం

**అమరావతి, సెప్టెంబర్19 (జనంసాక్షి):** కుండపోత వర్షాలు, వరదలతో విలవిల్లాడిన ఆంధ్రప్రదేశ్‌కు సాయం చేసేందుకు అదానీ గ్రూప్ ముందుకొచ్చింది. అదానీ ఫౌండేషన్ రూ. 25 కోట్లు సాయం ప్రకటించింది. ఈ మేరకు గౌతమ్ అదానీ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. అపార నష్టం చవిచూసిన ఆంధ్రప్రదేశ్‌ను ఆదుకునేందుకు తమవంతు సహకారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏపీ సీఎం చంద్రబాబుకు సంబంధిత పత్రాలను అదానీ పోర్ట్స్ ఎండీ కరణ్ అదానీ అందజేస్తున్న ఫొటోను షేర్ చేశారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370